# గౌతమీ దర్శనము

## గోదావరి ప్రదక్షిణము




నారాయణ







# గౌతమీ దర్శనము

## గోదావరి ప్రదక్షిణము

**నారాయణ**

*ప్రచురణ:*

**శ్రీ సీతారామ సేవాసదన్**

మంథని-505 184, కరీంనగర్ జిల్లా, తెలంగాణ

ఫోన్: 08729-258439

# గౌతమీ దర్శనము

## గోదావరి ప్రదక్షిణము

**నారాయణ**

*ప్రథమ ముద్రణ :*
సర్వజిత్‌నామ సం॥ర ఫాల్గుణ శు॥ ద్వాదశి (18-3-2008)
*ప్రతులు :* 2000

*ద్వితీయ ముద్రణ :*
జయనామ సం॥ర శ్రావణ శు॥ ద్వాదశి (8-8-2014)
గోదావరి ప్రదక్షిణ కార్యక్రమ శుభ సందర్భముగా ప్రత్యేక ముద్రణ
*ప్రతులు :* 500

ముందు కవరు పేజి: బ్రహ్మగిరి పర్వతము, త్ర్యంబకేశ్వరస్వామి విగ్రహము
ముందు కవరు పేజి వెనుక: పంచవటిలో రామ కుండములో గోదావరి దీపపూజ
వెనుక కవరు వెనుక: కాళేశ్వరములో ఉత్తవాహిని గోదావరి తటమున సూర్యనమస్కారము
వెనుక కవరు: అంతర్వేది దగ్గర గోదావరి (వశిష్ఠ పాయ) సముద్ర సంగమ స్థానము

Printed by Courtesy from :
**Excel Cropcare Limited,** Mumbai
**Punjab Chemicals & Crop Protection Limited,** Mumbai

*ప్రచురణ:*
**శ్రీ సీతారామ సేవాసదన్**
మంథని-505 184, కరీంనగర్ జిల్లా, తెలంగాణ
ఫోన్: 08729-258439


*ముద్రణ:*
**సత్యనారాయణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్**
4-6-143, తిలక్‌రోడ్, కరీంనగర్, తెలంగాణ
ఫోన్: 0878-2243026



# శ్రీ గణపతి వందనము

శ్రీదేవి ఆదేశము పాలించి సిద్ధి చేసిన ముద్దు పట్టి
కార్తీకుని గూడి బ్రహ్మగిరికి వెళ్లిన బుద్ధిశాలి
గౌతమ మహర్షిచే గోదావరిని బ్రహ్మగిరికి తెప్పించిన యుక్తిశాలి
శ్రీ త్ర్యంబక యుగళ ప్రియ గణపతికి సతుల నిడుదు

# అంకితము



ఈ గౌతమీ దర్శనము - గోదావరి ప్రదక్షిణము

సర్వేశ్వరుడు త్రిమూర్తి స్వరూపుడు అయిన

శ్రీ త్ర్యంబకేశ్వరస్వామికి

సంపూర్ణ భక్తితో

**అంకితము.**

# ప్రకాశకీయము

గోదావరి నదీ తీరమున గల మంథని, మంత్రపురి వేదవిద్యకు నిలయమై ప్రసిద్ధి గాంచినది. మంత్రపురము ప్రస్తుతము ఆధునిక విద్యావంతులు ఎందరినో అందించిన గొప్ప గ్రామము. బ్రా॥శ్రీ గట్టు నారాయణ గురూజీ గారు మంథని వాస్తవ్యులు ప్రస్తుతము బరోడా నగరమున నివసించుచున్నారు. వారు జన్మభూమి పైనగల గౌరవముతో శ్రీ సీతారామ సేవాసదన్ అను స్వచ్ఛంద సంస్థను స్థాపించినారు. మానవసేవయే మాధవసేవ.

ఈ సంస్థ ద్వారా మంథని మరియు పరిసర గ్రామములయందు ప్రజాహిత సేవాకార్యక్రమములు నిర్వహించబడుచున్నవి. సేవా కార్యక్రమములే కాకుండా సాహిత్యసేవ ద్వారా ఎందరో పెద్దలు వ్రాసిన పుస్తకములను ప్రచురించి తెలుగు వారికి అందచేయబడుచున్నవి. గురూజీ గారు తెలుగునందు రచించిన మరియు వారి ఆంగ్ల రచనలను తెలుగునందు అనువదింపచేసిన గ్రంధములను మన తెలుగువారికి అందచేయనైనది.

బ్రా॥శ్రీ గట్టు నారాయణ గురూజీ గారు ఫిబ్రవరి 2008 మాసమునందు పుణ్యనదియైన, పరమపవిత్రమైన గౌతమీ గోదావరి నదీ ప్రదక్షిణము పూర్తి చేసిన సందర్భములో "గౌతమీ దర్శనము – గోదావరి ప్రదక్షిణము" అను గ్రంథమును, మీకు ప్రస్తుతించుచున్నాము. పూర్వము మంత్రిపురివాసులు గోదావరి నదీ ప్రదక్షిణము కాలినడకతో దాదాపు 6 మాసములలో పూర్తి చేసేడివారు.

ఈ గ్రంథమునందు గోదావరినది యొక్క చిత్రపటములు మరియు పుణ్యక్షేత్రముల యొక్క వివరములు కలవు. శ్రీ గౌతమ మహర్షి గూర్చి, గోదావరి ఆవిర్భావము, ప్రభావము మరియు పవిత్రత గూర్చి ఎన్నియో ఆశ్చర్యకరమైన అఖ్యానములు కలవు. శ్రీ గురూజీ గారి ప్రదక్షిణా స్వానుభవము, గోదావరి శక్తి స్వరూపము గూర్తి క్రొత్త అంతరార్థములు కలవు. గోదావరి ప్రదక్షిణా పథకము, మార్గ వివరములు, వివిధ తీర్థములలోని సౌకర్యములు, సహకారము చేయగల మహానుభావుల వివరములు కూడా కలవు. ఈ అమూల్య గ్రంథమును అందచేయుట మా భాగ్యముగా భావించుచున్నాము. ఇది మనకు కరదీపికగా ఉపయుక్తముగా నుండునని భావించి చదువరలకు అందచేయు చున్నాము.

2014 అక్టోబర్, నవంబర్‌లో మంత్రపురి మహజనులచే జరుగుచున్న గోదావరి ప్రదక్షిణయాత్ర శుభసందర్భమున ఈ గోదావరి దర్శనము యొక్క ప్రత్యేక ముద్రణ మంత్రపురి ప్రజలకు సమర్పించుటకు ఆనందమగుచున్నాము.

మీ
భవదీయ

**కె.వి.ఎల్.ఎన్. హరిబాబు**
అధ్యక్షులు
శ్రీ సీతారామ సేవాసదన్
మంథని

**సువర్ణ లక్ష్మణరావు**
శాశ్వత గౌరవాధ్యక్షులు
శ్రీ సీతారామ సేవాసదన్
మంథని

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| i | శ్రీ గణపతి వందనము | i |
| ii | అంకితము | ii |
| iii | ప్రకాశకీయము - శ్రీ సువర్ణ లక్ష్మణరావు | iii |
| iv | విషయసూచిక | iv |
| 1. | వందనములు | v |
| 2. | శ్రీ గౌతమ మహర్షి వందనము | vi |
| 3. | శ్రీ గౌతమీ దర్శనము - చైతన్య స్రవంతి | vii |
| 4. | తీర్థము | 1 |
| 5. | గౌతమ మహర్షి - గౌతమి | 11 |
| 6. | గోదావరి | 13 |
| 7. | గౌతమి - వైతరిణి | 19 |
| 8. | గోదావరి పుష్కరములు | 21 |
| 9. | గోదావరి ప్రదక్షిణా విధానము | 22 |
| 10. | గోదావరి ప్రదక్షిణా యాత్రకు ఉపయుక్తమగు నియమములు | 26 |
| 11. | గోదావరి ప్రదక్షిణము - స్వానుభూతి | 32 |
| 12. | అష్టాదశపర్వ గోదావరీ పరిక్రమా యాత్రా పథకము | 54 |
| 13. | అష్టాదశపర్వ గోదావరి పరిక్రమా యాత్రా వివరములు | 62 |
| 14. | గోదావరి ప్రవాహము-సద్గురు పరంపరాప్రవాహము | 105 |
| 15. | సప్తవిధ గోదావరి ప్రదక్షిణా యాత్రలు-అండములో బ్రహ్మాండము | 107 |
| 16. | USEFUL ADDRESSES AND INFORMATION | 110 |
| 17. | గోదావరీ తీర్థ మహాత్మ్య సంగ్రహము | 118 |
| 18. | ధన్యవాదములు | 139 |

# 1. వందనములు

## ఓం

## శ్రీ సరస్వతి వందనము

శ్రీ మంత్రపురిని దీవించు శారదమ్మ
గౌతమీ తటిన వెలిసిన బ్రహ్మరాణి
విజ్ఞాన వివేక సంపదలు మాకొసగు తల్లి
విద్యాసరస్వతీ దేవికి నతుల నిడుదు.

## శ్రీ వ్యాస వందనము

బ్రహ్మసూత్రములల్లిన బ్రహ్మంబు నీవు
గీతామృతమును పంచిన హరివి నీవు
వేదములన్నిటిని వ్యవస్థ చేసిన మునీశ్వరుడవీవు
గురు వేదవ్యాస జ్ఞానబ్రహ్మాండ వ్యాసంబు నీవు.

## శ్రీ శంకరాచార్య వందనము

అద్వైతామృతమును ప్రసాదించినావు
జ్ఞానమార్గ జ్యోతిని వెలిగించినావు
జీవుడె శివుడను సత్యమును తెలిపినావు
శ్రీ శంకరాచార్య ప్రణామములు నీకు

## శ్రీ జనార్దన వందనము

వేదావధానమును క్షుణ్ణముగ నేర్చి నేర్పినావు
వేదాంతమును ఆచరణము చేసి చూపినావు
సర్వాంధ్ర వేద సభలకు ప్రేరణయై నిలచినావు
శ్రీ జనార్దనానందస్వామి ప్రణామములు నీకు

## శ్రీ గురు వందనము

అనుష్ఠాన వేదాంతార్థము తెలిపిన విద్యాదాతవీవు
మాతెలుగులకు వెలుగులిచ్చిన ప్రకాశంబు నీవు
గీతామకరందమందించిన ఆనందమీవు
శ్రీ విద్యాప్రకాశానందగిరి గురుస్వామి నీవు.

శ్రీరాముని ఈశ్వరుని అద్వైతమున రామలింగమ్ము నీవు
శ్రీ శివశక్తుల అద్వైత రూపము వివరించినావు
శ్రీకరమగు శ్రీ శంకర కృపను తెలుగువారికి అందించినావు
శ్రీ అద్వయానందభారతీస్వామి! శ్రీవిద్యాజ్ఞానజ్యోతి నీవు.

# 2. శ్రీ గౌతమ మహర్షి వందనము



ధరన ధర్మశాస్త్రము తెలిపి ధర్మమును నిలిపినావు
సరిగ న్యాయసూత్రములు చెప్పి న్యాయమార్గము చూపినావు
గౌతమీ గోదావరిని భువికి తెచ్చి లోకోపకారము చేసినావు
గౌతమ మహర్షి ముమ్మారు నమస్కరింతు నీకు

# 3. గౌతమీ దర్శనము - చైతన్య ప్రవంతి

శ్రీమంతమైన ఈ సృష్టి పంచభూత సమన్వితము. పరమాత్మ చైతన్యం పంచభూతముల రూపములలో వెలినిడి, అగుపించి, మెరసి పరమాత్మ జీవాత్మగా అనుభూతి చెందుటకు దోహదం చేస్తున్నది.

భూమి, నీరు, వెలుగు, వాయువు, ఆకాశము అనబడే ఈ ఐదు తత్త్వములు కూడా జీవరాశిని పెంచి, పాలించి, ఆనందకరము చేసే శక్తి కలవి. మనము భూమిపై మేను వాల్చినపుడు, నీటిలో స్నానము చేసినపుడు మరియు ఈదినపుడు, గాలి వీచి స్పర్శించినపుడు గాలి పీల్చినపుడు, వెలుగు చూసినపుడు, ఆకాశము నిరీక్షించినపుడు కలిగే ఆనందము, పొందే శాంతి అనిర్వచనీయము.

ఆ అనుభూతి మౌలికము మరియు అమూల్యము. అలసిపోయినపుడు ఈ పంచ పరమతత్త్వములే మనకు తల్లి తండ్రులై తమ ఒడిలోనికి తీసుకొన మన ఒత్తిడిని తగ్గించి మనను ప్రశాంతం చేస్తాయి. పృథివి మన తల్లి, జలము మన అమ్మమ్మ, తేజము మన తండ్రి, వాయువు మన మేనమామ, ఆకాశము మన తాత. భూమాత మనకు అన్నం పెడుతుంది. నీరమ్మమ్మ మనకు చల్లని ప్రేమతో తృప్తి కలిగిస్తుంది. వెలుగు తండ్రి మనకు బలమునిచ్చి తోవ చూపిస్తాడు. వాయువు మేనమామ మనకు ప్రాణమిచ్చి నిమురుతాడు. ఆకాశము తాత మనకు ప్రేరణనిస్తాడు.

మా అమ్మ సీతమ్మ గారు నా చిన్న తనములోనే గోడకు నీటిలో తడిపిన మట్టి ముద్దలు మేమిద్దరము అంటిస్తున్నప్పుడు అన్నారు "కొడుకా! నీరు ముఖ్యం. నీటితో మట్టిని అతికించవచ్చును. నీటితో విడదీయవచ్చును. నీరుకు తన రూపము లేదు. తానున్న పాత్ర ప్రకారం ఇమిడి పోతుంది. నీరేమన ప్రాణము. (అందుకే హిందిలో "పానీ" అంటారు). భూమిలో నీరు కలిస్తేనే జీవనము మొలకెత్తుతుంది. జీవనము యొక్క అర్థము నీరు. నీరే ప్రాణము, నీరే జీవనము".

ఈ జలోపనినిషత్తు హృదయంలో, మనస్సులో, బుద్ధిలో ఇంకి కరిగి కలిసిపోయింది. నీరంటే గౌరవము, ఆప్యాయత చిరకాలము నిలిచి పోయింది. మంథెన - మంత్రపురి ఒక అద్భుతమైన సంస్కృతి కల దివ్యస్థానము. మంత్రపురి, మంత్రకూటము, మంథని, మంథెన్నగా ప్రసిద్ధి చెంది వేదమంత్రములకు నిలయమై,

వేద పండితులకు ఆలవాలమై ఆర్షవిద్య మరియు ఆధునిక విద్యకు ఆలయమై మాకందరికి శక్తి చైతన్యాలను సమముగా అనుగ్రహించిన జన్మస్థలము ఈ దివ్యస్థానము.

మంత్రపురము రెండు నదుల మధ్యగల ప్రదేశములలో వెలసింది. ఒకటి మహనది గోదావరి. రెండవది చిన్న నది వాగీశ్వరి (స్థానిక భాషలో వాగు అని చిన్న చేసి చెబుతారు). గోదావరి శక్తి స్వరూపిణి, వాగీశ్వరి సరస్వతీ స్వరూపిణి. లక్ష్మీస్వరూపిణి అయిన ప్రాణహిత మంథెన తరువాత కొంచెం క్రిందగా కాళేశ్వరములో కలుస్తుంది. అందుకే మంథెనవారికి మొదట బలము, విద్య పుష్కలంగా అంది జీవనంలో కొంత ముందుకు వెళ్లిన తరువాత లక్ష్మీకటాక్షం అందుతుంది.

ఈ రెండు నదులతో బాటు మంథెన లోపల చుట్టూ అందమైన సరోవరములు, తటాకములు (చెరువులు) ఎన్నియో కలవు. తమ్మచెరువు, రావుల చెరువు గ్రామములో వున్నాయి. పెద్ద చెరువు ఐన పెంజేరు పూర్వంలో వుండేది. మంచి నీటికై మా చిన్న తనములో తామర పూవులతో నిండిన అయ్యగారి చెరువు అమృత జల సమూహము. ఊరి చుట్టూ వ్యవసాయము. మూడు మొక్కలు ఆరు వందల విత్తులగా చేయించే చెరువులు చాల కలవు. శీలసముద్రం, బన్నె చెరువు, మొదలుగా గలవి ముఖ్యం. వీటినన్నిటిని నింపి నిండుగా చేసేది వాగీశ్వరీ నదియే. కన్నాల వద్ద కట్టబడిన మినీ - ఆనకట్ట నుండి వెళ్లే కాలువలే ఆ చెరువుల జీవనాడులు. వాగీశ్వరి నీళ్లు, గోదావరి నీళ్లు త్రాగిన మా మంథెన వారికి చదువు, బలము (Brain and Brawn) బాగుగా వుండటానికి ఈ పవిత్ర జలములే కారణము.

మంథెనలో వానలు బాగుగా కురిసేవి. చిన్న నాటి నుండి వానలో ఆడటము, చెరువులలో ఈదటం, గోదావరిలో స్నానం చేయటము ఆనందదాయకమే కాక అలవాటు కూడా అయింది. మా అమ్మ సీతమ్మ గారు మాకు భాగవతపద్యాలు, భక్తి, నీతి జీవిత విలువలు నేర్పటమేకాక ఈదటం కూడా నేర్పేవారు. అప్పుడు ఆడవారు ఈదే అలవాట లేనపుడు ఆమె ఎందరో యువతులను ప్రోత్సహించేది. గోదావరి అంటే మా ఊరివారందరికి చాలా భక్తి, గౌరవము, ప్రేమ అభిమానము. మా మంథెన వారందరికీ ఈదటం వచ్చును. మా తమ్ముడు డా॥ అమర్‌నాథ్ గజ ఈతగాడు. పూర్తిగా నిండిన తమ్మచెరువును, నిండి పారుతున్న గోదావరి పాయను అవలీలగా దాటి వేసేవారు. గోదావరిని "గోదావరి" అని పిలవటముకన్నా "గంగ" "గంగ" అని పిలిచేవారు. "గంగకు వెళ్లటము" "గంగ నీళ్లు" "గంగ గుడి" "గంగా దర్శనము"

"గంగ తోవ" అనేవి సర్వసాధారణమైన మాటలు. "గంగారం" వంటి ఊళ్ల పేర్లు వున్నాయి. మంథెనలో "గంగా వాళ్లు" అని ఇంటి పేరు గలవారు వున్నారు. ఇదియే గంగ అని మనస్సులో స్థిరపడిపోయింది.

తరువాత ఇది గోదావరి అనియు మరింత తరువాత ఇది "గౌతమి" అని కూడా తెలిసింది. మహకవి భక్త పోతన "గంగ" లో ధ్యానిస్తున్నప్పుడే శ్రీ రామచంద్రులవారు కనిపించి భాగవతం వ్రాయటానికి ప్రేరణ కల్పించినారు. ఆ విధంగా గంగా – గోదావరి అంటే చాలా ప్రేమ వ్యక్తిత్వంలో జీర్ణించుకొపోయింది.

తరువాత కొంచెం ఎదిగిన తరువాత ఇంకొక గంగ వున్నదనీ, హిమాలయములనించి ప్రవహిస్తుందనీ వారణాసి, కాశీ, ప్రయాగలాంటి మహాతీర్థాలు ఆ గంగాతీరములో వున్నాయని తెలిసింది. రెండు గంగలు వున్నాయి. మరింత జ్ఞానం వచ్చిన తరువాత ఈమె గౌతమీ గంగయనీ ఆమె భాగీరథీ గంగయనీ ఈమె పరమ బ్రహ్మఋషి గౌతమ మహర్షి తపస్సు వలన మృతిచెందిన గోవు శరీరాన్ని ఉద్ధరించటానికి తేబడిందనీ, ఆమె మహక్షత్రియ భక్తుడైన భగీరథుని తపస్సు వలన తన పూర్వీకుల దేహముల భస్మపు కుప్పలను కడిగి వేయటానికి తేబడిందనీ తెలిసింది. గౌతమీ గంగ మొదలు జనించినదనీ, భాగీరథీ గంగ తరువాత జనించిననీ తెలిసింది.

సైన్సు, భూగోళము, భౌతికశాస్త్రముల అభ్యాసములో భూమి రెండు ఖండాలుగా వుండేదనీ, ఉత్తర భారతదేశము ఉత్తరముననున్న "యురేషియా" లో వుండేదనీ, దక్షిణ భారతము దక్షిణ ఖండమైన "గోండ్వానాలాండు" లో వుండేదనీ, మొదట్లో "గోండ్వానాలాండ్"లో దక్షిణ పర్వతములు, దక్షణ నదులు, గోదావరి నది వుండేవనీ, ఉత్తర భారతంలో హిమాలయములు కాని, గంగానది (భాగీరథి) కాని లేకుండేవనీ తెలిసింది. ఇంకా దక్షణ ఖండము నుంచి దక్షిణ భారతం వేరై ఉత్తర భారతాన్ని తాకి ఒత్తిడి చేసి కలిసి భారతదేశాన్ని కలుగచేసిందనీ, ఆ ఒత్తిడిలో హిమాలయములు, ఉత్తర నదులు, గంగ (భాగీరథి) ఎర్పడ్డాయనీ తెలిసింది.

ఆ విధంగా గోదావరీ గంగ ప్రాచీనమని, బాగీరథి గంగ అర్వాచీనమనీ బాగుగా తెలిసింది. అందుకనేమో "వృద్ధ గోదావరి" అన్నారు. తరువాత చిన్నప్పుడే సెలవులలో తరుచు నాశిక వెళ్లటము, గోదావరి అందాన్ని, ప్రాముఖ్యతను తెలియటము, త్ర్యంబకేశ్వరము, పంచవటి – నాశికను దర్శించటము జరిగినది. భాగీరథీ గంగ

అంటే గౌరవము, గౌతమీ గంగ అంటే భక్తితో కూడిన అనురాగం, తనత్వం ఎర్పడ్డాయి.

మంథెన దగ్గర గోదావరి చాలా సౌందర్యవంతము. గోదావరి దగ్గరి లక్ష్మీమడుగుమూల చాలా అందముగా నున్నది. గంగ దగ్గరి గౌతమేశ్వరాలయము, శ్రీరామ మందిరము మాకందరికి ప్రేరణా కారణములు, పూజనీయము. అక్కడనే మహత్తరము దివ్యము ఐన విద్యాసరస్వతి మందిరము కలదు. నాకు 4వ తరగతి వరకు గణితములో చాల తక్కువ మార్కులు వచ్చేవి. పాసు కావటమే కష్టము. ఎంత ప్రయత్నించినను లెక్కలు వచ్చేవి కావు. ఒకనాడు మా తండ్రి రామన్న గారు సరస్వతి దయ వుంటే విద్య వస్తుందనీ, రోజూ సరస్వతిని ప్రార్థించాలనీ చెప్పారు. మా తల్లి సీతమ్మ పోతన భాగవతము నుంచి సరస్వతిని గూర్చిన పద్యము "తల్లీ నిన్ను దలంచి........." అనేది చెప్పింది. సరస్వతి అంటే గంగ దగ్గర వున్న సరస్వతియే కదా. అక్కడికి వెళ్లి ఆ దేవికి మొరపెట్టుకొని వేడుకున్నాను. చదువు బాగుగా రావాలనీ గణితంలో ప్రథమశ్రేణి రావాలనీ ప్రార్థించాను. గంగా-గోదావరికి వెళ్లటం, ప్రార్థించటము జరిగేది. తల్లి కృపా వర్షం కురిసింది. 5వ తరగతిలో లక్ష్మీకాంతం సారు అనే టీచరు దృష్టి పడటం, ఒక్క దెబ్బతో గణితంలో ప్రావీణ్యత రావటం అన్నీ విద్యలు అబ్బటం జరిగింది. గోదావరి అంటే, విద్యాసరస్వతి అంటే సంపూర్ణ విశ్వాసం కలిగింది. అలా మొదలైన విద్య ఎన్నియో తీర్ల ముందుకు నడిచి "గురూజీ" "బ్రాహ్మీపరాయణ", "మహర్షి" అన ప్రజలు సంభోదించటం జరిగింది.

నేను పుట్టక ముందు, ఒక 70 సంవత్సరముల క్రింద మా నాయనమ్మ, అధ్యాత్మికవేత్త, భక్తి సంగీత ప్రావీణ్యురాలు, ధ్యానయోగి గట్టు అన్నమ్మ గారు మరి ఒక 10 మంది మంథెన భక్తులు శ్రీ బొర్ర అనంతశర్మ గారి ప్రేరణతో కాలినడకతో గోదావరి ప్రదక్షిణము ఆరు నెలలలో చేసి వచ్చినారు. ఆమె మాకు ఆ అనుభవాల గూర్చి, ఆయా క్షేత్రముల గూర్చి చెబుతుండేది. తరువాత మంథెనలో స్త్రీలకు గోదమ్మ, గోదాయి (గోదాదేవి) అనే పేర్లు పెట్టటం జరిగింది. అందువలన "గోదావరి ప్రదక్షిణము'' ఒక దివ్యమైన అనుభవము అని మనస్సులో ధృఢపడింది. ఇంజనీరింగుతోబాటు మానేజ్‌మెంట్ నిష్ణాతుడనై, VOLTAS, AGFA కంపెనీలలో పనిచేసి అభివృద్ధి సాధించిన తరువాత బరోడాలో స్వంత కంపెనీ PROCON ముందుడుగు వేసిన తర్వాత ఇంకొక స్వంత కంపెనీ PRISM ను ప్రారంభించిన రెండు సంవత్సరాలలోనే కొత్త కంప్యూటర్లు (P.C.) వచ్చి PRISM లో చాలా కష్ట

పరిస్థితులు వచ్చాయి.

ఆ క్లిష్ట పరిస్థితిలో మంథెనకు వచ్చి నేను, సుజన గారు మా అన్న గారు శ్రీ పంగునూరి రామన్న గారు, వదినె గారు శ్రీమతి ప్రమీలమ్మ గారు గోదావరికి వెళ్లి గోదావరిలో స్నానము చేస్తుండగా క్లిష్ట పరిస్థితినించి ఎలా బయటపడాలో అని ఆలోచిస్తున్నపుడు దగ్గరలో వున్న ప్రతాపరుద్రుడి గుడిలో ఏమైనా విగ్రహాలు దొరుకుతాయా అని అన్న గారిని అడిగినాను. ఆయన "ఇదుగో ఈ నీటిలో ఏదో వుంది" అని తన చేయి గోదావరిలో ముంచి బయటకు తీయగానే ఆయన చేతిలో రెండు శివలింగములు వున్న ఒక పానవాటము కనిపించింది. కాళేశ్వర ముక్తేశ్వర లింగములు! అది ఆయన నా చేతులలో పెట్టినారు. కాలము తెచ్చిన క్లిష్ట పరిస్థితి నుండి ముక్తి అవుతుందని సంకేతము. అదే రోజు మధ్యాహ్నము కొత్తపల్లిలో సుజన గారి తల్లి గారి ఇంటిలోకి నేను వెళ్లగానే మా బావగారు శ్రీ గోపాల్ కిషన్‌గారు శ్రీ గీతా మకరందము నా చేతిలో పెట్టినారు. ఆ క్షణము నుండి చైతన్యయాత్ర మొదలైంది. భగవద్గీత, వేదములు, ఉపనిషత్తులు, సర్వ ప్రపంచ ఆధ్యాత్మికతత్త్వములు అందినవి.

ఎన్నియో గ్రంథములు, ఎన్నియో సేవలు, ఎన్నియో అనుభవములు, దర్శనములు అయినవి. ఆ విధంగా గోదావరి నుండియే అధ్యాత్మిక ఉత్థానము మొదలైంది. గోదావరి తీరంలో జన్మించి, గోదావరి తీరముచే పోషించబడి, గోదావరి సంస్కృతిని అందుకొని, గోదావరి తీరంలో సరస్వతీ కృప, అధ్యాత్మికానుభూతినందుకొనుట వలన గోదావరితో ఆత్మీయత సిద్ధి అయినది.

బరోడా గుజరాతులో వుంది. గత 30 ఏండ్లుగా గుజరాతు వారి విధానములు, వ్యవహారము చూసి చాలా ఆనందము ఐనది. ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి, కృష్ణా నదుల వలె గుజరాతులో నర్మద, తపతి నదులు కలవు. గుజరాతులో, మధ్యప్రదేశ్‌లో నర్మదా పరిక్రమ ఎందరో భక్తులచే చేయబడుతుంది. ఎప్పుడు నర్మదా తీరము వెళ్లినా నర్మదా పరిక్రమ చేసేవారు కనిపిస్తారు. కాలినడకతో, కార్లలో, బస్సులలో నర్మదా పరిక్రమ చేయటము సాధారణమే. తరచుగా టూరిస్టు బస్సులు కూడా వెళ్లుతుంటాయి. మా పొరుగువారైన పీయూష్‌భాయి డవె ఇపుడు నర్మదా పరిక్రమ చేస్తున్నారు.

మరి గోదావరి ప్రదక్షిణము మనవారు ఎందుకు చేయటము లేదు? ఎవరైనా ఒక్కరు వెళ్లి వస్తే మార్గములు, వసతులు, అవసరములు, సమస్యలు, పరిష్కారములు తెలుస్తాయి కదా. కనుక 2003 నిండి గోదావరి ప్రదక్షిణము చేయాలని సంకల్పించి ఎంతో పరిశోధన చేసి ఫిబ్రవరి 8 నుండి ఫిబ్రవరి 25 వరకు 18 రోజుల అష్టాదశపర్వప్రదక్షిణా యాత్ర సుజనగారు, నేను కలసి శ్రీ హస్ ముఖ్ ఉపాధ్యాయ, శ్రీ మనోహర్‌సింగ్ రాథోడ్, శ్రీలాల్‌జీలు, ప్రియమైన శ్రీ దీపేష్‌శ్రాఫ్ ఇన్నోవా బండిలో చేసినాము. ఆ అనుభవము అద్వితీయము, అమృతప్రాయము, అదృష్టపూర్వము, అఖండానందకరము. ఆ అనుభవమును మీ అందరితో పంచుకోవాలని ఈ "గౌతమీ దర్శనము - గోదావరీ ప్రదక్షిణము" మీకు సమర్పిస్తున్నాము.

మీ సేవలో....

**సుజన-నారాయణ**

# 4. తీర్థము

తీర్థము అనగా అనేక అర్థములు కలవు. ఒకదారి, ఒకత్రోవ, మార్గము తీర్థము. దాటివేయించేది తీర్థము. నదిలోకి దిగటానికి వుండె మెట్ల వరుస, జలము, ఒక మందిరము, పవిత్ర స్థలము, యాత్రాగమ్యము. ఒక దివ్య లక్ష్యానికి శ్రద్ధచేయు స్థలము. నదీ తీరము, నిమిత్తము, ఒక పరిస్థితికి సమాధాన మార్గము, ఒక గౌరవనీయ పూజనీయ వ్యక్తి (తీర్థ స్వరూపులు), ఒక గురువు-మార్గదర్శి, ఒక మూలము, యజ్ఞము, మంత్రి, సలహా, నిర్దేశము, ఉచిత సమయము, ఉచిత ప్రదేశము, సరియైన త్రోవ, ఒక సిద్ధాంతము, అధ్యాత్మిక మార్గము, రజస్వల (Period), సమయము, ఒక గౌరవనీయ బ్రాహ్మణుడు, పైకి వెళ్లే త్రోవ, అగ్ని, రోగ నిర్ణయము, శాస్త్రము, రాజు విషయములలో సహాయ్యకారి, సన్యాసి (రామానందతీర్థ), కమండలము, పూజా జలము, ప్రసాదము, సాధువు, అధ్యాత్మ మార్గ నిర్ణేత, యాగము, యజ్ఞము, ఉపదేశము, జ్ఞానసభ, సప్తాహము, దానము, జీవసేవ, పుణ్యకార్యము, విష్ణువు. ఇవి అన్నియు తరింపచేసేవి లేక ఒక పరిస్థితిని దాటించవేసేవి కనుక తీర్థములు.

## యాత్ర

ప్రయాణము. గమనము. నడక. ముందుకు వెళ్లటము. చలనము. ఆవిధంగా ఒక పవిత్ర ప్రయాణము తీర్థయాత్ర. ఏ మంచిమార్గములోనైనా నడవటము తీర్థయాత్ర.

ఒక శుభమైన శుచియైన లక్ష్యము గురించి బాహ్యాశౌచ్యము, అంతఃశౌచ్యముతో నిర్మల మనముతో ప్రయాణించటము తీర్థయాత్ర. కరణము, కారణము మరియు కర్తవ్యముల కర్త కర్మ క్రియ శుచియైనపుడు తీర్థయాత్ర సిద్ధిస్తుంది.

## తీర్థయాత్ర

తీర్థముల గూర్చి తీర్థయాత్ర గురించి పద్మపురాణములో చక్కగా చెప్పబడినది.

తీర్థయాత్ర యెందులకు? భగవత్ప్రాప్తి కొరకు. భగవద్జ్ఞానము క్రోధ లోభ వర్జిత సాధుజనుల సత్సంగము వలన కలుగును. సాధువుల దర్శనము తీర్థములలో లభించును.

1. వలీపలిత దేహోవా, యౌవనేనాన్వితోపివా,
జ్ఞాత్వామృత్యుమనిస్తీర్యం హరిం శరణ మావ్రజేత్ (పద్మ పు. 19-10)

1ఎ. శరీరము ముదిరి తలపండినపుడు యైన
యౌవనాన్వితముమైయున్న యపుడు యైన
మృత్యువును తరించలేమని తెలిసికొనుచు
శ్రీహరియందు శరణమందవలయును.

2. తత్కీర్తనే తచ్ఛ్రవణే, వందనే తస్య పూజనే
మతిరేవ ప్రకర్తవ్యా నాన్యత్ర వనితాదిశు. (19-11)

2ఎ. హరికీర్తనమ్మునందు శ్రవణమ్మునందు
హరివందనమ్మునందు హరిపూజ యందు
మనస్సు నెపుడు నిలిపి యుండవలయు,
ప్రాపంచిక సుఖములందు గాదు.

3. సర్వం నశ్వరమాలోక్య క్షణ స్థాయి సుఖదుఃఖదం
జన్మమృత్యు జరాతీతం భక్తివల్లభమచ్యుతం.

3ఎ. సర్వము నశించునని ఆలోకించుకొనుచు
సుఖదుఃఖములు క్షణపర్యంతమని తెలిసికొనుచు
జన్మమృత్యు జరాతీతమ్మైయైన
భక్తివల్లభుడైన అచ్యుతుని శరణందవలయు.

4. సహరిర్జ్ఞాయతే సాధుసంగమాత్ పాపవర్జితాత్
యేషాంకృపాతః పురుషా భవంత్యసుఖవర్జితా. (పద్మ పు. 19-14)

4ఎ. ఆ హరి జ్ఞానమందును సాధుసంగమమ్ము వలన
మరియు పాపవర్జనమ్ము వలన
ఆ సాధువుల కృపాతేజమ్ము వలన
మానవుల దుఃఖమంతమగును.

5. తే సాధవః శాంతరాగాః కామలోభవివర్జితాః
బ్రువంతి యన్మాహారాజ తత్సంసార నివర్తకం
తీర్థేషు లభ్యతే సాధూ రామచంద్రపరాయణః
యద్దర్శనం నృణాం పాపరాశి దాహాశుశుక్షణిః (పద్మ పు. 19-15)

5ఎ. ఆ సాధువులు పరమశాంతులు కామలోభ వివర్జితులు గూడ
వారి ఉపదేశమ్ము వలన సంసారము నివర్తించబడును
తీర్థములందు లభించుచుంద్రు సాధువులు రామ పరాయణులైనవారు
వారి దర్శనము నరుల పాపరాశిని దహించుచుండు.

6. తస్మాత్ తీర్థేషు గంతవ్యం నరైః సాంసారభీరుభిః
పుణ్యోదకేషు సతతం సాధుశ్రేణి విరాజిషు.

6ఎ. కావున తీర్థములకు గమనము చేయవలయు
నరులు సాంసార భీతులైనవారు
పుణ్యోదకముల యందు యెపుడు
సాధుశ్రేణి విరాజిల్లుచుండు.

ఈ విధంగా భగవద్కృప సాధువుల సాంగత్యము వలన అందుతుంది. కామలోభ వివర్జితులైన సాధువులు తీర్థములయందు ముఖ్యంగా పుణ్యోదకములైన నదీనదతీరములందు లభించుదురు. కనుక తీర్థయాత్ర నదీతీర్థయాత్ర ద్వారా సాధు దర్శనము భగవద్దర్శనము అవుతుంది.

# తీర్థ స్వరూపము

తీర్థములు అంటే తరించ చేసేవి. దాటి వేయించేవి. పలు విధాల తీర్థాల గురించి ఇపుడు తెలుసుకుందాము.

## I. భక్త తీర్థము

యుధిష్ఠరుడు మహాత్ముడు విదురునితో నిట్లనియెను.

1. భవద్విధా భాగవతాః తీర్థ భూతా స్వయం విభో
తీర్థీకుర్వంతి తీర్థాని స్వాంతః స్థేన గదాభృతా.

(శ్రీ మద్భాగవతము - 1/13/10)

1ఎ. మీవంటి భాగవతులు ఓ విభూ! విదుర!
స్వయము తీర్థభూతులు నిజము చూడ
తరించినవారు తీర్థముల వెలియ జేయుచుంద్రు
తమయందు వెలుగు భగవంతుని తేజమ్ము వలన.

## II. గురు తీర్థము

1. దివాప్రకాశకః సూర్యః శశీరాత్రౌ ప్రకాశకః
గృహప్రకాశకో దీపస్తమోనాశకరః సదా
రాత్రౌ దివాగృహస్యాంతే గురుః శిశ్యం సదైవహి,
అజ్ఞానాఖ్యం తమస్తస్య గురుః సర్వం ప్రణాశయేత్
తస్మాద్ గురుః పరం తీర్థం శిశ్యాణామవనీపతే. (పద్మ పు. 85/12-14)

1ఎ. దినమున ప్రకాశించుచుండు సూర్యుండు చూడ
రాత్రిన ప్రకాశించుచుండు చంద్రుండు గూడ
గృహమున ప్రకాశించుచుండు దీపమ్ము ఇలన
రాత్రి పగలు గృహములోపలను గూడ
శిశ్యుని హృదయమున వెలుగుచుండి గురువు
అజ్ఞానమను చీకటిని నశింపచేయుచుండు
కనుక ఓ రాజ శిశ్యుల కొరకు ఎపుడు
గురువె పరమ తీర్థమ్ము నిజము చూడ.

## III. మాతా తీర్థము IV. పితృ తీర్థము

1. నాస్తి మాతృసమం తీర్థం పుత్రాణాంచ పితుః సమం
తారణాయ హితాయైవ ఇహైవచ పరత్రచ.
వైదేరపి కిం విప్ర పితా యేన న పూజితః
మాతా న పూజితా యేన తస్య వేదానిరర్థకాః
ఏష పుత్రస్య వై ధర్మస్తథా తీర్థ నిరేష్విహ
ఏష పుత్రస్య వై మోక్షస్తథా జన్మఫలం శుభం. (పద్మ పు. 63/14,19,21)

1ఎ. మాతృసమ తీర్థమైన తీర్థము లేదు
పుత్రులకు పితృసమము గూడ
తరించుటకు మరియు హితము కొరకు
ఇహమునందు మరియు పరమునందు
తండ్రిని పూజించని నరునకు వేదములు కూడ ఏమిచేయు?
తల్లిని పూజించని వానికి వేదములు గూడ నిరర్ధకమ్ము
తల్లిదండ్రుల సేవయే ధర్మమ్ము మరియు తీర్థమ్ము
అదియె పుత్రునకు మోక్షమ్ము శుభజన్మఫలము.

## V. పతి తీర్థము

1. సవ్యం పాదం స్వభర్తుశ్చ ప్రయాగం విద్ధి సత్తమ
వామంచ పుష్కరం తస్య యా నారీ పరికల్పయేత్
తస్య పాదోదక స్నానాత్ తత్పుణ్యం పరిజాయతే
ప్రయాగ పుష్కర సమం స్నానం స్త్రీణాం న సంశయా
సర్వతీర్థ మయో భర్తా సర్వపుణ్యమయ పతిః

1ఎ. సతికి ప్రియవానుడైన పతియె ప్రయాగ చూడ
పతియె షష్కరమ్ము ప్రియసతికి గూడ
పతికి తోడు జోడై వెలుగు పత్ని యెపుడు
ప్రయాగ పుష్కరముల యాత్ర కేగినట్లు
సర్వ తీర్థమయుడు జీవన భాగస్వామి చూడ
సర్వ పుణ్యమయుడు భాధ్యతాయుత భర్త గూడ.

## VI. పత్నీ తీర్థము

1. సదాచార పరా భవ్యా దర్మసాధన తత్పరా
పతివ్రతరతా నిత్యం సర్వదా జ్ఞానవత్సలా
ఎవంగుణా భవేద్ భవ్యా యస్యపుణ్యా మహాసతీ
తస్య గేహే సదా దేవాః తిష్ఠంతి చ మహౌజసః
పితరో గేహమధ్యస్థాః శ్రేయో వాంఛంతి తస్య చ
గంగాద్యాః సరితః పుణ్యాః సాగరస్తత్ర నాన్యథా
పుణ్యా సతీ యస్య గేహే వర్తతే సత్య తత్పరా
తత్ర యజ్ఞాశ్చ గావశ్చ ఋషయస్తత్ర నాన్యథా
తత్ర సర్వాణి తీర్థాని పుణ్యాని వివిధానిచ
నాస్తి భార్య సమం తీర్థం నాస్తి భార్య సమం సుఖం
నాస్తి భార్య సమంపుణ్యం తారణయ హితాయచ

1ఎ. సదాచార పరయైన నారి భవ్య సాధన తత్పరయైన దేవి
పతితోడుజోడు నిత్యము సర్వదా జ్ఞానవత్సలయైన మగువ
సద్గుణయుత రమణియైన భార్య పుణ్యవతి మహాసతియు
ఆమె యింట దేవతలు వసించుదురు తేజమ్ము తోడ
పితరులు గృహమధ్యస్థులై శ్రేయము వాంఛించుచుంద్రు
గోదావరీ గంగాద్యలైన పుణ్యనదులు సాగరమ్ము గూడ
ఆ పుణ్యవతి సత్య తత్పర యింట వర్తించుచుంద్రు
అచట యజ్ఞములు గోవులు ఋషులు వెలగుచుంద్రు
భార్య సమమైన తీర్థమ్ము లేదు భార్య సమమైన సుఖము లేదు
భార్య సమమైన పుణ్యమ్ము లేదు తరించుటకు హితము కొరకు గూడ.

## మానస తీర్థ మహాత్మ్యము

మానస తీర్థము గురించి స్కంద పురాణములో బాగుగా చెప్పబడినది. మానస తీర్థయాత్ర చేతాము రండి.

1. సత్యమ్ము తీర్థమ్ము క్షమాతీర్థమ్ము
తీర్థ మింద్రియ నిగ్రహమ్ము

సర్వభూత దయా తీర్థమ్ము
తీర్థమ్ము ఆర్జవమ్ము గూడ.

2. దానమ్ము తీర్థమ్ము దమము తీర్థమ్ము
సంతోషమ్ము తీర్థమంద్రు విదులు
బ్రహ్మచర్యమ్ము పరమ తీర్థమ్ము తెలియ
ప్రియవచన భాషణమ్ము తీర్థమ్ము నిజము.

3. జ్ఞానమ్ము తీర్థమ్ము ధృతియు తీర్థమ్ము
తపస్సు తీర్థమని ఉదహరించుచుంద్రు
తీర్థములందు పరమ తీర్థమ్ము శుద్ధమనసు
విశుద్ధ మానస తీర్థమ్ము పరమ పరము.

4. జలమునందు శరీరమును తడిపినంత
స్నానమని చెప్ప యోగ్యమ్ము గాదు
దయాస్నాతుండె స్నాతుండు నిజము చూడ
శుచివానుడు శుద్ధుండు అమల మానసుండు.

5. లుబ్ధుండు కొండెములు చెప్పువాడు
క్రూరుడు దాంబికుడు విషయాత్మకుండు
సర్వతీర్థముల స్నానము చేసికూడ
పాపి మలినుండు తెలిసిచూడ.

6. శరీర మలత్యాగమ్ము వలన
నరుడు నిర్మలుండు కాడు కాడు
మానస మలమును త్యక్తము చేసినపుడు
అత్యంత సునిర్మలుండు యగును యతడు.

7. జన్మించుచుండు మరణించుచుండు
జలజీవులు జలమునందె చూడ
వాని మానసిక మలములు వీడనంత
అవి పరమానంద పదము నందలేవు.

8. విషయములందు అతి సంరాగమ్ము చూడ
మానస మలమనియంద్రు విదులు
వానియందు వైరాగ్యము అందినతని
నైర్మల్యము ఉదహరించబడును.

9. చిత్తాంతర్గతమందు దౌష్టత్వమున్న యెడల
తీర్థ స్నానమున అది శుద్ధమ్ము గాదు
వందసార్లు జలమున మునిగినంత గూడ
సురాభాండమువోలె మనసు అశుద్ధినుండు.

10. దానమ్ము యజ్ఞమ్ము తపము శౌచమ్ము
తీర్థసేవ శాస్త్ర శ్రవణమ్ము గూడ
మనస్సు నిర్మలము కాని యపుడు
అతీర్థములుగ యగుచునుండు.

11. ఇంద్రియ గ్రామము నిగ్రహించియున్న
నరునికి తానున్న చోట
అపుడె అచటనె అందుచుండు
నైమిష పుష్కర తీర్థములన్ని

12. ధ్యానపూతమైన జ్ఞాన జలము వలన
రాగద్వేష మలములు కడుగబడును
మానస తీర్థమున స్నానము చేయునతడు
పరమగతిని తప్పక యందుకొనును.

*(స్కంద పురాణము, కాశీఖండము, 6వ అధ్యాయము)*

## తీర్థ ఫల యోగ్యత

తీర్థ ఫల యోగ్యత యెట్లా కలుగుతుందో స్కంధపురాణములో నారద పురాణములో బాగుగా చెప్పినారు.

1. ఎవరి హస్తములు పాదములు గూడ
ఎవరి మనము గూడ సంయతించబడును

విద్య తపస్సు కీర్తి కలిగియుండు నెవడు
అతనికి తీర్థఫలములందుచుండు.

2. ప్రతిఫలమునాశించదెవడు
వచ్చిన దానియందు సంతృప్తుడెవడు
అహంకార విముక్తుడెవడు
అతనికి తీర్థఫలములందుచుండు.

3. దంబము లేనివాడు నిరాడంబరుండు యెవడు
లఘ్వాహారీ జితేంద్రియుండు నెవడు
సర్వసంకరముల నుండి విముక్తుడెవడు
అతనికి తీర్థఫలములందుచుండు

4. అక్రోధి నిర్మల మానసుండు యెవడు
సత్యవ్రాది ధృఢవ్రతుండు యెవడు
సర్వభూతముల తనవలె చూచునెవడు
అతనికి తీర్థఫలములందుచుండు.

5. తీర్థముల ననుసరించు ధీరుండు నెవడు
శ్రద్ధా సమాహితుడు గూడ నెవడు
అతడు పాపముల నుండి శుద్ధమగును
ఇక శుద్ధ కర్మకృతుని గూర్చి చెప్పనేల.

6. శ్రద్ధాహీనుండు పాపాత్ముడైనవాడు
నాస్తికుండు సంశయము చేయువాడు
మాటలకె నిష్ఠపరుడు ఐదుగురు వీరు
తీర్థ ఫల భాగమును అందలేరు.

7. పాపము చేయువారు తీర్థముల కేగినంత
వారి పాపములు శమించుచుండు
శుద్ధాత్ములైన వారి తీర్థయాత్ర
సరియైన ఫలితములిచ్చుచుండు.

8. కామక్రోధ లోభములు జయించునెవడు
అతడు తీర్థయాత్రలు చేసినపుడు
అతనికి లభించనిది ఏదికూడ
ఈ జగమునందు యుండబోదు.

9. తీర్థముల యథోక్తముగ శ్రద్ధతోడ
సంచరించు ధీరుడతడు
సర్వద్వంద్వముల దాటివేసి
అంత్యంతానంద పదమందుచుండు.

10. గంగాది తీర్థముల మత్స్యములు వసించుచుండు
దేవాలయముల పక్షులు విహరించుచుండు
భావమ్ము జ్ఞానమ్ము వానికి లేవు గాన
తీర్థ దేవాలయ ఫలమందలేవు
భావము భక్తి హృత్కమలమందు నింపుకొనుచు
తీర్థముల సమాహితాత్ముడగుచు సేవించవలయు.

# 5. గౌతమ మహర్షి - గౌతమి

గౌతమ మహర్షి సప్త ఋషులలో ఒక మహా తపస్వియైన మహర్షి. గౌతమన్యాయ సూత్రములను, గౌతమ ధర్మశాస్త్రాన్ని మనకందించిన మహానుభావుడు. రామాయణంలో అహల్యాపతిగా మనకు దర్శనమిచ్చే మహర్షి ఈ గౌతముడే. వేదములలో, బ్రహ్మణములలో, ఉపనిషత్తులలో నోధాగౌతముడు, రాధాగౌతముడు, గాత్రి గౌతముడు, సుమంతగౌతముడు, బాభ్రవ గౌతముడు మరియు శంకర గౌతముడు, నచికేత గౌతముడు, వామదేవగౌతముడు కనిపిస్తారు. బుద్ధదేవునిగా "ధమ్మపథం" చూసి చూపించిన సిద్ధార్థ గౌతముడు నిర్వాణ మార్గదర్శకుడైనాడు. గౌతమ వంశ ఋషులు ఆ విధంగా మన సంస్కృతికి ఎంతయో యోగదానం చేసినారు. సప్తఋషి గణానికి చెందిన గౌతమ మహర్షి పశ్చిమ కనుమలలోని సత్మల పర్వతశ్రేణికి చెందిన బ్రహ్మగిరి వద్ద తపస్సు చేసేవారు. పన్నెండేళ్లు వర్షం లేనందువలన ఘోరమైన క్షామం వచ్చి చెరువులు ఎండిపోయినవి. చెట్లు చేమలు జీర్ణమైనవి. గౌతమ మహర్షి వరుణదేవుణ్ణి, వాయుదేవుణ్ణి ప్రార్థిస్తే వరుణదేవుడు దయకలిగి ఒక బావిని ఆయన ఇంటి వద్ద క్షేత్రంలో కలిగించాడు. దానితో ఆయన వ్యవసాయం చేసి పంట పండించి రోజూ ఋషుల ప్రజల ఆకలి తీర్చేవాడు. ఆ నీళ్ల మహిమ వల్ల విత్తులు చల్లిన రోజే పంట పండేది. అందువలన ఎందరో మహర్షులు ఆయన ఆశ్రమములో నివసించేవారు.

ఇక బ్రహ్మపురాణంలో గౌతమీ గంగ గూర్చి, భాగీరథీ గంగ గూర్చి ఒక ఇంపైన ఆఖ్యానం వున్నది. శివ పార్వతుల కల్యాణానికి బ్రహ్మదేవుడు పురోహితుడుగా వచ్చి కన్యయైన పార్వతి కల్యాణ వేదికకు వచ్చినపుడు ఆమె కాలిగోటిని మాత్రమే చూసి వివశుడైనాడు. అట్లు అశుద్ధియైన బ్రహ్మ వివాహమంటపము నుండి వెడలిపోవుచుండగా కరుణామయుడైన శివుడు అతనిని ఆపి అతనిని పవిత్రము చేయుటకై సమస్త పృథివీతత్త్వాన్ని ఒక కమండలముగా చేసి సమస్త జలతత్త్వాన్ని, అద్భుతమైన అతి పవిత్రమైన అమృతమయమైన జలరసంగా చేసి ఆ కమండలములో నింపి బ్రహ్మ చేతికిచ్చారు. బ్రహ్మ ధన్యుడైనాడు.

తరువాత బలిచక్రవర్తి వామనునికి మూడడుగుల భూమి దానం చేసినపుడు వామనుడు విక్రముడై మొదటి పాదంతో భూమిని ఆవరించి రెండవ పాదంతో ఆకాశాన్ని

ఆవరించబూనినాడు. అపుడు హరిపాదం బ్రహ్మలోకం చేరింది. తన తండ్రియైన విష్ణు భగవానుని పాదం తన ఇంటికి వచ్చినందుకు ఏమి సత్కారము చేయాలా అని ఆలోచించి బ్రహ్మ తన వద్ద వున్న కమండలములోని దివ్యజలంతో ఆ పాదాన్ని కడిగాడు. ఆ పరమ పవిత్ర జలం హరి పాదము నుండి నాలుగు పాయలుగా ప్రవహించింది. ఒక పాయను సదాశివుడు తన జటాజూటంపై ధరించినాడు. రెండవ పాయను బ్రహ్మ మరల తన కమండలములోనికి తీసుకొన్నాడు. మూడవ పాయను శ్రీ విష్ణువు గ్రహించినాడు. నాలుగవ పాయను దేవతలు, పితరులు, లోకపాలురు గ్రహించినారు.

శివుని జటాజూటంలో వుండి ప్రవహిస్తున్న ఆ ధారను గంగ అన్నారు. తన తలపైనున్న ఆ గంగపైన పరమశివునికి మక్కువ ఎక్కువై పార్వతీ దేవిని నిర్లక్ష్యం చేసినాడు. పార్వతి తన తనయుడైన గణేశునకు, కార్తీకునకు, జయ అనే శక్తికి ఈ విషయం చెప్పి గంగను శివుని తలపై నుండి ఎలా కదిలించాలో ఆలోచించమని అడిగింది. గణేశుడు ఆ కార్యం ఒక గౌతమ మహర్షియే చేయగలడని చెప్పి కార్తీకుడు, జయతో కలసి బ్రహ్మగిరికి బ్రాహ్మణ రూపంలో వెళ్లాడు.

గణేశుని సలహాప్రకారం జయ ఒక గోవు రూపమును చెంది గౌతమ మహర్షి ఆశ్రమములోని పైరును తినసాగింది. గౌతముడు ఒక ధర్భపోచను ఆ ఆవుపై విసరగా అది చనిపోయింది. గణేశ్వరుడు అపుడు గౌతముడు గోహత్య చేశాడనీ, ఇక మహర్షులు అక్కడ వుండరాదనీ అనగానే ఋషులు గౌతముని ఆశ్రమమును వదలివేయటానికి సిద్ధపడినారు. గౌతమ మహర్షి పోవలదని వారిని ప్రార్థించి గణేశరూపంలో వున్న ద్విజుని గోహత్యా పాతకం పోవటానికి ఎమి చేయాలని అడిగాడు. గణేశుడు శివుని జటాజూటములో వున్న గంగను బ్రహ్మగిరికి తెచ్చి ఆ జలముతో మృతగోవు దేహాన్ని శుద్ధం చేయాలని చెప్పినాడు. గౌతమ మహర్షి ఘోరమైన తపస్సు చేసి శివుని మెప్పించి శివుని జటాజూటంతో సహా ఆ గంగను బ్రహ్మ గిరి పైకి తీసుకొని వచ్చినారు. ఆ విధంగా గౌతమీ గంగ ఆవిర్భవించి గోవును తరింప చేసింది కనుక గోదావరి అయింది.

పార్వతి సంతసించింది. కొంతకాలం తరువాత తన పూర్వజుల మృత దేహము భస్మములను పునీతం చేయటానికి భగీరథుడు తపస్సు చేసి ఆకాశగంగను మరల శివుని జటాజూటము ద్వారా భువికి తీసుకొని వచ్చినాడు. ఆమె భాగీరథి గంగ అయింది. ఆ విధంగా గౌతమీ గంగ గోదావరిగా, భాగీరథి గంగ జాహ్నవిగా ఈ భారతావనిలో వెలిశాయి. గౌతమ మహర్షి ధర్మశాస్త్రధార, న్యాయసూత్రధార, గౌతమీ గోదావరి ధారలను మనకందించినాడు. ఆయనకు నమస్కృతులు చేద్దాము.

# 6. గోదావరి

మంగళకారములై, దివ్యమై, పవిత్రమై భారతదేశాన్ని సుసంపన్నం చేసే నదీనదములు మనకు దివ్యప్రసాదములు. నదుల గూర్చి ఒక మంగళాష్టకంలో ఇలా వుంది.

గంగా, సింధు, సరస్వతీచ, యమునా గోదావరీ, నర్మదా
కృష్ణా, భీమరథీచ, ఫల్గు, సరయూ, శ్రీగండకీ, గోమతీ,
కావేరీ, కపిల, ప్రయాగ, విరజా, వేత్రావతీ,
ఇత్యాదయో నద్య శ్రీహరిపాద పంకజభవం కుర్వంతు సదా మంగళం.

ఆ విధంగా నదులు మంగళకారకము మరియు దివ్యము.

హిమాలయములు భారతమాతకు కిరీటములు, ఉత్తర నదులు మణిహారాలు అయితే గోదావరి ఒక అందమైన వడ్డాణం. భారత కటి ప్రదేశమైన మధ్యభాగం నించి పడమర పర్వతముల నుండి తూర్పు సముద్రము వరకు విస్తరించి పారే మహానది. మహారాష్ట్రలో, నాశిక వద్ద త్ర్యంబకేశ్వరం దాపున బ్రహ్మగిరిలో గోముఖం నుండి 3500 అడుగుల (1067 మీ) పైన జనించి 1465 (910 మైళ్లు) కిలోమీటర్లు ప్రయాణించి బంగాళాఖాతము భాగమైన హిందూమహాసముద్రంలో యానాం వద్ద కలిసిపోతుంది.

మహారాష్ట్ర కూతురై, చత్తీస్‌ఘడ్ చే పెంపొందించబడి, తెలంగాణాకు ఏకైక రాణియై, కోస్తా ఆంధ్రకు తల్లి అయినది. గోదావరికి 1,21,000 చదరపు మైళ్ల వర్షసంగ్రహ విస్తారం (Catchment Area) వుంది. ఆ విస్తారము మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ (చత్తీస్‌ఘడ్), కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో వుంది. ఈ విస్తారము భారత విస్తీర్ణములో 9.5%. మహారాష్ట్రలో 58,764 చ.మై, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లో 25,195 చ.మై, కర్ణాటకలో 1,701 చ.మై, ఆంధ్రప్రదేశ్‌లో 28,263 చ.మై, ఒరిస్సాలో 6,854 చ.మై. గోదావరీ వర్ష సంగ్రహ విస్తారములు వున్నాయి.

ఆవిధంగా ఆంధ్రప్రదేశ్ గోదావరీజలదాతకన్నా ఎక్కువగా గోదావరీ జలగ్రహీత. మహారాష్ట్రలోని నాశిక్, అహ్మద్‌నగర్, ఔరంగాబాద్, బీడ్, పర్భణి,

నాందేడ్ జిల్లాలగుండా కాని ఆ జిల్లాలను తాకుతూ కాని ప్రవహిస్తుంది. తరువాత ఆంధ్రప్రదేశ్‌లోని నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ద్వారా పారి మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాను చత్తీస్‌ఘడ్‌లోని దంతేవాడా జిల్లాను తాకుతూ మరల ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్, ఖమ్మం, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల ద్వారా ప్రవహించి పాండిచేరీ ప్రాంతమైన యానాము గుండా మరియు అంతర్వేది నరసాపురముగుండా సముద్ర సంగమమౌతుంది.

ఆవిధంగా భారతంలోని 4 రాష్ట్రాలు, 16 జిల్లాల గుండా వెళుతుంది. ఈ ప్రాంతాలను గోదావరీ వ్యాలీ (గోదావరి లోయ) అని అంటారు. గోదావరి బేసిన్ (బలసంగ్రాహ విస్తారము)లో 14 పెద్ద నగరాలు (లక్షకన్న ఎక్కువ జనాభా) వున్నాయి. ఈ బేసిన్‌లో జనసాంద్రత (Population Density) ప్రతి చదరపు కొలోమీటరుకి 195 మంది జనులు. నగరపు వృద్ధిరేటు 3.3%, ఆరక్షిత ప్రదేశము 4%, తడి భూములు 1%, ఎండు భూములు 43%, అడవులు 7%, పంట భూములు 63%, సాగుచేయబడిన పంటభూములు 27%, వికాసము చేయబడిన భూములు 7%, పొదభూములు 2%, గడ్డిభూములు 20%, గొడ్డు భూములు 0%, 3 పెద్ద జలాశయములు వున్నాయి.

గోదావరీ లోయ ప్రాంతాలలో నల్లమట్టి, ఎర్రమట్టి Lateritic మట్టి అల్లూవియమ్ (Alluvium) మట్టి, మిశ్రితమట్టి, లవణ, క్షార మట్టిలు వున్నాయి.

ప్రవర, పూర్ణా, మంజీర, కడెం, వాగీశ్వరి, మానేరు (మాండవ్య), ప్రాణహిత, ఇంద్రావతి, కిన్నెరసాని, శబరి మొదలైన నదులు గోదావరికి ముఖ్య ఉపనదులు. ఇంకా ఎన్నెన్నో నదులు, ఏరులు, వాగులు, గోదావరిలో కలిసి సాయుజ్యం అవుతాయి.

త్రియంబక్, నాశిక్, పంచవటి, షిరిడీ, కొపర్‌గాంవ్, నెవాసా, పైఠణ్, మాజల్‌గాంమ్, పత్రి, పర్భణి, గంగాభేడ్, నాందేడ్, బిలోలి, బాసర్, కందుకుర్తి, ధర్మపురి, లక్షెట్టిపేట, మంచిర్యాల్, రామగుండం, గోదావరిఖని, గుంజపడుగు, మంథని, చెన్నూర్, కాళేశ్వరం, సిరివెంచ, వెంకటాపురం, చెర్ల, బూర్గంపాడు, భద్రాచలం, కుకునూరు, కొంట, పాపికొండలు, కొవ్వూరు, రాజమండ్రి, తణుకు, యానాం, ముమ్మిడివరం, అమలాపురం, రాజోలు, అంతర్వేది, నరసాపురం గోదావరి దరిదాపులలోనివే.

గోదావరి మహా జలప్రవాహము. గోదావరి సంవత్సర సామాన్య జల సమూహము. సముద్రముకు ముందు ధవళేశ్వరము వద్ద పారేనీరు 85,000 క్యూబిక్ మీటర్లు (ఘనమీటర్లు) (ప్రతి సెకండ్‌కు 30 లక్షల క్యూసెక్‌లు) దాకా వెళ్లింది. గోదావరినది బేసిన్ 5,091 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అవకాశం కల్గివున్నది.

గోదావరి నదిపై గంగాపూర్ (నాశిక్ జి॥), పైఠన్ (ఔరంగాబాద్/అహమ్మద్‌నగర్ జి॥), శ్రీరామ్‌సాగర్ (నిజామాబాద్/ఆదిలాబాద్ జి॥) లలో మూడు మహాసరోవరాలు గంగాసాగర్, నాథ్‌సాగర్ మరియు శ్రీరాంసాగర్‌లు నిర్మించబడినాయి. రాజమండ్రి వద్ద ఒక గొప్ప ధవళేశ్వరం ఆనకట్ట సర్ ఆర్థర్ కాటన్ గారిచే నిర్మించబడినది. ఎన్నియో సరోవరములు గోదావరీ ఉపనదులపై నిర్మించబడి దేశానికి జలప్రదానం, శక్తిప్రదానం చేస్తున్నాయి. చాలా ముఖ్యమైన బృహద్ విద్యుత్‌శక్తి ఉత్పాదనా కేంద్రము రామగుండంలో గోదావరి తీరంలోనే వుంది. ఎన్నియో పంచదార ఫ్యాక్టరీలు, పేపరు మిల్లులు, బొగ్గు గనులు, సిమెంట్ ఫ్యాక్టరీలు, ఎలెక్ట్రిసిటీ ప్లాంటులు గోదావరీ తీర ప్రదేశములలో విరాజిల్లినవి. గోదావరి పొడుగునా గంగాపూర్ (నాశిక్) నుండి కోనసీమ వరకు రెండువైపులా వ్యవసాయం వెలిసి పంటలు, పైరులు, పూవులు, పండ్లు సమృద్ధిగా ఫలిస్తున్నాయి. గోదావరి మన వరదాయిని, శుభదాయిని. మనలను భౌతికంగా, మానసికంగా, ఆర్థికంగా, అధ్యాత్మికంగా తరింపజేసే దివ్య మహా తీర్థము.

## గోదావరీ మహత్మ్య సంగ్రహము
## బ్రహ్మపురాణము - 77వ అధ్యాయము

1. శ్రీ త్ర్యంబకోవాచః
2. ఇయంతు గౌతమీ వత్స యత్రక్వాపి మమాజ్ఞయా (77.6)
3. సర్వేషాం సర్వదా నృణాం స్నానాన్ ముక్తి ప్రదాస్యతి<br>కించిత్కాలే పుణ్యతమం కించిత్తీర్థం సురాగమే (77.7)
4. సర్వేషాం సర్వదా తీర్థం గౌతమీ నాత్ర సంశయః<br>త్రిస్రః కోట్యర్థకోటీ చ యోజనానాం శతద్వయే (77.8)
5. తీర్థాని మునిశార్దూల సంభవిశ్యంతి గౌతమ<br>ఇయం మాహేశ్వరీ గంగా గౌతమీ వైష్ణవీతిచ (77.9)

6. బ్రాహ్మీ గోదావరీ నందా సునందా కామదాయినీ
బ్రహ్మతేజః సమానీతా సర్వపాప ప్రణాశినీ (77.10)

7. స్మరణాదేవా పాపౌ దహంత్రీ మమ సదాప్రియా
పంచానామపి భూతానామాపః శ్రేష్ఠత్వమాగతాః (77.11)

8. తత్రాపి తీర్థ భూతాస్తు తస్మాదాపః పరాః స్మృతాః
తాసాం భాగీరథీ శ్రేష్ఠా తాభ్యోపి గౌతమీ తథా (77.12)

9. అనీతా సజటాగంగా అస్యా నాన్యాచ్ఛుభావహమ్
స్వర్గే భువితలేవాపి తీర్థం సర్వార్థదం మునే. (77.13)

పైన తెలుపబడిన త్ర్యంబకేశ్వరునకు గౌతమ మహర్షికి జరిగిన సంవాదం ఈ క్రింది విధంగా వున్నది.

శ్రీ గౌతమ మహర్షితో బ్రహ్మదేవుడిట్లనెను.

మునులతో పరివేష్ఠించబడిన గౌతమునితో త్ర్యంబకేశ్వరుడిట్లనెను (77-1)

"ఓ వత్సా! ఈ గౌతమిలో ఎక్కడనైనను ఎవరైనను స్నానము చేసినచో నా ఆజ్ఞ వలన స్నానమువలననే ముక్తిని ప్రదానము చేయును. కొన్ని తీర్థములు కొన్ని విశేష సమయములలో, దేవతల ఆగమ సమయములలో పుణ్యతమము యగుచుండును (77-6/7). కాని సర్వజనులకు సర్వసమయములందు గౌతమీ గోదావరి పుణ్యప్రద తీర్థము. ఇందులో సంశయము లేదు".

"ఓ! మునిశార్దూల! మూడుకోట్ల ఏబది లక్షల రెండు వందల యోజన పర్యంత క్షేత్రములో ఎన్నియో తీర్థములు కలవు మరియు కాగలవు. (77-8/9)

"ఈ మాహేశ్వరీ గంగా గౌతమీ వైష్ణవీ బ్రాహ్మీ గోదావరీ నందా సునందా కామదాయినీ బ్రహ్మతేజముతో పృథివిపైన తేబడినందున సర్వపాపవినాశము యగుచున్నది". (77-9/10)

"నాకు ప్రియమైన గౌతమి స్మరణ మాత్రముననే పాపములను దహించివేయుచున్నది". (77-10)

"పంచమహాభూతములలో జలము శ్రేష్ఠము. జలములలో తీర్థభూతములైన

జలములు అతిశ్రేష్ఠము. అటువంటి తీర్థభూత జలములలో భాగీరథి అత్యంత శ్రేష్ఠము. భాగీరథికన్న గౌతమీ గోదావరి పరమశ్రేష్ఠము". (77/11-12)

"ఓ మునీ! స్వర్గము, పృథ్వి మరియు పాతాళములలో వున్న తీర్థములన్నీ మనోరథములను పూర్తిచేయుచున్నవి. ఐనను జటాసహితముగా తేబడిన ఈ గౌతమికన్న అధిక శుభదాయకమైన తీర్థము ఏదియును లేదు". (77-13)

ఈవిధంగా గౌతమీ గోదావరి పరమపావనము, శ్రేష్ఠమైన నదీమతల్లి.

## గోదావరీ మహిమ

1. అమృతం జాహ్నవీ తోయం అమృతం స్వర్ణముచ్యతే,
అమృతం గోభవంచ ఆజ్యమమృతం సోమ ఎవచ.
గంగయా వారిణాజ్యేన హిరణ్యేన తథైవచ
సర్వేభ్యోప్యధికం దివ్యమమృతం గౌతమీ జలం. (బ్రహ్మ.పు. 133/13-17)

1ఎ. అమృతమ్ము జాహ్నవీ తోయమ్ము, అమృతమ్ము సువర్ణమంద్రు
అమృతమ్ము గోభవము కూడ, ఆజ్యమమృతమ్ము సోమరసము గూడ,
గంగాజలముకన్న ఆజ్యమ్ము కన్న, హిరణ్యము గోభవముసోమరసము కన్న
మరియు అన్నిటికన్న గూడ మించి, దివ్యమమృతమ్ము గౌతమీ జలము.

2. తతో గోదావరీ ప్రాప్య నిత్యసిద్ధ నిషేవితమ్
రాజసూయమవాప్నోతి వాయులోకంచ గచ్ఛతి. (మ.భా.వన. 75/33)

2ఎ. అంత గోదావరి ప్రాప్తించినంత
నిత్యము సిద్ధులచే సేవించబడుచుండునేది
రాజసూయఫలము లభించుచుండు
వాయులోకమున కరగగలరు.

3. సప్తగోదావరీం స్నాత్వా నియతో నియతాశన
మహాపుణ్య మవాప్నోతి దేవలోకంచ గచ్ఛతి. (మ.భావన. 85/43-పద్మ.పు. 39/41)

3ఎ. సప్తగోదావరిలో స్నాతుడైన యంత
నియతుడు నియతాశనుడు యగుచు
మహాపుణ్యము లభించుచుండి
దేవలోకమునకరుగుచుంద్రు.



బ్రహ్మగిరికి పడమరవైపు వున్న వైతరణీ సరోవర తీరములో సుజనాదేవి గారు

# 7. గౌతమి - వైతరిణి

గౌతమీ గోదావరి బ్రహ్మగిరి పర్వతము నుంచి జారి గంగాద్వారము ద్వారా త్ర్యంబకేశ్వరములో కుశావర్తములో ఉద్భవించి, త్ర్యంబకేశ్వర లింగములో ప్రత్యక్షమై, త్ర్యంబకేశ్వర ఆలయము ప్రక్కన చిన్ననదిగా రూపొంది, త్ర్యంబకేశ్వరము నుండి గంగాపూర్ వైపు వెళ్ళి, అక్కడ కాశ్యపి నది తనలో కలియగా ఒక పెద్ద నదిగా పెరిగి పంచవటి నాసిక వైపు వెళుతుంది.

బ్రహ్మగిరి పర్వతములు వరుస పశ్చిమ కనుమల పైన 3500 అడుగుల ఎత్తున వున్నది. పశ్చిమ కనుమలు అరేబియా సముద్రతీరము నుండి కసారాఘాట్, మరియు ఇతర ఘాట్‌ల రూపములలో నిలువుగా లేచి ఆకాశాన్ని అందుకొన్నాయి.

బ్రహ్మగిరికి తూర్పువైపు నాశిక మరియు మొత్తము మరాఠ్వాడా ఆంధ్రప్రదేశములు వున్నాయి. కనుక బ్రహ్మగిరి నుండి తూర్పు వైపు ప్రవహించే గోదావరి మరఠ్వాడాకు, ఆంధ్రప్రదేశమునకు అమృతవాహిని.

మరి బ్రహ్మగిరికి పడమటివైపు గూడా ఒక నది వున్నది. అది వైతరిణి. మన పురాణగాథలలో వైతరణి నరకమార్గంలో వచ్చే నది. అలా ఐతే వైతరణి ముంబాయికి వెళ్లుతుంది. కనుక ముంబాయియే నరకము, ఈ వైతరణియే ఆ నరకప్రదేశ నది అని అనుకోవాలికదా.

అట్లా కాదు. ఇది అదికాదు. ఈ వైతరణి కూడా తన అక్క గోదావరిలాగా ఒక అమృతవాహినియే. వైతరణీ డ్యామ్ - వైతరణీ సరోవరము మాకు ఈ దివ్య గోదావరీ యాత్ర సందర్భములో దర్శనమిచ్చినది. అందమైన సరోవరము, ఆనందకరమైన జలసముదాయము. బొంబాయి నగరానికి ప్రాణమిచ్చే మంచినీటిని అందించి బొంబాయిని స్వర్గంగా చేసేది గోదావరి జోడు చెల్లి వైతరణీ మాత్రమే. నదులు దేశానికి జీవనదులు. ఒకే చైతన్యధార బ్రహ్మగిరికి రెండువైపుల ప్రవహించి రెండు నదులైన గోదావరి వైతరణి మనకు దివ్య ఆశీస్సులు.



# 8. గోదావరి పుష్కరములు

భారతదేశంలో 12 చాల పవిత్రమైన నదులు వున్నాయి. అవి గంగా, నర్మదా, సరస్వతి, యమున, గోదావరి, కృష్ణా, కావేరి, తామ్రపర్ణి, సింధు, భద్ర, భీమవతీ, ప్రాణహిత నదులు. ఈ 12 నదులలో ప్రతి 12 ఎండ్లకొకసారి ప్రతి సంవత్సరము ఒక్కొక్క నది పరమ పవిత్రము అవుతాయి.

నవగ్రహములలో గురువు చాలా ముఖ్యము. గురుకృప వలన ఎన్నియో దోషములు పరిహారమౌతాయి. గురుకృప వలన ఎన్నియో కార్యములు సఫలమౌతాయి. గురువు సూర్యమండలము చూట్టూ ఒక పరిక్రమ చేయటానికి 12 సంవత్సరములు అవుతాయి. ఈ 12 సంవత్సరములలో ఒక్కొక్క సంవత్సరము గురువు ఒకొక్క రాశిలో వుంటారు. మేష, వృషభ, మిథున, కర్కాటక, సింహ, కన్యా, తులా, వృశ్చిక, ధనూ, మకర, కుంభ, మీన రాశులు ఆ పన్నెండు రాశులు. ఈ 12 రాశులు పైన చెప్పిన పన్నెండు నదులకు సంభంధించినవి. గురువు ఏ రాశిలో వుంటే ఆ రాశికి సంబంధించిన నది పరమ పవిత్రమౌతుంది. స్కందపురాణం ప్రకారము ఆ ఒక సంవత్సరం పాటు సర్వ దేవ సంఘములు సర్వ ఋషి సంఘములు ఆ నదీ తీరంలో పరివేష్టించి వుంటాయి. ఆ సమయములో ఆ నది అతిపవిత్ర పుష్కరముగా పరిణమించి తీర్థస్నానం చేసేవారికి సర్వశుభములను కల్గిస్తుంది. గురువు ఏ రాశులలో వున్నపుడు ఏ నదీ పుష్కరాలు అవుతాయో చూతామురండి.

మేషరాశి – గంగ, వృషభ రాశి – నర్మద, మిథునరాశి – సరస్వతి, కర్కాటక రాశి – యమున, సింహరాశి – గోదావరి, కన్యారాశి – కృష్ణా, తులారాశి – కావేరి, వృశ్చికరాశి – తామ్రపర్ణి, ధనూరాశి – సింధు, మకరరాశి – భద్ర, కుంభ రాశి – భీమవతీ, మీనరాశి – ప్రాణహిత. అవిధంగా గురువు సింహరాశిలో వున్నపుడు, గోదావరి పూర్ణ పరమ పవిత్రమై శోభాయమానమై దివ్యమై వెలిగిపోతుంది. గోదావరి తీరములలో అన్ని తీర్థములకు భక్తులు వచ్చి పునీతులు అవుతారు. అన్ని తీర్థములు పవిత్రము అయినా త్ర్యంబకేశ్వరములో, నాశికలో, పైఠణ్‌లో, ధర్మపురములో, మంత్రపురములో, చెన్నూరులో, కాళేశ్వరములో,

భద్రాచలములో, రాజమండ్రిలో, కొవ్వూరులో, పట్టిసంలో, భీమేశ్వరములో, కోటిఫలిలో, అంతర్వేదిలో మరియు ఇతర ముఖ్య తీర్థములలో ఘనముగా చైతన్యవంతముగా జరుగుతుంది.

కుంభమేళా హరిద్వార్‌లో ప్రాముఖ్యంగా జరిగినట్లు సింహమేళా (గోదావరీ పుష్కరము) త్రంబకేశ్వరములోని, నాశిక్, కుశావర్త కుండములో పంచవటిలోని రామకుండంలో లక్షలాది భక్తులు పాల్గొనటం జరుగుతుంది. ఈ సమయములో గురువు సింహరాశిలో ప్రవేశించే ముహూర్తంలో స్నానం చేయటం ముఖ్యం. అనిమిత్తము సాధులు, సంతులు, మహాంతులు, దిగంబర సాధువులు విపరీత సంఖ్యలో వచ్చి స్నానానికి వేచి వుంటారు.

కొన్ని వందల సంవత్సరముల క్రింద మహారాష్ట్ర పేశ్వాల పాలనలో వున్నప్పుడు ఒకసారి మహంతులు, దిగంబర సాధువుల మధ్య ఎవరు ముందు స్నానం చేయాలి అన్న సమస్యపై పెద్ద తొక్కిడియై దాదాపు మూడు వందల సాధువులు మహంతులు మృతిచెందినారు.

అప్పుడు పేష్వా ప్రభుత్వం త్ర్యంబకేశ్వరములోని కుశావర్తంలో దిగంబర సన్న్యాసులు, నాశిక్‌లోని రామకుండములో మహంతులు స్నానం చేయాలని ఆదేశించారు. దీనితో జతపరిచిన చిత్రంలో నాశికలోని రామకుండంలో గత పుష్కర ముహూర్తంలో ఏమి జరిగిందో ఎంత అద్భుతంగా వుందో చూడండి. మనము ప్రతి పుష్కరంలో త్ర్యంబకం, నాశిక వెళ్లలేకపోయినా మనకు దగ్గర వున్న తీరం వెళ్లి అదే దివ్యత్వము ఆనందము పొందవచ్చును.

# 9. గోదావరి ప్రదక్షిణా విధానము

## (స్కందపురాణము - అష్టాదశోధ్యాయము)

1. **శ్రీ స్కంద ఉవాచః**

త్రిపురాంతక! విశ్వాత్మన్! రహస్యం శ్రావితం త్వయా
తథాతృప్తిం నగచ్ఛామి హితం కథయ తత్త్వతః

**శ్రీ స్కందుడిట్లనెను**

ఓ త్రిపురాంతకా! విశ్వాత్మా! నాకు ఇపుడు రహస్యమును వినిపించితివి. అయినను నాకు తృప్తి కలుగుటలేదు. ఇంకను హితమైనదానిని బోధించుము.

2. **శ్రీ శివ ఉవాచః**

ఇత్థం యాత్రా విధిం కృత్వా తదంతేతు ప్రదక్షిణాం
కృత్వాఫలమవాప్నోతి శ్రుత్యుక్తం నాత్ర సంశయః

**శ్రీ శివుడిట్లనెను**

గోదావరి యాత్ర విధి పూర్తి చేసుకొని తరువాత గౌతమీ గంగానదికి ప్రదక్షిణమును చేసినచో వేదోక్తమగు ఫలము లభించును. ఇందు ఏమాత్రము సంశయములేదు.

3. **శ్రీ స్కంద ఉవాచః**

కథం సా క్రియతే తాత గంగాయాస్తు ప్రదక్షిణా
సముద్రాంతా మహాదేవ! బ్రూహిమే వాంఛితం ప్రద.

**శ్రీ స్కందుడిట్లనెను**

నాయనా! మహాదేవ! సముద్రాంతమైన గౌతమీ గంగా ప్రదక్షిణ ఎట్లు చేయదగును. కోరికలుతీర్చు నీవు దానిని బోధించుము.

4. **శ్రీ శివ ఉవాచః**

సేనాని! శ్రుణుమే వాక్యం యస్య శక్తిర్మహత్తరా
తేనసాధ్యా సముద్రాంత గోదావరి ప్రదక్షిణా

**శ్రీ శివుడిట్లనెను**

ఓ సేనానీ! ఇక మహత్తరశక్తి గల వాక్యములను వినుము. దానివలన సముద్రము వరకు గోదావరినది ప్రదక్షిణము సాధ్యము కాగలదు.

5. మూలస్థానం సమారభ్య మూలస్థానే సమాపయేత్
యద్వాయతః సమారబ్ధ తత్రైవ తు సమాపనమ్.

మూలస్థానమున సమారంభము చేసి మూలస్థానముననే సమాప్తము చేయవలయును. లేదా ఎచట నుండి ప్రారంభము యగునో అచటనే సమాప్తి చేయవలయును.

6. తస్యాః ప్రకారం వక్ష్యామి శృణు షణ్ముఖ! సాదరమ్
ప్రత్యహం ప్రాతరుత్థాయ స్నానం కృత్వా తదంభసా.

ఆ ప్రదక్షిణ ప్రకారము చెపుచున్నాను. ఓ షణ్ముఖాః ఆదరముతో పాటు బాగుగా వినుము. ప్రతి దినము ఉదయముననే లేచి పవిత్ర గోదావరి జలములతో స్నానము చేసి

7. సమాప్యా వశ్యకంచైవ సవ్యతో మార్గమాచరేత్
మధ్యాహ్నేతు సముత్తీర్య కృత్వా మధ్యాహ్నికీం క్రియాం.

నిత్య కర్మములు పూర్తిచేసుకొని సవ్యముగ (గోదావరి కుడివైపు వుండగా) మార్గము ననుసరించి వెడలుచుండవలెను. మధ్యాహ్నమున మధ్యాహ్న క్రియలు పూరిచేసుకోవలెను.

8. సాయంసంధ్యా తత్రైవ నియతాత్మా చరేత్సదా
మార్గే కస్యాపినగ్రాహ్యం తృణకాష్టాదికం బుధైః.

అటులనే సాయంసంధ్యా క్రియలను నియతాత్ముడై చేయుచుండవలయును. మార్గములో బుద్ధిమంతుడైనవాడు ఎవరి నుండియు పూచిక పుడక గూడ గ్రహించరాదు.

9. ప్రత్యహం పూజయేద్దేవీం తత్కథా శ్రవణం తథా
ఏవం పుత్ర! ప్రకుర్యంతి ఫలం తేసాం నశక్యతే.

ఓ కుమారా! ప్రతి దినము గోదావరి దేవిని పూజించవలెను. ఆదేవి కథలను శ్రవణము చేయవలయును. అట్లు చేసినపుడు కలుగు ఫలము అనంతము. దాని గూర్చి చెప్పశక్యము కాదు.

10. వక్తు మయా తతోన్యేన బ్రహ్మణా ఫణినాపిచా
అతః సాధుర్లభా లోకే పూర్వపుణ్యేన లభ్యతే.

నాకే కాదు. బ్రహ్మదేవునికి, ఆదిశేషునికి కూడ శక్యముకాదు. శ్రీ గోదావరి ప్రదక్షిణము దుర్లభము. అది పూర్వపుణ్యము వలననే లభించును.

11. ప్రీత్యర్థం తే వదిష్యామి భక్తితః శృణుసాదరం
మధ్యమా నాభి పర్యంతం ఉత్తమా సాగరావధిః.
కనిష్ఠా కాశ్యపీం యావత్ ఏవం సా త్రివిధామతా.

నీ ప్రీత్యర్థము చెపుచున్నాను. ఆదరముతో భక్తితో వినుము. సాగరపర్యంత ప్రదక్షిణము ఉత్తమము. నాభిపర్యంత ప్రదక్షిణము మధ్యమము. కాశ్యపీ పర్యంత ప్రదక్షిణము కనిష్ఠము. అట్లు ప్రదక్షిణములు మూడు విధములని మహాత్ముల మతము.

**మూడు విధముల ప్రదక్షిణము ఈ క్రింది విధంగా వుంటాయి :**

(1) త్ర్యంబకము నుండి కాశ్యపీ నదిని దాటి గంగాసాగర్ డ్యామ్ వరకు వెళ్లి గంగాసాగర్ దిగువ గోదావరి వంతెన దాటి మరల త్ర్యంబకేశ్వరముకు వచ్చుట కనిష్ఠ ప్రదక్షిణము.

(2) త్ర్యంబకము నుండి గంగాసాగర్–పంచవటి–పైఠణ్–నాందేడ్–బాసర–కాళేశ్వరము వరకు వెళ్లి కాళేశ్వరములో పడవలో ప్రాణహిత–గోదావరి సంగమము తరువాత గోదావరిని పడవలో తరించి కాళేశ్వర–ముక్తేశ్వర దర్శనము చేసి కాళేశ్వరము–మంథని–గుంజపడుగు–సుందిళ్ల–ధర్మపురి–నాందేడ్–గంగాఖేడ్–నెవాసా–శిరిడి–నాసిక్–త్ర్యంబకేశ్వరము వరకు మరలి వచ్చుట నాభిపర్యంత ప్రదక్షిణము.

(3) త్ర్యంబకేశ్వరము నుండి ఉత్తరతటమున వివిధ తీర్థముల దర్శించి యానాములో సముద్రతీరము చేరి లాంచిలో సముద్రములో గోదావరి ముఖము చుట్టు పయనించి అంతర్వేది దాటి నరసాపురము చేరి దక్షిణ తీరమున గల వివిధ తీర్థముల దర్శించి త్ర్యంబకేశ్వరమునకు మరల చేరుట ఉత్తమ ప్రదక్షణిము.

భగవదనుగ్రహము వలన, గౌతమీ గంగా గోదావరి మాత కృపవలన, పెద్దల గురువుల ఆశీస్సు వలన బహుశః పూర్వము చేసిన కొన్ని సద్కార్యముల వలన అది 8-02-2008 నుండి 25-02-2008 వరకు సాధ్యము, సంపన్నము, సాక్షాత్కారము, సంతోషభరితము సుజన గారికి, నాకు, హస్ముఖ్ ఉపాధ్యాయ, రాథోడ్, లాల్‌జీ గారలకు అయినది. మీకు కూడా కాగలదు.

"ఉద్యమేణ సిద్ధ్యంతి కార్యాణి సమనోధృఢైః"

ధృడమైన మనస్సుతో చేసిన ఉద్యమము వలన కార్యములు సిద్ధి యగును.

# 10. గోదావరి ప్రదక్షిణా యాత్రకు ఉపయుక్తమగు నియమములు

కారులో (జీపు వంటిది, సుమో లేక ఇన్నోవా వంటివి) కాని, బస్సులో కాని, 18 రోజులలో గోదావరి ప్రదక్షిణము పూర్తి చేయుటకు కొన్ని నియమములు, సూచనలు ఈక్రింద తెలుపబడినవి.

1. త్ర్యంబకేశ్వరము నుండి గోదావరి ఉత్తర తీరమున గోదావరిని కుడిప్రక్కకు వుంచి, సవ్యముగా, సముద్రము వరకు, సముద్రము గుండా గోదావరి ముఖమును కుడి ప్రక్కకు వుంచి, యానాం నుండి నరసాపురము వరకు నరసాపురము నుండి గోదావరి దక్షిణ తీరమున గోదావరిని కుడిప్రక్కకు వుంచి, సవ్యముగా, త్ర్యంబకము వరకు, ఎక్కడ కూడా గోదావరి గంగను దాటివేయకుండా యాత్ర చేయుట ప్రదక్షిణము.

2. ఇదేకాకుండా గోదావరి తీరమున ఏస్థానము నుండియైనను వెడలి గోదావరిని కుడిప్రక్కకు వుంచి చుట్టు తిరిగి వచ్చి మరల ఆదే ప్రదేశమునకు వచ్చుట కూడా ప్రదక్షిణము. ఉత్తరతీరమునుండి ఏస్థలము నుండి ప్రారంభించినామో యానాం వరకు వెళ్లి సముద్రమును తరించి దక్షణ తీరము ననుసరించి త్ర్యంబకము చేరి త్ర్యంబకములో గోదావరిని దాటకుండా చుట్టు తిరిగి ఉత్తరతీరము ననుసరించి ప్రారంభించిన చోటుకు చేరవలయును. దక్షిణ తీరమున ప్రారంభము చేసినచో మొదలు సవ్యముగా త్ర్యంబకము చేరి, పైన చెప్పినట్లు ఉత్తర తీరము చేరి ఉత్తర తీరము వెంట సవ్యముగా ప్రయాణము చేసి సముద్రమును తరించి దక్షిణ తీర ప్రకారము ప్రారంభించిన స్థానమునకు తిరిగి రావలయును.

3. పరిక్రమా (ప్రదక్షిణా) యాత్రకు సిద్ధముగా ఒక కమండలము (కంచు మరచెంబు) మరియు ఒక కణుపులు లేని 5 అడుగుల కర్ర (పైన గుండ్రము క్రింద సమానము) అవసరము.

4. చర్మపు చెప్పులు, బూట్లు పనికిరావు. కాన్వాస్ పాదరక్షలు ఉపయోగకరము. నది దగ్గర పాదరక్షలు లేకుండా నడవాలి.

5. పురుషులు యాత్ర మొదటిరోజు గోదావరి తీరము చేరినంతనే నదీ స్నానం చేసి, భగవద్దర్శనము (శివదర్శనము శ్రేష్ఠము) చేసి ముండనము చేయించుకోవటము శ్రేయస్కరము. శిఖయుంచుకోవలెను. ముండనము తరువాత మరల స్నానము చేసి దైవదర్శనము చేసి సంకల్పము చేసి మరల యాత్ర చేయాలి.

6. యాత్ర సమయములో పురుషులు ఏ రోజు కూడా క్షవరము కాని, గడ్డము తీసుకోవటము కాని చేయుట అవసరము లేదు.

7. కారు కాని బస్సులో కాని ఎక్కక ముందు కనీసం 21 అడుగులు నడుచుకుంటూ వెళ్లాలి.

8. వీలైనంత వరకు తీరములలోనే నిద్రించాలి.

9. ఇది ఒక తపస్య. రోజుకు ఒకేసారి భోజనము ప్రసాదంగా స్వీకరించాలి. ప్రయాణం అయిన తరువాత సాయంత్రం భోజనం చేయటము మేలు. మిగతా సమయములలో (ప్రొద్దున, మధ్యాహ్నం) పండ్లు, ఫలములు, ఉపవాస ఫలహారము చేయవచ్చును. మితభోజనం పాటించాలి.

10. మత్తుపదార్థములు నిషేధము. మత్తు ద్రవపదార్థములు, సిగరెట్లు, బీడీలు, పొగాకు వదలివేయుట అవసరము. టీ, కాఫీలు కూడా వదిలివేస్తే చాలా మేలు. అలాకానిచో రోజుకు రెండుసార్లు అరగ్లాసు టీ గాని, కాఫీ కాని తీసుకోవచ్చును.

11. ఇది ప్రదక్షిణము. దేవాలయంలో ప్రదక్షిణము చేస్తున్నప్పుడు, ఏవిధంగా భక్తిగా, అనవసరమైన మాటలు లేకుండా వుంటామో అలాగే వుండాలి. భగవద్ధ్యానము, కీర్తనము, భజనలు చాలా శుభము. కథా ప్రవచనము, శ్రవణములు ఉపయోగకరము. సద్భాషణ, సద్భావము చాలా మేలు. దెబ్బలాటలు, కోపప్రదర్శన, బిగ్గరగా అరవటము వదలివేయాలి.

12. యాత్రలో ఎవరు కనిపించినా సద్భావంలో సత్కరించాలి.

13. వీలైనంత (ఎంత ఇచ్చారు అనేది ముఖ్యం కాదు, ఎలా ఇచ్చారు అనేది ముఖ్యం) దానం చేసుకోవటం అవసరము. ప్రతి రోజు ఒకసారైనా దానం చేయాలి.

14. సమిష్ఠి ప్రయాణంలో ఒకరికొకరు సహాయ్యం చేసుకోవాలి.

15. తీర్థ యాత్రలలో అనుకోకుండా మహాత్ముల దర్శనం అవుతుంది. వారిని గమనించి చూసి, విని వారి నుండి నేర్చుకోవాలి.

16. ఒకటి తరువాత ఒకటి ఉపనదులు వస్తూ వుంటాయి. వాటిని దాటినపుడు "గోదావరీ మాతాకీ జై!" (జై గంగే! జై గోదే!) అని ప్రార్థించాలి.

17. ప్రతి రోజు యాత్ర ప్రారంభంలో, మధ్యలో మరియు చివరన "హర్ హర్ గంగే! హర్ హర్ గోదే!" అని నినాదం చేయాలి.

18. ప్రతి ఉపనదిని ఒకేసారి దాటాలి. వీలైనంతవరకు మరల దాటరాదు. కాని రోడ్డు పరిస్థితి వలన అట్లు దాటవలసి వచ్చినపుడు, అదేకాకుండా అనుకోకుండా ఏదైనా పొరపాటు అయినచో "హర్ హర్ గంగే!" "హర్ హర్ గోదే!" అని అనాలి.

19. గోదావరి ఇసుకలో కాని, గోదావరి వైపు ముఖము చేసి కాని ఏవిధమైన శుద్ధి క్రియ చేయరాదు.

20. మరచెంబులోని తీర్థమే కాకుండా ఒక సీసాలో వేరుగా గోదావరి జలమును ఎప్పుడూ మన వెంట వుంచుకోవాలి.

21. వీలైనంతవరకు ప్రతి రోజు గోదావరి స్నానము రెండుసార్లు కాని, కనీసం ఒకసారి కాని చేయాలి. రోజుకు మూడుసార్లు మార్జనం చేసుకోవాలి. ఇది గోదావరి నుండియే కాని, లేక మనవద్ద వున్న గోదావరి జలంతో కాని చేయవచ్చును. నీరు శుద్ధముగా లేకున్న స్థలములలో, గోదావరిలో నీరు లేని స్థలములలో, బసలో స్నానము చేసినపుడు బకెట్టులోని నీటిలో గోదావరి జలము కొంత కలుపుకోవాలి.

22. కనీసం ఉదయం సాయంత్రం రెండుసార్లు సంధ్యావందనం, దైవ ప్రార్థన చేయాలి. ధ్యానం, భజన, నామజపం, సత్కథాశ్రవణం వీలైనపుడల్లా చేయాలి.

23. హోటలులో భోజనం, కాఫీ వదలివేయాలి. స్వంత వంట, సజ్జనులైన ద్విజుల గృహములలో భోజనము శ్రేయస్కరము. ఎన్నియో

దేవాలయములలో ప్రసాదముగా పులిహోర, లడ్డూలు మొదలైనవి లభిస్తాయి. అవి తీసుకొనవచ్చును (రోజుకు ఒకసారి మాత్రమే).

24. ప్రతి తీర్థములో మరచెంబులోని తీర్థము కొన్ని చుక్కలు గోదావరికి సమర్పించి మరల గోదావరినుంచి తీర్థం గ్రహించి మరచెంబులోకి తీసుకోవాలి. ఆవిధంగా మరచెంబు సర్వతీర్థ కమండలము అవుతుంది. సముద్రంలో కూడా అలాగే చేయాలి. ముఖ్యంగా త్ర్యంబకంలోని కుశావర్త తీర్థం, ద్రాక్షారామంలోని సప్తగోదావరి తీర్థం గ్రహించాలి, సమర్పించాలి. మరచెంబులోని తీర్థాన్ని త్ర్యంబకేశ్వరములో అభిషేక జలములతో మరియు ద్రాక్షారామ భీమేశ్వర అభిషేక జలములతో కలుపవలయును. తీర్థములలోని శివాలయములలో కూడా అలాగే చేయాలి.

25. తీర్థయాత్ర ముగిసిన స్థానంలో 7 గురు దంపతులకు సప్తర్షి సమారాధనగా సత్కారము, భోజనం సమర్పించాలి.

26. తరువాత స్వగ్రామంలో ఉచితరీతిగా సమారాధన చేయాలి.

27. యాత్రా దీక్షలో సత్యమే పలుకవలయును. అసత్యములు పలుకరాదు. ఇది సత్యవ్రతము.

28. ఒక అంగవస్త్రము భుజము పైన వేసుకోవాలి.

29. సమిష్ఠి ప్రయాణంలో గ్రూపు నుండి వేరుకాకుండా వుండాలి.

30. సమిష్ఠిగా యాత్ర చేస్తున్నప్పుడు కనీసం ముగ్గురు నిర్వాహకులు వుండటం అవసరం. ప్రతిరోజు ఉదయం ఈరోజు ప్రయాణం ఏమిటి, ఎక్కడికి వెళుతున్నాము, ఏమి చూస్తున్నాము మొదలైనవి అందరికీ మొదట్లోనే తెలుపాలి.

31. ఎవరిని నొప్పించకుండా, స్వయము నొవ్వకుండా వుండటమే సంతోషము. సంతోషికెప్పుడు జరుగు సుఖము.

32. నిర్వాహకులు అందరినీ సవరించుకుంటూ అందరూ అన్యోన్య ప్రేమతో, సద్భావంతో వుండాలి. అందరి అవసరాలు తీర్చిన తరువాత నిర్వాహకులు తమ అవసరాలు తీర్చుకోవాలి.

33. "సర్వేభవంతు సుఖినః సర్వేసంతు విరామయాః
సర్వేభద్రాణి పశ్యంతు, మాకశ్చిద్ దుఃఖబాగ్ భవేద్"

అందరును సుఖముండెదరు గాక

అందరును ఆరోగ్యముగ నుండెదరు గాక
అందరును మంచి చూసెదరు గాక
ఎవరికి దుఃఖము కల్గకుండు గాక.

## గోదావరి ప్రదక్షిణకు ఉపయుక్తమగు సూచనలు

1. ఎక్కువ సామాను వెంట వుంచుకోవలదు. అవసరమైన సామాగ్రి వుంచుకోవాలి. ప్రతి ఒక్కరు ఒక మరచెంబు, ఒక వాటర్ బాటిల్, ఒక శాలువా (కంబళి), ఒక జంపుకానా (చెద్దరు) వుంచుకోవాలి. ఒక పెట్టెలో కనీసం 4 దోవతులు, 4 పంచలు, 4 చొక్కాలు, (నెహ్రూ శర్టులు, అరచొక్కాలు) వుంచుకోవాలి. తెల్ల వస్త్రములు మేలు. పాలపొడి డబ్బాలు వెంట వుంచుకోవాలి. టార్చిలైట్లు, అగ్గిపెట్టెలు వుండాలి.

2. డైరీ, పెన్ను వెంటవుంచుకోవాలి. యాత్ర ముఖ్య విషయములు నోటు చేసుకోవాలి. యాత్రకొరకై మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీగఢ్ ఛిత్రపటములు (Maps) మరియు అట్లాసులు వెంట తీసుకొని పోవలయును.

3. కెమెరా (ఎలక్ట్రానిక్) వుండాలి. ఇది ఈ జీవితంలో ఒకసారి అయ్యే అనుభవం. జ్ఞాపకార్థం ఫోటోలు అవసరం.

4. ముఖ్యమైన మందులు (తలనొప్పి, వాంతులు, విరోచనములు, కడుపునొప్పి, అజీర్తి, పడిశము మొదలైన వాటికి కావలసిన మందులు, దెబ్బల మందులు అయోడిన్, అయింటుమెంటులు అవసరము.) గ్లూకోసు వెంటవుంచుకోవాలి (ఎలక్ట్రాల్).

5. పండ్లు అందరికి సరిపడేటట్లు వుండాలి. అరటిపండ్లు చాలా మేలు. పశ్చిమ, తూర్పు గోదావరిలోని చక్కర కేళీలు, కర్పూరములు చాలా శ్రేష్ఠము. తలపైన క్యాపు (కుళ్లా) అవసరము. నారింజ రంగు చాలా మంచిది.

6. కారు, బస్సు లైసెన్సు పేపర్లు, టూల్సు సరిచూసుకోవాలి.

7. ప్రతిరోజు మైలేజీ లెక్కవేసుకోవాలి.

8. రోజుకు కనీసం 15 నిమిషాలు అందరూ మౌనంగా ధ్యానం చేయాలి. ప్రయాణంలో వున్నపుడు కూడా ఇది చేయవచ్చును.

9. బండిలో టేపురికార్డరు వుండటం మంచిది. భక్తి సంగీతం, భజనలు మేలు. రోజుకు కొంత సమయం భజన కీర్తన ప్రయాణ సమయంలో చేయాలి.

10. యాత్రలో కళ్లు, చెవులు తెరుచుకొని వుండటం మేలు. అద్భుత దృశ్యములు దర్శనములు కనిపిస్తాయి. మంచి మాటలు వినిపిస్తాయి.

11. 10 రూపాయల చిల్లరనోట్లు, 5 రూపాయల నాణెములు, 1 రూపాయి, 2 రూపాయిల నాణెములు వుంచుకోవాలి. ఎవరు అడిగినా కనీసం ఒక రూపాయి ఇవ్వటం మంచిది.

12. రోజూ ఖర్చు లెక్క చూసుకోవాలి.

13. అడవి ప్రదేశములలో, కొండ ప్రదేశములలో రోడ్డు విడచి ఎక్కువలోనికి పోగూడదు.

14. కొత్తవారు వచ్చి ఏమి చెప్పినా నిర్వాహకులను సంప్రదించవలెను.

15. యాత్రా స్థలములలో పలువిధాల డబ్బు లాగటానికి ప్రయత్నం చేసేవారుంటారు. మనము లాగబడవద్దు కాని దానం చేయాలి. లాగించుకోవలదు.

16. కారుపైన, బస్సుపైన "(ఫలానా గ్రామం) భక్తజన గోదావరీ పరిక్రమా యాత్ర" అని తెలుగులో, హిందీలో, ఇంగ్లీషులో వ్రాసి (Banners) కనిపించేటట్లు వుంచాలి. దీనివలన ఎంతో సహాకారం లభిస్తుంది.

17. రోజూ డైరీ రాసుకొంటే మంచిది.

18. తీర్థయాత్ర ఎన్ని రోజులలో చేసినా మంచిదే ఐనా 18 రోజులలో చేయటం శ్రేయస్కరం. ఇది సాధ్యమే. అనుభవపూర్వకంగా తెలిసినది.

19. ప్రదక్షిణ జూన్ నుండి సెప్టెంబరు వరకు చేయటం అనుకూలం కాదు. అక్టోబర్ నుండి మే వరకు అనుకూలము. కాని ఏప్రిల్, మే నెలలలో నీళ్లు నదిలో వుండకపోవచ్చు. అదేకాక చాలా వేడిగా వుంటుందికద. కనుక అక్టోబర్ నుంచి మార్చి వరకు లేక ఏప్రిల్ 15 వరకు మేలు.

20. ఏ సమయమైనా మంచిదే కాని ఉత్తరాయణం మేలు. ఏ రోజైనా మంచిదేకాని ముహూర్తం చూసుకొంటే మేలు.

# 11. గోదావరి ప్రదక్షిణము - స్వానుభూతి

అనిర్వచనీయమైన, అద్భుతయాత్ర 18 రోజులలో అష్టాదశ పర్వయాత్రగా సంపన్నం ఐనది. సుజనగారు, నేను, హస్‌ముఖ ఉపాధ్యాయ, మనోహర్ సింగ్ రాథోడ్, లాలిజీయాదవ్ ప్రియమైన దీపేశ్ శ్రాఫ్ సౌజన్యంతో అందించిన ఇన్నోవా బండిలో 4600 కి.మి. దూరము ప్రయాణించినాము. మార్గములో గోదావరి నది, ఉపనదులు, అరణ్యములు, కొండలు, పర్వతములు, వృక్షములు, సరోవరములు, పశువులు, పక్షులు, వన్య జంతువులు, సూర్యోదయములు, చంద్రోదయములు, సూర్యాస్తమయములు, చంద్రాస్తమయములు, మందిరములు, దేవతలు, పండితులు, జ్ఞానులు, సంతులు, మునులు, ఆచార్యులు, పడవలవారు, బండ్లవారు, జాత్రలవారు, ఆదివాసులు దర్శనమిచ్చి తమ చైతన్యాన్ని మాపై కురిపించారు. ఎన్నియో అనుభూతులు, సాక్షాత్కారములు అయినవి.

త్ర్యంబకములో జ్యోతిర్లింగ దేవాలయ ట్రస్టు అధ్యక్షుడు శ్రీ యాదవరావు తుంగార్‌తో సంభాషణ, పంచవటిలో శ్రీ గంగా గోదావరి పంచకోటి పురోహిత సంఘము వారి పండితుని ఉపదేశం, గంగాసాగర్‌లో నాథ్‌సాగర్‌లో శ్రీరాంసాగర్‌లో గోదావరీ నదిపైన నిర్మించబడిన సరోవరముల దర్శనము, ఆదిలాబాద్ జిల్లాలోని దట్టమైన అరణ్యము, ధర్మపురి వారి ప్రేమాభిమానము, మంథెని వారి ఆప్యాయత, చెన్నూరులో వేదం నరహరి శాస్త్రి గారి యోగసిద్ధి, ఉత్తరవాహిని అర్జున గుట్టలో ప్రాణహిత దర్శనము, గడ్‌చిరోలి, ఛత్తీషఘడ్‌లోని దండకారణ్యము, భద్రాచలములో పిరమిడ్ ధ్యానకేంద్ర దర్శనము, రాజమండ్రిలో శ్రీ సర్ ఆర్థర్ కాటన్ మ్యూజియము, యానాము నుండి "సింహాద్రి వెంకన్న" అనే లాంచిలో అద్భుతయానము, అంతర్వేదిలో గోదావరి సముద్ర సంగమము, కొవ్వూరులో గోష్పదక్షేత్రదర్శనము, తిమ్మరాజు పాలెములో అద్భుతమైన సత్యమ్మ మహాదేవి దర్శనము, పట్టిసము యొక్క అందము, కాళేశ్వరములో గోదావరి మహిమ మరియు కాలినడకన గోదావరి ప్రదక్షిణము చేస్తూ కనిపించిన శ్రీ మౌనీబాబా ప్రేమ్‌దాస్‌జీ మహరాజ్ మరి ఆయన శిశ్య సంఘముతో కలువటం, గోదావరి - మానేరు సంగమస్థాన దర్శనము, కాళేశ్వరం ముక్తేశ్వర రహస్య జ్ఞానము, మంత్రపురి దగ్గర లక్ష్మీమడుగు మరియు రుద్ర పాదముల సాక్షాత్కారము, మంథెనలో గంగాతీరనివాసము, ధర్మపురిలో హరి-హరసేవ, శ్రీరాంసాగర్‌లో అవధానుల మహాదేవ్ - లత దంపతులు దత్తవాత్సల్య నిలయములో చేస్తున్న అమోఘసేవ, గంగాఖేడ్‌లో గోదావరి తీరంలో గోదావరి మాత మరియు ఇసుక

వెంకట్వేరుల దర్శనము, నాశికలో గోదావరి జలపాత సౌందర్యానందము, శ్రీనివార్ దంపతుల గురుభక్తి జ్ఞానాసక్తి మరియు ఎన్నియో అమందానుభూతులు అయినవి.

ఈ యాత్రలో అంతయు మంచియే జరిగినది. అందరూ సజ్జనులే కనిపించినారు. దౌర్జన్యం, నకారత్మక స్వభావములు, యాత్రలలో ఎదురయ్యే దొంగతనము, మోసగించటం, డబ్బు లాగటం లాంటివి ఏ మాత్రం జరుగలేదు. ఈ ప్రపంచంలో ఈ కాలంలో గూడా ఎంతయో సౌజన్యం, సౌహార్ద్రము, ప్రేమ, భక్తి, సేవ, విశ్వాసములు వున్నాయో గ్రామములలో, నగరములలో, అరణ్యములలో, సముద్రములలో కన్నులారా చూసినాము. మానవత్వం దివ్యత్వము వైపు సాగుతున్నదని గోదావరి మాత సందేశము.

ఈ గోదావరి ప్రదక్షిణములో మాకు ఈ కాలంలోని మహాత్ములు మహానుభావులు ఐన సప్తఋషుల దర్శనము అయినది. చెన్నూరులో వేదంనరహరిశాస్త్రి గారు, భద్రాచలములో శ్రీ సీతారామానుజాచార్యుల వారు, రాజమండ్రిలో శ్రీ శలాకరఘునాధశర్మ గారు, శ్రీ ఈమనిశేశాద్రి శర్మ గారు, డా॥ ప్రభల సుబ్రహ్మణ్య శర్మ గారు, కొవ్వూరులో శ్రీ నోరిభోగీశ్వరశర్మ గారు (అరుంధతీస్వరూపురాలైన శ్రీమతి గారితో సహా) మరియు కాళేశ్వరములో కలిసిన శ్రీ ప్రేమ్‌దాస్‌జీ మహారాజ్ మౌనిబాబా గారలే ఈ సప్తఋషులు.

వేదము శాస్త్రుల వారి యోగనిష్ఠ, శ్రీ సీతారామానుజచార్యుల వారి రామభక్తి మరియు జ్ఞానోత్సాహము, శ్రీ శలాకరఘునాథశర్మగారి భారత సంస్కృతీ విజ్ఞానము, శ్రీ ఈమని శేశాద్రిశర్మ గారి పరమసాత్విక సౌమ్యత, శ్రీ డా॥ ప్రభల సుబ్రహ్మణ్యశర్మగారి సాహిత్యజ్ఞానము వాస్తుశాస్త్ర ప్రావీణ్యము మరియు ఉదాత్త స్వభావము, శ్రీ నోరిభోగీశ్వరశర్మ గారి వైదికనిష్ఠ దేవీభక్తి, శ్రీమతి భోగీశ్వరశర్మ గారి సేవాతత్పరత, శ్రీ ప్రేమ్‌దాస్‌జీ మహరాజ్ మౌనీబాబా వారి గుణాతీత వ్యక్తిత్వము సుజన గారిని, నన్ను ముగ్ధులను చేశాయి. తీర్థములలో మహాత్ముల దర్శనము అవుతున్నదన్న నానుడి అక్షరాల నిజముయైనది.

గోదావరి కుండలినీ స్వరూపము, గోదావరి తీరములలో సద్గురువులు ప్రకాశించే విధము, వేదము శాస్త్రుల వారి యోగ మహిమ, సప్త చక్ర గోదావరి ప్రదక్షిణా విధానముల దర్శనము ఈ యాత్రలోని అద్భుత అనుభవములు. ఇది నదీ ప్రదక్షిణమే కాక ఆత్మ ప్రదక్షిణము, బ్రహ్మ ప్రదక్షిణము అనటము యథార్థము.

మీరు కనీసం ఒక చక్ర కేంద్ర ప్రదక్షిణమైన చేసి గోదావరి మాత యొక్క స్వరూపానందము చెందగలరని భావిస్తూ స్వాగతము.




అద్భుతమైన పేశ్వా కాలమునాటి హేమాడ్‌పంథీ విధానములో నిర్మించబడిన శ్రీ త్ర్యంబకేశ్వర మందిరము



గంగాద్వారములో గోదావరిమాత



కాశ్యపీ నది



పంచవటి




పంచవటి లక్ష్మణ్‌జీ మందిర్




పంచవటి - శూర్పణఖా నాసికా ఖండనము



నాశిక్‌లో గోదావరి




పైఠణ్‌లో గోదావరిపైన నాథసాగరము డ్యామ్



పైఠణ్‌లో గోదావరి



బాసరలో నదీ ప్రార్థన



నిర్మల్ దగ్గర సోన్ వంతెన



నిర్మల్ దగ్గర కూరల గంపతో చిరునవ్వు




సొన్న (సోన్) లో 107 సం॥ల వృద్ధమాత



వేలాల గుట్ట దగ్గర మంథని వారి స్వాగతము



వేలాల మల్లయ్యస్వామి దర్శనము



పవునూర్‌లో మంథని వారి సత్సంగము



పవునూర్‌లో వేణుగోపాలస్వామి



చెన్నూర్‌లో ఉత్తరవాహినీ గోదావరి స్నానము చేస్తున్నపుడు పరమయోగి
వేదం నరహరిశాస్త్రి గారు మరియు పురోహితవరులు శ్రీరాంభట్ల శంకరశర్మ గారు



అర్జున గుట్ట దగ్గర సిరివెంచ వెళ్లటానికి ప్రాణహితలో పడవ సౌకర్యము



జగదల్‌పూర్ దగ్గర ఇంద్రావతి



చత్తీస్‌ఘడ్‌లో మెట్ల జలపాతము



భద్రాచలంలో రామభక్తి సామ్రాజ్యంలో తన్మయులైన గౌరవనీయులు
శ్రీ సీతారామానుజచార్యుల వారు



భద్రాచలంలో పిరమిడ్ ధ్యానకేంద్రము



భద్రాచలంలో గోదావరి తీర్థము




మారేడ్‌మిల్లిలో అద్భుతమైన వన పర్వత సౌందర్యము




రాజమండ్రిలో గోదావరి స్నానము



రాజమండ్రిలో పరమాత్మీయులు భారత విజ్ఞాన ఖని శ్రీ శలాక రఘునాథశర్మ గారు మరియు వారి సతీమణి రాజేశ్వరి గారు



రాజమండ్రిలో సౌజన్య భావము ఇచ్చిన శ్రీ ఈమనిశేషాద్రిశర్మ దంపతులు



ధవళేశ్వరము ఆనకట్ట నిర్మించిన ద్రష్ట మహర్షి సర్‌ఆర్థర్ కాటన్



రాజమండ్రిలో గోదావరిపైన ధవళేశ్వరం ఆనకట్ట తరువాత కోనసీమ ప్రారంభము



ద్రాక్షరామ భీమేశ్వర ఆలయ ద్వారము - మందిరము



ద్రాక్షారామములో సప్తగోదావరి తటాకము



కోటిఫలిలో సాయంసంధ్య చేస్తున్న తెలుగు కవితా విజ్ఞాని మరియు వాస్తుశాస్త్ర నిపుణులు డా॥ ప్రభల సుబ్రహ్మణ్యశర్మ గారు.



సోమేశ్వరం దగ్గర సముద్రంలో కలియపోయే గౌతమీ పాయ




సముద్రాన్ని దాటిస్తున్న పడవ సింహాద్రి వెంకన్న

# 12. అష్టాదశపర్వ గోదావరీ పరిక్రమా యాత్రా పథకము

(బస్సు లేక ఇన్నోవా, సుమో లాంటి బండ్లు చాల ఉపయుక్తము)

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| I. | **త్ర్యంబకేశ్వరము** గోదావరి తటము, నాశిక్ జిల్లా, మహారాష్ట్ర. | 0 | 0 | బ్రహ్మగిరి, గంగాద్వారము, కుశావర్తము, త్ర్యంబకేశ్వరము, గౌతమ మహర్షి, నివృత్తినాథ్ సమాధి. గౌతమ మహర్షి, నివృత్తినాథ్ ఇక్కడి గురువులు. |
| II. | **పంచవటి** గోదావరి తటము, నాశిక్ జిల్లా, మహారాష్ట్ర. | 71 త్ర్యంబక్ నుండి | 3.15 గం॥ | సీతా రామ లక్ష్మణుల పర్ణశాలా స్థానము, తపోవనము, మారీచవధ, శూర్పణఖ నాసికా ఖండనము, కపాలేశ్వరము కాలారాం మందిరము, గోరేరాంమందిరము, రామకుండము, లక్ష్మణకుండము, సీతా కుండము, సింహస్థ స్థానము, సమర్థ రామదాస్ తపో స్థానము (టేక్‌డీ). సమర్థరామదాస్ ఇక్కడి గురువు. |
| III. | **పైఠన్** ప్రతిష్ఠాన పురము, గోదావరి తటము, ఔరంగాబాద్ జిల్లా, మహారాష్ట్ర. (నాందేడ్ నుండి బాసర వరకు గుట్టలు) | 210 పంచవటి | 5.30 | ఏక్‌నాథ్ మహరాజ్ సమాధి స్థానము, ఏక్‌నాథ్ మహరాజ్ గృహము పూజాగృహము. 10 కి.మీ. దూరములో జ్ఞానేశ్వర జన్మస్థానము, పైఠణీ చీరలు నేయు స్థలములు, గోదావరిపై నాథ్‌సాగర్ డ్యామ్. పైఠన్ నాందేడ్ మార్గంలో షిరిడీ సాయిబాబా జన్మస్థానమనబడు పత్రి గోదావరి సమీపమున కలదు. జ్ఞానేశ్వర్ మహారాజ్, ఏక్‌నాథ్ మహారాజ్ సాయిబాబా ఇక్కడి గురువులు. నాందేడ్‌లో సిక్కు గురువు గురుగోవింద్ సింగ్ నివసించిన గురుద్వారా కలదు. గురుగోవింద్ సింగ్ ఇక్కడి గురువు. |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| IV. | **బాసర** (వ్యాసారా) గోదావరి తటము, ఆదిలాబాద్ జిల్లా. (ఆం.ప్ర.) (బాసర నుండి చెన్నూరు వరకు అరణ్యములు, శ్రీరాంసాగర్ డ్యాము కలవు) | 407 పైఠన్ నుండి | 12.10 గం॥ | సరస్వతీ మందిరము, వ్యాసమహర్షి స్థానము. తెలుగువారికి మహారాష్ట్రులకు అక్షారాభ్యాస స్థలము, విద్యాకృపాస్థానము. శ్రీ వ్యాస మహర్షి ఇక్కడి గురువు. |
| V. | **చెన్నూరు** గోదావరి తటము, ఆదిలాబాద్ జిల్లా. (ఆం.ప్ర.) | 323 బాసర నుండి | 11.50 గం॥ | చెన్నూరు గోదావరీ ఉత్తరవాహినీ క్షేత్రము. చాలా పవిత్ర స్థలము. అర్జున గుట్టలో శుద్ధ ప్రాణహితా నది దర్శనము భవానీ అగస్త్యేశ్వర శివాలయ స్థానము. గురువులు వానవామలై వరదాచార్యుల స్థానము. యోగివరులు వేదం గట్టు నరహరిశాస్త్రి, శ్రీరాంబట్ల శంకరశర్మ గార్ల స్థానము. |
| VI. | **గఢ్‌చిరోలి** వైన్‌గంగాతట ప్రాంతము, గఢ్‌చిరోలి జిల్లా, మహారాష్ట్ర. చెన్నూరు-మంచిర్యాల నుండి గఢ్‌చిరోలి త్రోవలో అరణ్యములు పర్వతములు కలవు. | 371 చెన్నూరు నుండి | 12.15 గం॥ | వైన్‌గంగా తీరములో అష్టి వద్ద మార్కండేయ మందిరము ప్రసిద్ధము. చెన్నూరు నుండి సిరివెంచ వరకు ప్రాణహితపైన మరియు ఛత్తీస్‌గఢ్‌లో ఇంద్రావతి పైన సిరివెంచ నుండి భోపాల్‌పట్నం పోవు వంతెనలు ఇంకను పూర్తికానందున గఢ్‌చిరోలి మరియు ఛత్తీస్‌ఘడ్ నుండి జగదల్‌పూర్ ద్వారా తిరిగివచ్చి అదనముగా 750 కి.మీ. ప్రయాణము చేయవలసి |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
| --- | --- | --- | --- | --- |
| | | | | వచ్చును. ఈ వంతెనలు పూర్తి అయిన తరువాత చెన్నూరు నుండి నేరుగా సిరివెంచ, భోపాల్‌పట్నం, వెంకటాపురం ద్వారా భద్రాచలం చేరవచ్చును. ఆ త్రోవలో చెన్నూరు నుండి భద్రాచలము సుమారు 200 కి.మీ మాత్రమే యగును. |
| VII. | **భద్రాచలము**<br>(గఢ్‌చిరోలి-ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రము-జగ్‌దళ్‌పూర్-కొంట-భద్రాచల మార్గము దండకారణ్య ప్రదేశము జనస్థానము. దట్టమైన అడవులు, ఎత్తైన పశ్చిమ కనుమల కొండలు కలవు. గఢ్‌చిరోలి నుండి భద్రాచలముకు సాయంత్రం 5.30 వరకు చేరిపోవాలి. ఇది ఛత్తీస్‌గఢ్ తెలంగాణా సరిహద్దు ప్రాంతము దిన ప్రయాణమునకు సంకోచము వలదు.<br>సాయంత్రము 6.00 గం॥ల | 602 గఢ్‌చిరోలి నుండి | 13.15 గం॥ | శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయము అత్యంత సుందరము గోదావరీ దర్శనమునకు యాత్రికులకు వ్యవస్థలు కలవు. భక్త రామదాసు ఇక్కడి గురువు. |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| | తరువాత ప్రయాణము ఏమాత్రము వలదు. జగదళ్‌పూర్ తరువాత తీరథ్‌గఢ్ జలపాతము చూడతగినది. కొంచెం పైనుంచి చాలా అందంగా కనిపిస్తుంది. పార్వతీ శివుల మందిరము. జగదళ్‌పూర్ దగ్గరి ఇంద్రావతి నది చాలా సౌందర్యవంతము) గోదావరి తీరము,<br>ఖమ్మం జిల్లా. (ఆం.ప్ర.) | | | |
| VIII. | **రాజమండ్రి**<br>(భద్రాచలము-చింతూర్-మారెడిమిల్లి-రాజమండ్రి మార్గము ఈ ప్రయాణాన్ని ఎంతో సులభం చేస్తుంది. మారెడిమిల్లి ప్రదేశము ఆనందకరమైన అడవులు పశ్చిమ కనుమలు కల్గి శోభాయమానంగా | 199<br>భద్రాచలం నుండి | 9.00 గం॥ | రాజమండ్రి గోదావరి తీరములో ఎన్నియో మందిరములు ఆశ్రమములు, వేదపాఠశాలలు కలవు. రాజమండ్రి మూర్తీభవించిన గోదావరి సంస్కృతీరూపం. గోదావరిమాత మందిరము, గౌతమ మహర్షి మూర్తి, గోదావరి వంతెన గోదావరి ఆనకట్ట సర్ ఆర్థర్ కాటన్ మ్యూజియం, కడియము పూలతోటలు, శ్రీ భీమేశ్వర మాణిక్యాంబా మందిరము, సప్త గోదావరీ తటాకము, కోటిఫలి సోమేశ్వర మందిరము |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| | వున్నది. శబరి నది సుందరము. గోదావరి తీరము, తూర్పుగోదావరి జిల్లా. (ఆం.ప్ర.) | | 13.15 గం॥ | ముఖ్యమైనవి. రాజమండ్రి ఆంధ్ర ఆదికవి నన్నయ్యభట్టు స్థానము. తిరుపతి వేంకటకవుల స్థానము. నన్నయ్యభట్టు, శలాక రఘునాథశర్మ, ఈమని శేశాద్రిశర్మ, డా॥ ప్రభల సుబ్రహ్మణ్యశర్మ గారలు ఇక్కడి గురువులు. రాజమంద్రి తరువాత గోదావరి సప్తగోదావరి అవుతుంది. సముద్ర ప్రదేశము దగ్గర అవుతుంది. |
| IX. | **యానాము**<br>ఇక్కడే సముద్ర ప్రయాణమునకు, గోదావరిని చుట్టివచ్చుటకు, సిద్ధము చేసుకోవాలి. (లేదా యానామ్-నరసాపూర్ మార్గము గుండా వెళ్లవచ్చును. సూచనలు చూడండి.) గోదావరి-సముద్ర తీరము, పాండిచ్చేరి రాష్ట్రము | 118 రాజమంద్రి నుండి | | యానామ్ సముద్ర తీరము. గోదావరి మొదటి పాయయైన గౌతమీ తీరము. ఇది ఫ్రెంచి కాలనీగా ఉండేది కావున ఇది పాండిచ్చేరీ రాష్ట్రములో వుంది. సప్తఋషులే ఇక్కడి గురువులు. సముద్రుని కోరికపై సప్తఋషులు గౌతమీ గంగా - గోదావరిని ఏడు పాయలుగా విడదీసినారు. (సావిత్రినగర్ దగ్గర లాంచి ప్లాటుఫారమ్ కలదు.) |
| X. | **కొవ్వూరు**<br>గోదావరి తీరము, పశ్చిమగోదావరి జిల్లా (ఆం.ప్ర.) | 195 యానాము నుండి | | గోవూరు, గోషాదక్షేత్రము, కొవ్వూరు దగ్గర తిమ్మరాజుపాలెంలో కోటసత్తెమ్మ అద్భుతమైన దేవి వెలసినది మరియు పట్టిసం లంకలో అత్యంత |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| | | | | సుందరమైన వీరభద్రేశ్వర ఆలయం వున్నది.<br>శ్రీనోరి భగీశ్వర శర్మ గారు ఇక్కడి గురువు. |
| XI. | **బూర్గంపాడు**<br>గోదావరి తీరము<br>ఖమ్మం జిల్లా. (ఆం.ప్ర.)<br>పేపర్ ఇండస్ట్రీ, బొగ్గుగనులు. | 230<br>కొవ్వూరు<br>నుండి | 7.15<br>గం॥ | గోదావరి దర్శనము. ఆవలివైపు శ్రీ సీతారామచంద్రస్వామి మందిరము.<br>భద్రాచల రామదాసు ఇక్కడి గురువు. |
| XII. | **కాళేశ్వరము**<br>గోదావరి తీరము<br>కరీంనగర్ జిల్లా. (ఆం.ప్ర.)<br>భక్తపోతన ఇక్కడి గురువు. | 239<br>బూర్గంపాడు<br>నుండి | 5.30<br>గం॥ | గోదావరి + ప్రాణహిత సంగమము. కాళేశ్వర-ముక్తేశ్వర మందిరము. ఆది ముక్తీశ్వర మందిరము. చంద్రశేఖరస్వామి మందిరము, సరస్వతీ మందిరము, సరస్వతీ మందిరము, ఉత్తరవాహినీ గోదావరి ప్రారంభ స్థలము (4 కి.మీ). |
| XIII. | **మంథని** (మంత్రపురము)<br>గోదావరి తీరము<br>కరీంనగర్ జిల్లా. (ఆం.ప్ర.) | 87<br>కాళేశ్వరము<br>నుండి | 8.00<br>గం॥ | గౌతమేశ్వరాలయము, శ్రీరామ మందిరము, విద్యాసరస్వతీ మందిరము, కోటిలింగాల ద్వీపము, వేదనిలయము, గ్రామమున దత్తాత్రేయ మహాలక్ష్మి, ఓంకారేశ్వర, బిక్షేశ్వర, సిద్ధేశ్వర మందిరములు, సాయిబాబా మందిరము, లక్ష్మీనారాయణ మందిరము, ఆంజనేయ మందిరములు. వేదములకు ఆలవాలము మూర్తీభవించిన మంత్రకూటము. |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| | | | | ముద్దు బాలంభట్టు, రంగి రామి, దేవరకొండ రామి, గొల్ల గంగులు, వజ్జల సిద్ధాంతి, ముద్దు రామక్రిష్ణయ్య గారలు ఇక్కడి గురువులు. |
| XIV. | **ధర్మపురి**<br>గోదావరి తీరము,<br>కరీంనగర్ జిల్లా (ఆం.ప్ర.) | 128<br>మంథని<br>నుండి | 6.00<br>గంll | యోగలక్ష్మీనరసింహస్వామి, రామలింగేశ్వరస్వామి, ఉగ్రలక్ష్మీ నరసింహస్వామి, వేంకటేశ్వరస్వామి, దత్తాత్రేయ మందిరములు. ఐతిహాసిక క్షేత్రము సంస్కృతభాషకు, వేదశాస్త్రములకు ఆలవాలము, వేదనిలయము. శేషప్పకవి, జనార్ధనానందస్వామి ఇక్కడి గురువులు |
| XV. | **గంగాఖేడ్**<br>గోదావరి తీరము,<br>ఫర్భనీ జిల్లా, మహారాష్ట్ర | 360<br>ధర్మపురి<br>నుండి | 10.30<br>గంll | వేంకటేశ్వర (బాలాజీ) మందిరము, పాండురంగ మందిరము శివాలయము, గంగాదేవిమూర్తి. గంగాఖేడ్ -శిరిడి మార్గములో నెవాసా, శనిశింగ్‌నాపూర్ కలవు. |
| XVI. | **శిరిడి**<br>గోదావరి సమీపము,<br>అహమ్మద్‌నగర్ జిల్లా, మహారాష్ట్ర | 359<br>గంగాఖేడ్<br>నుండి | 12.45<br>గంll | సాయిబాబా మందిరము, ద్వారకామాయి, చావడి, సాయి నివాసమైన మసీదు. దగ్గరలోనే కొపర్‌గాంవ్ కలదు. సాయిబాబా ఇక్కడి గురువు |
| XVII. | **నాశిక్**<br>గోదావరి తీరము, | 130<br>శిరిడి నుండి | 3.00<br>గంll | నాశిక్ ఒక గొప్ప తీర్థము. ఉమామహేశ్వర మందిరము, దత్తాత్రేయ మందిరము, గోదావరీతట శివ మందిరము, |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| | నాశిక్ జిల్లా, మహారాష్ట్ర. | | | యశవంత్ శివమందిరము, ద్విముఖీ హనుమాన్ మందిరము, బాలాజీ వేంకటేశ్వర, సోమేశ్వర మందిరములు ఇతర మందిరములు కలవు. స్వామి సమర్థ రామదాస్ ఇక్కడి గురువు |
| XVIII. | **త్ర్యంబకేశ్వరము**<br>గోదావరి తీరము<br>నాశిక్ జిల్లా, మహారాష్ట్ర. | 42<br>నాశిక్<br>నుండి | 2.00<br>గంll | |
| A. | త్ర్యంబకేశ్వరము నుండి త్ర్యంబకేశ్వరము | 4071 | | |
| B. | త్ర్యంబకేశ్వరము నుండి యానాము (ఉత్తర తటము) | 2301 | | |
| C. | యానాము నుండి త్ర్యంబకేశ్వరము (సముద్ర యానము + దక్షిణ తటము) | 1770 | | |
| | | | | |

# 13. అష్టాదశపర్వ గోదావరీ పరిక్రమా యాత్రా వివరములు

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| I. | **త్ర్యంబకేశ్వరము** త్ర్యంబకేశ్వరములో బస. చుట్టూ పర్వతములు. త్ర్యంబకేశ్వర మందిరము అద్భుతము. పేష్వాలు కట్టించిన మందిరము. 20 కోట్ల విలువ కల రత్నఖీచిత కిరీటము. | 0 | 0 | నాశిక వైపు నుండి వచ్చినపుడు త్ర్యంబకేశ్వర గ్రామము కన్న ముందు పెట్రోలు పంపు (ఎడమవైపు) తర్వాత గోదావరి చిన్న నదిగా కనిపించును. కేవలము దర్శనము చేసుకొని గోదావరిని దాటకుండా పెట్రోలు పంపు వైపు తిరిగి వచ్చి పంపు కన్న మొదలువున్న బాటగుండా బండిలో వెళ్లి త్ర్యంబ్రక గ్రామములోనికి వెళ్లి విడిది చూసుకొనవలెను. తర్వాత శుచియై కుశావర్తకుండ దర్శనము, మార్జనముచేసి త్ర్యంబక దర్శనము చేసి, గంగాద్వార పర్వతమునకు వెళ్లవలయును, అవసరమున్న వారికి డోలీ (పల్లకి) వ్యవస్థ కలదు. 700 మెట్లపైన గంగా ద్వారమందిర దర్శనము. అక్కడ నుండియే బ్రహ్మగిరి శిఖరదర్శనము, గణేశదర్శనము, కోలాంబికాదేవి దర్శనము, గంగా గోదావరీదేవి దర్శనము, గౌతమీ గంగాపూజ. క్రిందకు వచ్చి కుశావర్త పరిక్రమ, కుశావర్త స్నానము, తీర్థగ్రహణము, గోదావరిని దాటకుండా త్ర్యంబక మందిర ప్రదక్షిణము, మందిర ప్రవేశము, అభిశేకము, లఘురుద్రము, త్ర్యంబకములో ముఖ్య దివ్యస్థానముల దర్శనము. |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| | | | | గంగాద్వారము, గంగాద్వార గణేశ్వరుడు, కొలాంబికాదేవి, శ్రీ శివస్వరూప బ్రహ్మగిరి, కుశావర్తకుండము, వారాహ కుండము, గంగా ద్వార పర్వతము మెట్ల మార్గములో శ్రీరామ మందిరము, శ్రీ గోరఖ్‌నాథ్ గుహదర్శనము (దూరము నుండి) శ్రీ నివృత్తినాథ మందిరము, ఇంద్రతీర్థము, చక్రతీర్థము, నీలాంబా తీర్థము, ఇంద్రతీర్థము, త్ర్యంబకేశ్వర మందిరము, మందిరము ప్రక్కన గోదావరి దర్శనము. (పురోహితుని సంప్రదించి ముఖ్యమైనవి తప్పక చూడవలెను. మిగతా వాటికి నమస్కరించవలెను.) |
| I. 1 | అంబోలి | 10 | | నాశికవైపు వెళ్లకుండా గోదావరి ఉత్తరతట ప్రదక్షిణము సాగించవలెను. |
| I. 2 | వాఘేరా | 15 | | |
| I. 3 | దేవర్‌గాంవ్ | 18 | | కశ్యపీనది దర్శనము. కశ్యపి గోదావరికి మొదటి ఉపనది. |
| I. 4 | గిర్నారే | 15 | | |
| I. 5 | కశ్యపి ఆనకట్ట మరియు తటాకము | | | |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| I. 6 | (గంగాపూర్ డ్యామ్) డ్యామ్‌ను, డ్యామ్ దిగువవైపు గోదావరి దర్శనము చేసుకొని మరల పంచవటి రోడ్డుపైకి రావలెను. | 12 | | గోదావరిపైన మొదటి పెద్ద డ్యాము. దీని వలన నాశిక్ జిల్లా వ్యవసాయమునకు, ధాన్యమునకు, కూరగాయలకు, ద్రాక్షపండ్లకు ప్రపంచఖ్యాతి చెందినది. |
| I. 7 | (మాలోనీ నది) | 9 | | |
| II. | **పంచవటి** సీతారామలక్ష్మణులు అరణ్యవాసములో తపస్సు చేసిన స్థలము. శూర్పణఖ నాసికా ఖండనము, మారీచ వధ, సీతాపహరణము జరిగిన స్థలము. ఐదు వటవృక్షములు, సీతాదేవి గుహ (గుంఫా) కలవు. | 71 | 3.15 గం॥ | త్ర్యంబకము నుండి 71 కి.మీ. దాదాపు 3 గం॥ 15 నిమిషములు. పంచవటిలో బస. భోజనము.<br>గోదావరీ దర్శనము. రామకుండము, లక్ష్మణకుండము, సీతాకుండము, కపాలేశ్వరము, పంచవటి (5 వటవృక్షములు) సీతాగుంఫా (గుహ), మారీచుడు మాయలేడిగ కన్పించిన స్థానము, తపోవనము, లక్ష్మణ మందిరము, శూర్పణఖ నాసికాఖంధనస్థానము. కాలారామ్ మందిరము, గోరేరామ్ మందిరము మరియు ఇతర స్థానములు కలవు. (ఇవి ముందు రోజు సాయంత్రమే చేయవలయును. ఉదయము లేచి రామకుండములో స్నానము, కపాలేశ్వర దర్శనము. ప్రయాణ ప్రారంభము.) |
| II. 1 | చాందోర్ | 25 | | |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| I. 1a | నిఫాడ్ | 15 | | |
| I. 2 | యెవ్లా | 30 | | |
| I. 3 | వైజాపూర్ | 40 | | |
| I. 4 | గంగాపూర్ | 35 | | |
| I. 5 | కాయ్‌గాంవ్ | 10 | | గోదావరి దర్శనము (బ్రిడ్జి దగ్గర) |
| I. 6 | శేక్తా | 20 | | ఇది కొంచం కష్టమైన (Rough) రోడ్డు. ఈ తోవ గురించి అడిగి పోవాలి. (దీనికి బదులు కాయ్‌గాంవ్ నించి ఔరంగాబాద్ రాజమార్గము (High Way) ద్వారా ఔరంగాబాద్ వెళ్లి అక్కడ ద్రిష్టేశ్వరం జ్యోతిర్లింగము, ఎల్లోరా గుహలలో కైలాస్‌నాథ్ మందిర దర్శనము చేసుకొని పైఠన్‌కు మరల రాష్ట్రమార్గము ద్వారా రావచ్చును. దాదాపు 3/4 గంటలు కావలెను). |
| I. 7 | బిడ్‌కిన్ | 5 | | |
| I. 8 | ఢోర్‌కిన్ | 15 | | |
| III. | **పైఠణ్**<br>పైఠణ్‌లో బస. | 210 | | ఔరంగాబాద్ నించి వస్తే 9-30 గంటలు - 309 కి.మీ. (100 కి.మీ. అదనము పట్టును). |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| III. | **పైఠన్** (ప్రతిష్ఠాన పురము) సాతవాహనుల రాజధాని. పశ్చిమ చాళుక్యుల రాజ్యకేంద్రము. ఏకనాథ మహరాజ్ ఏకనాథీ భాగవతము వ్రాసినారు. | 0 | 0 | గోదావరి దర్శనము, ఏకనాథ సమాధి మందిరము, ఏకనాథ సమాధిఘాట్, పైఠణ్ గ్రామము, ఏకనాథ గృహము, ఏకనాథ పూజా మందిరము, పాండుగరంగస్వామి నిలిచిన స్థలము, జ్ఞానేశ్వర మహరాజ్ దున్నపోతుచే వేదము చెప్పించిన స్థలము, పైఠణీల నేత కేంద్రములు, నాథ్‌సాగర్ (గోదావరి పైన) దర్శనము. జ్ఞానేశ్వర ఉద్యానము (మైసూర్ బృందావన్ వలె), జ్ఞానేశ్వర అధ్యాత్మిక కేంద్రము. |
| III.1 | ఆపేగాంవ్ | 10 | 0.40 | పైఠన్‌కు 10 కి.మీ. మార్గము. జ్ఞానేశ్వర్, నివృత్తినాథ్, సోపాన్‌దేవ్, ముక్తాబాయి జన్మస్థలము. గోదావరి తీరము. పాండురంగ దర్శనము. జ్ఞానేశ్వర గృహదర్శనము. అద్భుత గోదావరీ దర్శనము. |
| III.2 | షాహగడ్ | | | గుట్టలు |
| III.3 | అంబడ్ | | | |
| III.4 | అష్టి | | | |
| III.5 | పత్రి | 147 | 5.00 | షిర్డీ సాయిబాబా జన్మస్థానంగా పరిశోధించబడిన స్థలం. "భుసారి" బ్రహ్మణ గృహము సాయి జన్మస్థానమని అనబడుచున్నది. సాయి మందిరము పురాతన గృహము. సాయి దర్శనము. తప్పక చూడవలసిన స్థలము. |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| III.6 | మాజల్ గాంవ్ వంతెన | 52 | 1.45 | గోదావరి దర్శనము |
| III.7 | పర్భని | | | |
| III.8 | పూర్ణానది | | | గోదావరి ఉపనది |
| III.9 | బస్‌మత్ | | | |
| III.10 | ఆస్నానది | | | ఉపనది |
| III.11 | నాందేడ్ (భోకర్ వెళ్లే మార్గము గురించి విచారించవలయును) | 89 | 2.40 | గోదావరి తీరము. సిక్కుల 10వ గురువు గురుగోవింద్‌సింగ్ వసించిన పవిత్ర స్థలము. 5 ప్రధాన గురుద్వారాలలో నాందేడ్ సాహెబ్ ఒకటి. గురుగోవింద్‌సింగ్ సమాధి, గోదావరి దర్శనము. |
| III.12 | భోకర్ | | | భోకర్ తరువాత ఆంధ్రప్రదేశ్ సరిహద్దు వచ్చును. |
| | ఆదిలాబాద్ జిల్లా ప్రవేశము | | | ఆంధ్రప్రదేశ్ |
| III.13 | నిర్మల్ రోడ్ | | | నిర్మల్ వరకు వెళ్లకుండా ముధోల్ తోవ అడుగాలి. |
| III.14 | ముధోల్ | | | |
| IV. | **బాసర** | 407 | 12.10 | పైఠన్ – బాసర ఒక పెద్ద ప్రయాణము. సమయము పాటించవలెను. |
| | బాసరలో బస. | | | గోదావరి తీరము. గోదావరి స్నాన ఘట్టము. జ్ఞానసరస్వతి మందిరము దత్తాత్రేయ మందిరము, వ్యాస |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| | ఇక్కడ వ్యాస మహర్షి గురువులు | | | మహర్షి మందిరము, వేదవాటిశిల (బస్స్టాండు దగ్గర), శివాలయము (గోదావరి దగ్గర), పాపహరేశ్వర మందిరము (బాసర గ్రామమున). |
| V. | **బాసర** | 0 | 0 | |
| V. 1 | ముధోల్ | | | |
| V. 2 | నిర్మల్ రోడ్ | | | |
| V. 3 | సిద్ధానది | 69 | | |
| V. 4 | నిర్మల్ | 54 | 4.50 | గోదావరి సోన్ వంతెన మరియు శ్రీరాంసాగర్ డ్యామ్. |
| V. 5 | సోన్ వంతెన | | | గోదావరి దర్శనము.  సొన్నలో మధ్వ మందిరములు, |
| V. 6 | సోన్ (సొన్న) గ్రామము | | | మధ్వమఠము గ్రామము. |
| V. 7 | శ్రీరాంసాగర్ డ్యామ్ | | | అద్భుతమైన సరోవరము తెలంగాణాకు ఒక అనుగ్రహ స్వరూపము. |
| V. 8 | నిర్మల్ | | | నిర్మల్, కొయ్యబొమ్మల, చిత్రముల గ్రామోద్యోగ స్థానము. |
| V. 9 | లక్షెట్టిపేట | 111 | 1.15 | బొమ్మల షాపులు చూడదగినవి (Handi Crafts). |
| V. 10 | రాయపేట వంతెన | | | గోదావరి దర్శనము (ధర్మపురి గోదావరి ఆవలవైపు) |
| V. 11 | కడెం నది ఆనకట్ట (నిర్మల్ నుండి 111 కి.మీ.) | | | (రోడ్డుపైనుంచి ఎడమవైపు కనిపించును). |
| V. 12 | మంచిర్యాల | | | |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| V. 13 | గోదావరిఖని రోడ్, చెన్నూర్ రోడ్ జంక్షన్ | | | |
| V. 14 | వేలాల | | | వేలాల మల్లేశ్వరస్వామి ఆలయము. శివరాత్రి మహాజాతర స్థానము. మల్లయ్య గుట్ట దర్శనము. |
| V. 15 | పవునూరు | 67 | | వేణుగోపాలస్వామి ఆలయము. గోదావరి దర్శనము. ఆవలివైపు మంథని గ్రామము కనిపించును. |
| V. 16 | చెన్నూరు బస | 22 | 11.50 | భవాని అగస్త్యేశ్వరస్వామి శివాలయము. |
| VI. | **చెన్నూరు**<br>చెన్నూరు, కాళేశ్వరము, దామరకుంట కలిసి త్రివేణీ సంగమక్షేత్రము. మానేరు (ఉత్తరవాహిని), గోదావరి, ప్రాణహిత (దక్షిణవాహిని) | | | గోదావరి ఉత్తరవాహిని. భవానీ అగస్తీశ్వర మందిరము చాల పవిత్రస్థలము. చెన్నూరు నుండి గోదావరి, ప్రాణహిత నదులు రెండు దగ్గరనే. చెన్నూరుకు ఆవల వైపు కాళేశ్వరము గోదావరి, ప్రాణహిత సంగమము కలదు. |
| VI. a | గోదావరి | | | గోదావరి దర్శనము. గంగపూజ. |
| VI. b | అర్జున గుట్ట | | | ప్రాణహిత (స్నానము) మార్జనము. అర్జునగుట్టలో ప్రాణహిత ఆవలవైపు సిరివెంచ. |
| VI. c | చెన్నూరు | 97 | 7.15 | గోదావరి స్నానము, ప్రాణహితకు వెళ్లటము మరల చెన్నూరు రావటము మొత్తము 3/4 గంటలు పట్టును. |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| VI. 1 | చెన్నూరు | 0 | 0 | చెన్నూరు నుండి ప్రయాణము |
| VI. 2 | మంచిర్యాల | 30 | | |
| VI. 3 | బెల్లంపల్లి | | | |
| VI. 4 | తాండూరు | | | |
| VI. 5 | ఆసిఫాబాదు | 73 | | ఆంధ్రప్రదేశ్ – మహారాష్ట్ర సరిహద్దు. అరణ్యములు, గుట్టలు |
| VI. 6 | రాజూరా | 48 | | మహారాష్ట్ర |
| VI. 7 | గోండ్‌పింప్‌రీ | | | |
| VI. 8 | వార్ధానది | | | వార్ధానది, వైన్ గంగానది కలసి ప్రాణహిత నదియగును. |
| VI. 9 | వైన్ గంగానది | | | వైన్‌గంగా దాటగానే చత్తీస్‌ఘడ్ రాష్ట్రము ప్రారంభమగును. |
| VI. 10 | అష్టి | 55 | | (మార్కండేయ మందిరము కొంచెము లోపల కలదు. (మార్కండా) అష్టిలో అడుగవలెను. (అష్టి నుండి 10 కి.మీ. అద్భుత మందిరము) |
| VI. 11 | ఘడ్‌చిరోలి<br>ఘడ్‌చిరోలిలో బస | 68 | 5.00 | చేరగానే శుచియై ప్రార్థన చేసి భోజన ప్రసాదము తీసికొని త్వరగా పడుకొనవలెను. మరుసటి దినము 13 గంటల భద్రాచల ప్రయాణం చాలా దూరము. ప్రొద్దున కనీసం 5.00 గంటలకు వెళ్లవలయును. |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| VII. | **ఘడ్చిరోలి** | 0 | 0 | |
| VII. 1 | ధనూరా | 30 | | |
| VII. 2 | మురంగాంవ్ | 27 | | |
| | మహారాష్ట్ర-ఛత్తీస్ఘడ్ సరిహద్దు | | | |
| VII. 3 | మాన్పూర్ | 30 | | |
| VII. 4 | కోత్రీనది | | | |
| VII. 5 | భానుప్రతాప్నగర్ | | | |
| VII. 6 | చీనార్ నది | | | |
| VII. 7 | కేస్కల్ | 122 | | పర్వత ప్రదేశము. |
| VII. 8 | జుంగాని నది | | | దట్టమైన దండకారణ్య ప్రదేశము |
| VII. 9 | నారంగి నది | | | |
| VII. 10 | కొండాగాంవ్ | 51 | | తూర్పు కనుమలు. |
| VII. 11 | ఇంద్రావతి నది | | | చాలా సౌందర్యమైన నది. |
| VII. 12 | జగదల్పూర్ | 73 | 6.45 | |
| VII. 13 | తీరథ్గడ్ జలపాతము | 37 | | తీరథ్గడ్ (మెయిన్ రోడ్డుకు 4 కి.మి. లోపల కుడివైపు చాల |
| VII. 14 | సోసన్గడ్ | | | చూడవలసిన స్థలము. శివమందిర దర్శనము. తూర్పు |
| VII. 15 | సోసన్పాల్ | | | కనుమలు. అరణ్య మార్గము.) |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| VII. 16 | సుకుమ | 85 | | (ఈ ప్రదేశము కొంత గొడవల ప్రదేశము నేరు ప్రయాణము |
| VII. 17 | కొంట (ఆంధ్ర సరిహద్దు) | 75 | | చేయవలయును. ఆంధ్ర భద్రాచలము వరకు) |
| VII. 18 | చింతూరు | 72 | 6.30 | |
| VII. 19 | భద్రాచలం | 602 | 13.15 | భద్రాచలములో బస. |
| VIII. | **భద్రాచలం** | 0 | 0 | శ్రీ సీతారామస్వామి ఆలయము గోదావరి దర్శనము. |
| | | | | పిరమిడ్ మెడిటేషన్ సెంటర్ మరియు ఇతర ఆలయములు. |
| VIII.1 | చింతూరు (శబరి నది) | 64 | | |
| VIII.2 | మారెడు మిల్లి | 50 | | ఘన అరణ్యములు. తూర్పు కనుమల పర్వతములు. చాలా |
| | | | | సుందరమైన చోటు. |
| VIII.3 | రంపచోడవరం | | | |
| VIII.4 | రాజమండ్రి బస | 85 | | రాజమండ్రి గోదావరి దర్శనము |
| IX. | **రాజమండ్రి** | 0 | 0 | గోదావరి స్నానము. |
| | | | | తీరమున నున్న మందిరముల దర్శనము. గోదావరి వంతెన |
| IX. 1 | సర్ ఆర్డర్ కాటన్ మ్యూజియమ్ | | | గోదావరి బ్యారేజిని కట్టించి ఆర్థర్ కాటన్ మహాశయుడు |
| IX. 2 | సర్ ఆర్డర్ కాటన్ బ్యారెజి | | | ఆంధ్రకు ఎనలేని సేవచేసినాడు. మహర్షి సదృశుడు. |
| IX. 3 | కడియము పూలతోటలు | | | ఈ బ్యారేజి తరువాత గోదావరి సప్తగోదావరి అవుతుంది. |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| IX. 4 | భీమేశ్వర మందిరము | 77 | | ప్రస్తుత కాలంలో నాలుగు పాయలు కనిపిస్తాయి. గౌతమి |
| IX. 4 | మాణిక్యాంబా దర్శనము (దేవీ అష్టాదశ పీఠములలో నాభి పీఠము) | | | భీమేశ్వర మాణిక్యాంబా దర్శనము. పూజ, సర్వతీర్థ జలములలో భీమేశ్వర అభిషేకము లేక ప్రోక్షణము. |
| IX. 5 | సప్తగోదావరీ తటాక దర్శనము | 11 | | (యానాం వైపు) రెండు పాయలు (తూర్పుగోదావరి వైపు). |
| IX. 6 | తీర్థ గ్రహణము | 30 | | నరసరావుపూర్ వైపు (పశ్చిమ గోదావరి) రెండు పాయలు. |
| | కోటిఫలి సోమేశ్వర మందిరము | 118 | | గౌతమి తీరము, వశిష్ఠ మరియు సముద్ర తీరము మూడు |
| IX. 7 | యానాం | | 8.30 | కలిసి త్రికోణము అవుతాయి. అదే త్రికోణసీమ. కోనసీమ. |
| | యానాములో బస | | | |
| X. | **యానాము** | 0 | 0 | యానాంలో గౌతమీనదీ మొదటిపాయ దర్శనము యానాం |
| | | 12 | 0.20 | బ్రిడ్జి ముఖద్వార దర్శనము. |
| | | | | ఫ్రెంచి కాలనీ ఇక్కడ గోదావరి సముద్ర సంగమము ప్రారంభము. నీరు ఉప్పుగా ఉంటాయి. పాండిచేరి రాష్ట్రము. ఇక్కడి నుంచి లాంచీల ద్వారా సముద్రయానములో గోదావరి |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| | | | | పాయల ప్రదక్షిణము చేసి గోదావరి దక్షిణ తటము చేరుట. ఇది ఉత్తమము. అది వీలుకానిచో కేవలము గౌతమీ పాయను బోటులో దాటి మిగతా పాయలను బ్రిడ్జిద్వారా దాటాలి. ఇది మధ్యమము. అదియు వీలుకానిచో బ్రిడ్జికి ముందు గోదావరిని దర్శనము చేసికొని మార్జనము చేసికొని బ్రిడ్జి ద్వారా నరసాపురము చేరవచ్చును. తోవలో వున్న అంతర్వేది మొదలైన క్షేత్రముల దర్శించవచ్చును. బ్రిడ్జి ద్వారా గోదావరి పాయలను దాటినపుడు నమస్కారము చేసి "హర్ హర్ గంగే! హర్ హర్ గోదే!" అని అనాలి. ఇది కనిష్ఠము.) |
| X. 1 | సావిత్రీనగర్ (చేపలరేవు) | 12 | 0.20 | ఇక్కడ లాంచీలు వుంటాయి. లాంచి మొదలే మాట్లాడి పెట్టుకోవాలి. ఉదయం 6.00 గంటలకు (లేదా లాంచి అతను చెప్పిన సమయమునకు) రేవులో వుండాలి. ఇక్కడ నుండి నరసాపురం 8 గంటల సముద్రయానము. |
| X. 2 | బంగాళాఖాతము | | | అతివిశాలము. అద్భుతము. కుడివైపు తీరము. |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| | హిందూమహాసముద్రము, బంగాళాఖాతము | | | ఎడమ వైపున సముద్రము.  పృథివి, జలము, వాయువు, |
| X. 3 | గౌతమీ మొదటిపాయ గుండా | | | వెలుగు, ఆకాశముల దైవికానుభూతి. |
| | సముద్ర ప్రవేశము | | | చాల పొడవైన బీచిలు ONGC డ్రిల్లింగు రిగ్గులు, బోట్లు, |
| X. 4 | గౌతమీ రెండవపాయను దూరము | | | స్టీమర్లు, చేపలు, పక్షులు, జల జీవులు కనిపించును. |
| | నుండి సముద్రములో దాటటము | | | తీరములోపల వున్న స్థలములు పోలవరము, |
| X. 5 | వశిష్ఠ రెండవపాయను | | | ముమ్మిడివరము, కందికుప్ప (తీరమున), అమలాపురము, |
| | సముద్రము గుండా దాటటము | | | బోడసాకూరు, బానువమూరి లంక రాజోలు |
| X. 6 | వశిష్ఠ మొదటిపాయ గుండా | | | అంతర్వేదిపాలము, అంతర్వేది నరసింహ క్షేత్రము. |
| | ప్రవేశము | | | మొత్తము 8 గంటలు గోదావరీ సముద్రయానంలో |
| X. 7 | నరసాపురము రేవు | 91 | 8.00 | వుంటుంది. |
| | (నరసాపురము బ్రిడ్జిద్వారా) | 115 | 3.15 | సముద్రయానం వలదనుకుంటే యానాములో బోటుద్వారా |
| | | | | గౌతమీ పాయను దాటి బండి ద్వారా బ్రిడ్జిల మీదుగా |
| | | | | నరసరావుపేట చేరవచ్చును. |
| X. 8 | పాలకొల్లు | 12 | | నరసరావుపురములో కాని, కొవ్వూరులో కాని బస |
| X. 9 | వీరవాసరము | 49 | | చేయవచ్చును. |
| X. 10 | కొవ్వూరు | 19 | | |
| | కొవ్వూరులో బస | 195 | 12.00 | (సముద్రయానము లేకపోతే మొత్తము దాదాపు 8 గం॥ అవుతుంది.) |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| XI. | **యానాము** | 0 | 0 | గోదావరి స్నానము. గౌతమ మహర్షి, గోవు వత్సముల |
| XI. 1 | కొవ్వూరు-గోవూరు-గొష్పద క్షేత్రము | | | విగ్రహము, సోమేశ్వర మందిరము, అమ్మవారి మందిరము, సాయి బాబా మందిరము. |
| XI. 2 | తిమ్మరాజుపాలెము (నిడుదవోలు మండలము) | 23 | | కొవ్వూరు నుండి 23 కి.మీ. దూరములో ఒక అద్భుతమైన కోట సత్తెమ్మ దేవాలయం కలదు. చూడవలసిన స్థలము. |
| XI. 3 | కొవ్వూరు | 17 | | |
| XI. 4 | పాతపట్టి సీమ (పట్టిసం) | 30 | | కొవ్వూరి నుండి గోదావరి ఒడ్డు వెంట వెళ్లినచో పట్టిసం వచ్చును. గోదావరిలో వున్న ద్వీపములో శ్రీ భద్రకాళీ వీరభద్రేశ్వరస్వామి మందిరము అద్భుతము. గోదావరివద్ద నుండి మందిరము, గోదావరి దర్శనము. |
| XI. 5 | గోపాలపురము | 30 | | పట్టిసము నుండి మరల గోపాలపురము తిరిగి రావలెను. |
| XI. 6 | కోయల గూడెము | 12 | | |
| | జంగారెడ్డి గూడెము | 3 | | ఖమ్మం జిల్లా |
| XI. 7 | తాళ్లేరు నది | 14 | | |
| XI. 8 | అశ్వారావుపేట | 18 | | |
| XI. 9 | పాములేరు నది | 68 | | |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| XI. 10 | కిన్నెరసాని నది | | | అందమైనది |
| XI. 11 | బూర్గంపాడు | 15 | | భద్రాచలము ఆవలి వైపున గోదావరి దర్శనము వంతెన |
| | బూర్గంపాడులో బస | 230 | 11.05 | నుండి భద్రాచల సీతారామస్వామి మందిర దర్శనము (దూరము నుండి). |
| XII. | **బూర్గంపాడు** | 0 | 0 | బూర్గంపాడులో పొద్దున గోదావరి దర్శనము, ఒడ్డు నుండి |
| XII. 1 | మనుగూరు (బయ్యారం వాగు) | 39 | | భద్రాచల సీతారామస్వామి మందిర దర్శనము చేసి |
| XII. 2 | కమలాపురం | 52 | | వెడలవలయును. మార్గములో సింగరేణి గనుల నుండి |
| XII. 3 | ఏటూరునాగారం | 10 | | ఐ.టి.సి. పేపర్ మిల్లుకు బొగ్గు సరఫరా చేసే తాడుబండ్లు |
| XII. 4 | జంగాలపల్లి | 52 | | (రోప్‌వే) చూడవచ్చును. ఈ మార్గములో మేడారం |
| XII. 5 | ఘన్‌పూర్ | 24 | | వచ్చును. సమ్మక్క సారలక్క జాతరలకు ఇది చాలా |
| XII. 6 | భూపాలపల్లి | 13 | | ప్రసిద్ధి. |
| XII. 7 | మహదేవ్‌పూర్ | 22 | | |
| XII. 8 | కాళేశ్వరము | 27 | | |
| XII. 9 | కాళేశ్వరములో బస | 239 | 5.30 | |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| XIII. | **కాళేశ్వరము** | 0<br>87 | 0 | ఒక గొప్ప త్రివేణీ సంగమ స్థానము. గోదావరి-ప్రాణహిత సంగమ స్థానము. కాళేశ్వర ముక్తేశ్వర దర్శనము. అభిషేకము. చంద్రశేఖరస్వామి ఆలయము. సరస్వతి మందిరము, ఆదిముక్తేశ్వరస్వామి ఆలయము. |
| XIII. 1 | గోదావరి ఉత్తరవాహిని ప్రారంభ స్థానము | | | కాళేశ్వరము నుండి 4/5 కి.మీ. దూరములో సుందరమైన స్థలము. |
| XIII. 2 | దామరకుంట | | | మాండవ్య నది (మానేరు) గోదావరి సంగమ స్థానము. |
| XIII. 3 | మానేరు నది | | | అరణ్యము. బాలాఘాట్ గుట్టలు. |
| XIII. 4 | కానాపురము (లక్ష్మీ మడుగు మూలకు వెళ్లకుంటే 2 గం॥లు తగ్గిపోవును) | | | లక్ష్మీమడుగుమూల. కొంత నడువాలి. అత్యంత సౌందర్యకరమైన స్థలము రుద్రపాదములు, గజేంద్రమోక్షము, త్రిదేవి మూర్తులు దూరం నుండి మంథని గౌతమేశ్వర దర్శనము. ఈ మడుగులో మొసళ్లు చాల కలవు (Crocodile reserve). |
| XIII. 5 | వాగేశ్వరీనది (వాగు) | | 8.00 | |
| XIII. 6 | మంథని<br>మంత్రపురము బస | | | |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| XIV. | **మంథని** | 0 | 0 | గోదావరి స్నానము. కోటిలింగాలు. గోదావరి తీరమున శివలింగ దర్శనము, బ్రహ్మలింగము. |
| XIV. 1 | మంత్రపురిలో ఓంకారేశ్వర, భిక్షేశ్వర, ఆంజనేయ, సాయిబాబా, లక్ష్మీనారాయణ, మహాలక్ష్మి, శీలేశ్వర, సిద్ధేశ్వర ఆలయములు కలవు. మంత్రపురి (మంథని) వేదపండితులకు ప్రసిద్ధము. | | | హనుమాన్, గౌతమేశ్వర, శ్రీరామ, సరస్వతీదేవి మందిరములు. ఈ విద్యా సరస్వతి చాలా మహిమకలది. గౌతమేశ్వరాలయము చాలా పురాతనము. శ్రీరామ మందిరము చాలా అందముగా నున్నది. |
| XIV. 2 | దత్తాత్రేయ మందిరము | | | దత్త స్థానము పవిత్రము |
| XIV. 3 | గుంజపడుగు | | | గోదావరిఖని రోడ్డు |
| XIV. 4 | సుందిళ్ల | 28 | 1.55 | శ్రీ లక్ష్మీనరసింహాలయము గోదావరి తటము |
| XIV. 5 | పెద్దపల్లి | 33 | 1.00 | |
| XIV. 6 | మేడారం | 26 | 0.50 | అందమైన చెరువు. సుందరమైన నాగదేవతమూర్తి |
| XIV. 7 | ధర్మారం | 5 | 0.10 | |
| XIV. 8 | కోటిలింగాల (ధర్మారం) | 15 | 0.20 | కోటి లింగాల శివమందిరము. |
| XIV. 9 | గోదావరి వంతెన | 10 | 0.40 | గోదావరి దర్శనము |
| XIV.10 | ధర్మపురి | 12 | 0.50 | హరిహర స్థానము. శ్రీ యోగలక్ష్మీనరసింహస్వామి |
| | ధర్మపురిలో బస | 128 | 6.00 | మందిరము, రామలింగేశ్వరస్వామి (శ్రీరాముల వారిచే లింగము ప్రతిష్ఠ చేయబడినది.) |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| XV. | **ధర్మపురి**<br>ధర్మపురి వేదపండితులకు ప్రసిద్ధము | 0 | 0 | గోదావరి స్నానము దత్తాత్రేయ మందిరము. రామలింగేశ్వరస్వామి అభిషేకము, యోగలక్ష్మి నరసింహస్వామి దర్శనము, ఉగ్రలక్ష్మి నరసింహస్వామి, వెంకటేశ్వరస్వామి దర్శనము. |
| XV. 1 | జగిత్యాల | 33 | 1.15 | |
| XV. 2 | మెట్‌పల్లి | 33 | 0.30 | |
| XV. 3 | శ్రీరాంసాగర్ డ్యామ్ | 59 | 1.15 | గోదావరి దర్శనము, శ్రీరామసాగరము చాలా సౌందర్యము. |
| XV. 4 | దత్తవాత్సల్య నిలయము | | | |
| XV. 5 | నిజామాబాదు | 51 | 3.00 | కంతేశ్వర మందిరము (నిజామాబాదు ప్రారంభములోనే) |
| XV. 6 | బోధన్ | 28 | 0.45 | |
| XV. 7 | మంజీరానది | | | |
| XV. 8 | మహారాష్ట్ర సరిహద్దు | | | |
| XV. 9 | బిలోలి | 23 | 0.30 | |
| XV. 10 | నర్సి | 19 | | |
| XV. 11 | (మానార్‌నది) | 17 | | |
| XV. 12 | ముద్‌ఖేడ్ | 9 | | |
| XV. 13 | ఖాందార్ | 35 | | |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| XV. 14 | లోహా | 11 | | |
| XV. 15 | గంగాఖేడ్ | 142 | | గోదావరి తీరము |
| | గంగాఖేడ్‌లో బస | 360 | 10.30 | |
| XVI. 1 | **గంగాఖేడ్**<br>గంగాఖేడ్ దర్శనము | 0 | 0 | గోదావరి దర్శనము స్నానము గంగాఖేడ్ కోట, పాండురంగ మందిరము, శివమందిరము, అందమైన బాలాజీ మందిరము, గోదావరి తీరమున శివలింగము, నాగదేవత, గోదావరీమాత మూర్తులు. భక్త జనాబాయి స్థానము జ్యోతిర్లింగ దర్శనము అభిషేకము. |
| XVI. 2 | పర్లి వైద్యనాథము | 41 | 2.00 | |
| XVI. 3 | బీడ్ | 90 | 3.00 | |
| XVI. 4 | గేవ్‌రాయ్ | 34 | 1.15 | |
| XVI. 5 | శేవ్‌గాంవ్ | 60 | 2.00 | |
| XVI. 6 | నెవాసా | 35 | 0.45 | ప్రవరాసంగమము. గోదావరి దర్శనము. నెవాస జ్ఞానేశ్వరీ రచించబడిన దివ్యస్థలము |
| XVI. 7 | జ్ఞానేశ్వర రచనా స్థలము. మందిరము (ప్రవరాతటము) | 5 | | ప్రవరాతటమున కలదు. ఇక్కడ సంత్ జ్ఞానేశ్వర్ ఒక రాతి స్థంభమునకు ఆనుకొని జ్ఞానేశ్వరిని చెప్పెను. |
| XVI. 8 | శనిశింగ్‌ణాపూర్ | 25 | 0.45 | ఇది ఒక గొప్ప శనేశ్వర మందిరస్థానము. |


| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
|---|---|---|---|---|
| XVI. 9 | షిరిడీ | 69 | 3.00 | సాయిబాబా స్థానము. |
| | షిరిడీలో నివాసము | 359 | 12.45 | |
| XVII. | **శిరిడీ** | 0 | 0 | సాయిబాబా దర్శనము, ద్వారకామాయి, చావడి, బాబా మసీదు, సాయి భక్త అబ్దుల్ సమాధి, సాయి మ్యూజియమ్. |
| XVII. 1 | కోపర్‌గాంవ్ రోడు | 10 | | గోదావరి వంతెన వరకు |
| | (శిరిడీ) | 10 | | గోదావరి దర్శనము |
| XVII. 2 | సిన్నర్ | 70 | | |
| XVII. 3 | ఉరంద్ ఉంతెన (ధర్నా నది) | 17 | | |
| XVII. 4 | నాశిక్ | 23 | | |
| | నాశిక్‌లో బస | 130 | 3.00 | నాశిక్ మహాక్షేత్రము. |
| XVIII. | **నాశిక్**<br>(గంగాపూర్ రోడ్) | 0 | 0 | గోదావరీ స్నానము గంగాఘాట్, ద్విముఖీ హనుమాన్, యశ్వంత్ మహరాజ్ శివ మందిర్, ఉమామహేశ్వర మందిరము, (చాలా సుందరము) ఏకముఖీ దత్తాత్రేయ మందిరము. ఇతర మందిరములు. |
| XVIII. 1 | సోమేశ్వర మందిరము | 9 | 0.45 | గోదావరీ దర్శనము |
| XVIII. 2 | వెంకటేశ్వర బాలాజీ మందిరము | 24 | 0.10 | చాలా సౌందర్యవంతము |

| వ.సం. | యాత్రా స్థానము | దూరము కి.మీ | సమయము | విషయములు |
| --- | --- | --- | --- | --- |
| XVIII. 3 | మందిరము ప్రక్కనే గోదావరీ జలపాతము | 0.30 | 0.30 | గోదావరీ దర్శనము. జలపాతము అద్భుతము. |
| XVIII. 4 | గంగాపూర్ రోడు నుండి త్ర్యంబకేశ్వరము రోడు | | | |
| XVIII. 5 | త్ర్యంబకేశ్వరము ఊరి వెలుపల పెట్రోలు పంపు దగ్గర | 31 | 1.00 | గోదావరి దాటకుండా పెట్రోల్ పంపు వరకు తిరిగి వెళ్లి గోదావరి వెంటనే పైకి త్ర్యంబకేశ్వరము వెళ్లే రోడ్డులో వెళ్లాలి. |
| | గోదావరీ దర్శనము | | 0.10 | |
| XVIII. 6 | త్ర్యంబకేశ్వరము (త్ర్యంబకేశ్వరములో గోదావరి దాటకుండా జాగ్రత్తపడాలి) | | 0.10 | కుశావర్త దర్శనము. కుశావర్తములో స్నానము / మార్జనము చేసి అన్ని తీర్థములలోని కొంత తీర్థము కువావర్తములో కలిపి, కుశావర్త తీర్థము సర్వగోదావరీ తీర్థములో కలిపి త్ర్యంబకేశ్వర ఆలయములో త్ర్యబకేశ్వర అభిషేకము చేయాలి. |
| | యాత్రా ముగింపు. | 42 | 2.00 | |

**అన్నిచోట్ల దూరము, సమయము మనము ప్రయాణించటానికే కాక దర్శించటానికి, సమాచారం సేకరించటానికి ఎక్కువ తక్కువలుగా వుండును. ముఖ్యముగా సమయము మార్గములో వున్న దివ్యస్థలముల దర్శనమునకు కూడా అవసరము యగును.**




సముద్రయానంలో సుజనగారు మరియు చాలా సాహ్యాయం చేసి లాంచిని వ్యవస్థ చేసిన రవి గారు



సముద్రాన్ని దాటుతున్న పడవ "సింహాద్రి వెంకన్న"



అంతర్వేదిలో గోదావరి (వశిష్ఠపాయ) సముద్ర సంగమము



కొవ్వూర్‌లో అరుంధతి వశిష్టుల సదృశులు శ్రీమతి మరియు శ్రీ నోరి భోగీశ్వర శర్మ దంపతులు



తిమ్మరాజపాలెంలో మహాశక్తి స్వరూపిణి సత్యమ్మదేవి



తిమ్మరాజుపాలెంలో అనుకోకుండా దర్శనమిచ్చిన అద్భుతమైన మహాదేవి




పట్టిసములో గోదావరి మధ్య అతి సౌందర్యమైన
భద్రకాళీ వీరభద్రేశ్వరస్వామి మందిరము



కాళేశ్వరములో అద్భుత గణేశమూర్తి



భద్రాచలంలో సూర్యాస్తమయము



కాళేశ్వరములో ఆదిముక్తేశ్వరస్వామి



కాళేశ్వరములో అత్యంత సాన్నిహిత్యంతో సాహ్యాయం చేసిన జలివెంచ సీతారామశర్మ గారు
మరియు ఉత్తమ పౌరోహిత్యం చేసిన రామగుండం లక్ష్మీనారాయణశర్మ గారు



కాళేశ్వర సంగమ స్థానములో ఎద్దుబండి ప్రయాణము



శిష్యులతో సహ కాలినడకన గోదావరి ప్రదక్షిణం చేస్తున్న
మౌనీబాబా ప్రేమ్‌దాస్‌జీ మహరాజ్‌తో సంభాషణ




మంథెన దగ్గర లక్ష్మీమడుగు వద్దకు దిగి ఎక్కుటకు సాహ్యాయం చేసిన
కానాపురం యువకులు మరియు ప్రియమైన మంథెన వారు



మంత్రపురిలో కోటిలింగాల రేవు



మంథెనలో గోదావరి తీరములో పురోహిత వరులు రామడుగు శ్రీరామశర్మ గారు మరియు ప్రియసోదరులు గట్టు మధూకరశర్మ గారు



మంథెనలో గోదావరితీరంలో రామేశ్వరార్చనము



ధర్మపురి బ్రాహ్మణ సంఘము వారి సౌహార్ద్రతాయుత స్వాగతము



ధర్మపురిలో గోదావరి తీర్థస్నానము



శ్రీరాంసాగర్‌లో దత్త వాత్యల్స కేంద్రము



గంగాఖేడ్‌లో గోదావరి మాత




శిర్డీలో ద్వారకామాయి




గంగాఖేడ్‌లో బాలాజీ దర్శనము





నెవాసాలో ఈ స్థంభమునకు అనుకొని జ్ఞానేశ్వర మహరాజ్
జ్ఞానేశ్వరీ ప్రవచించిన స్థానము



శిర్డీలో సాయిమందిర నవీన స్వర్ణ శిఖరము



షిరిడీలో నవ స్వర్ణరథముపై విరాజిల్లుచున్న శ్రీ సాయిబాబా వారి దర్శనము



నాశికలో శ్రీ బాలాజీ మందిరములో సన్మిత్రుల సద్భావ అనుభూతి



నాశిక పంచవటి రామకుండము వద్ద ద్విముఖీ హనుమానుడు



నాశిక్‌లో ఉమామహేశ్వరస్వామి



నాశిక్‌లో అతి సౌందర్యమైన గోదావరి జలపాతము



త్ర్యంబకేశ్వరములో చిన్నపరిమాణంలో వున్న గోదావరి



త్ర్యంబకేశ్వర్ మందిర్‌లో శ్రాద్ధవిధి చేయుచున్న దీక్షాపరులు



ప్రదక్షిణము తరువాత త్ర్యంబకేశ్వరములో సప్తఋషి ఆరాధన



తీర్థయాత్ర వాహనము (ఇన్నోవా) మరియు దానిని సౌహార్ద్రముతో ప్రదక్షిణ సేవకు అందించిన దీపేశ్‌శ్రాఫ్ మరియు ప్రీతీశ్రాఫ్



ప్రదక్షిణ యాత్ర సఫలముగా చేసిన యాత్రాపరివారము
(మనోహర్‌సింగ్ రాఠోడ్, హస్‌ముఖ్‌ఉపాధ్యాయ, నారాయణ, సుజనాదేవి మరియు లాల్‌జీయాదవ్)



మంత్రపురి గోదావరి తీరంలో ఈ ప్రదక్షిణా యాత్రా సందర్భమున పలువిధముల సహకారము అందించిన శ్రీ సీతారామ సేవాసదన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు శ్రీ సువర్ణ లక్ష్మణరావు మరియు శ్రీ దుద్దిళ్ళ ఆనందరావు గారలు

# 14. గోదావరి ప్రవాహము-సద్గురు పరంపరాప్రవాహము

అమృత స్వరూపమైన గౌతమీ గోదావరి ప్రదక్షిణమున 11వ రోజు రాత్రి 3 గంటలకు తెలివి వచ్చినది. దేహమనోబుద్ధులు చైతన్యప్రవాహంచే నింపబడినవి.

ఒకేసారి ఎన్నియో దర్శనములు అయినవి. గోదావరి కుండలినీ స్వరూపము, గోదావరి సప్తచక్ర ప్రదక్షిణా విధానము, సప్తఋషి దర్శన రహస్యము, గోదావరి ప్రవాహము, జ్ఞాన ప్రవాహము, సద్గురు సముదాయ ప్రవాహము అన్న తత్త్వములు సహస్రారములో వెలిగి, ఆజ్ఞాచక్రములో అనుభూతియై, విశుద్ధి చక్రములో అర్థమై, అనాహతచక్రములో హృదయానందమై మణిపురంలో శక్తి వృద్ధినంది, స్వాధిష్ఠానములో ద్రవీభూతమై, మూలాధారంలో దృఢవిశ్వాసమైనది. గోదావరి తీరంలో బ్రహ్మగిరి నుండి సముద్రాంతము వరకు గురువులు వెలిసి లోకోద్ధరణ గావించినారు, ఇపుడు కూడ వెలుస్తున్నారు లోకోద్ధారణ కావిస్తున్నారు.


బ్రహ్మగిరిలో త్ర్యంబకేశ్వరుడు గౌతమ మహర్షి, ఘోరక్‌నాథ్‌లు గురువులు. త్ర్యంబకేశ్వరములో నివృత్తినాథ్ గురువు, నాశికలో పంచవటిలో సమర్థరామదాసు, యశవంత్ మహారాజ్ గురువులు.

పైఠన్ ప్రాంతంలో సంత్ జ్ఞానేశ్వర్, ఏకనాథ్ మహారాజ్, సాయిబాబా, జనాబాయి గురువులు. నాందేడ్‌లో గురుగోబింద్‌సింగ్ గురువు. ధర్మపురిలో శేషప్పకవి, మోతేరాం కృష్ణశాస్త్రి, శ్రీ జనార్దనానందస్వామి గారలు గురువులు. మంథెనలో రంగి రామి, దేవరకొండ రామి, ముద్దు బాలంభట్టు, ముద్దు రామక్రిష్ణయ్య, వజ్జల సిద్ధాంతి గురువులు.

కరీంనగర్ ప్రాంతంలో, వరంగల్ ప్రాంతంలో మహాకవి పోతన గురువు. చెన్నూరులో వానమామలై వరదాచార్యులు గురువులు. భద్రాచలంలో భక్తరామదాసు గురువు. రాజమండ్రిలో ఆదికవి నన్నయ్యభట్టు, తిరుపతి వేంకటకవులు సర్ ఆర్థర్ కాటన్ గురువులు.

గోదావరీ సముద్ర సంగమస్థానములో సప్తఋషులు గురువులు. ఆవిధంగా గోదావరి జ్ఞానప్రవాహ మరియు సద్గురు ప్రవాహ స్వరూపము.

# గోదావరి దేవి - కుండలిని స్వరూపము




| | | |
|---|---|---|
| బ్రహ్మగిరి | సహస్రారము<br>చైతన్యస్థానము | (గౌతమ మహర్షి గురువు) |
| పంచవటి | అజ్ఞాచక్రము<br>తపోస్థానము | (స్వామి రామదాసు గురువు) |
| పైఠన్ | విశుద్ధి చక్రము<br>జ్ఞాన చక్రము<br>ప్రవచన స్థానము | (జ్ఞానేశ్వర్ ఏక్‌నాథ్<br>సాయిబాబా గురువులు) |
| బాసర | అనాహత చక్రము<br>కృపా స్థానము | (సరస్వతి<br>వ్యాసమహర్షి గురువులు) |
| కాళేశ్వరము | మణిపూరచక్రము<br>శక్తి స్థానము<br>ప్రాణహిత సంగమస్థానము | (భక్త పోతన<br>ముద్దు బాలంభట్టు గురువులు) |
| భద్రాచలము | స్వాదిష్ఠాన చక్రము<br>దంపతీ సహచర స్థానము<br>సీతారాముల అన్యోన్యత | (భక్త రామదాసు గురువు) |
| రాజమండ్రి | మూలాధార చక్రము<br>ఆధార స్థానము<br>కోనసీమ<br>వ్యవసాయాధార సీమ | (నన్నయ భట్టు<br>గురువు) |
| సముద్రము<br>అధః సహస్రారము | సంగమస్థానము | (సప్తఋషులు గురువులు) |

## 15. సప్తవిధ గోదావరి ప్రదక్షిణా యాత్రలు - అండములో బ్రహ్మాండము

గోదావరీ దేవి శ్రీదేవి రూపము, నిగూఢమైన కుండలినీ స్వరూపము కలిగియున్నది.

1. బ్రహ్మగిరి గోదావరి శిరోపరితలము. సహస్రారము, చైతన్యవంతము.
2. పంచవటి - నాశిక నుదుటి కేంద్రము. తపోస్థానము, ధ్యానకేంద్రము, ఆజ్ఞా చక్ర కేంద్రము.
3. పైఠణ్ కంఠస్థానము. ప్రవచన కేంద్రము. జ్ఞాన స్థానము - గురుస్థానము. విశుద్ధి చక్ర కేంద్రము.
4. వ్యాసనిలయమైన బాసర హృదయస్థానము. సర్వజన సంతోషస్థానము. అనాహత చక్ర కేంద్రము.
5. కాళేశ్వరము నాభి స్థానము. శక్తి కేంద్రము మాండవ్య (మానేరు), ప్రాణహిత సంగమస్థాన మహాశక్తి స్థానము. మణిపూర చక్రకేంద్రము.
6. భద్రాచలము సీతారామస్వరూప నరనారీ సాయుజ్య ప్రేమ స్థానము. స్వాధిష్ఠాన చక్ర కేంద్రము.
7. రాజమండ్రి భూతల స్థానము. సారవంత భూస్థానము. గోదావరి పాదములు (పాయలు) విస్తరించు క్షేత్రము - మూలాధారము. సముద్రమే అధఃసహస్రారము. ఇదియే గోదావరి కుండలినీ దర్శనము.

గోదావరి ప్రదక్షిణము సముద్రాంతమే కాక ఏడు చక్రముల పరిధిలో కూడ చేయవచ్చును.

1. త్ర్యంబకము నుండి వెడలి బ్రహ్మగిరి చుట్టూ తిరిగి వచ్చి కాశ్యపినదిని దాటి గంగాపూర్‌లో గంగాపూర్ సరోవరమును దర్శించి గంగాపూర్ వంతెనను దాటి మరల త్ర్యంబకము వచ్చుట గోదావరి సహస్రార శిరోప్రదక్షిణము.
2. నాశిక నుండి వెడలి గంగాపూర్ వంతెన వరకు వెళ్లి గంగాపూర్ సరోవరము దర్శించి గోదావరిని తరించి గంగాపూర్ నుండి పంచవటికి వచ్చి పంచవటి నుండి యెవ్‌లా - కోపర్‌గాంవ్ - కోపర్‌గాంవ్ వంతెన దగ్గర గోదావరి తరించి - శిరిడీ - సిన్నర్ ల మార్గములో నాశికకు మరలివచ్చుట ఆజ్ఞా చక్ర భ్రూమధ్య ధ్యానస్థాన ప్రదక్షిణము.

3. పైఠన్ నుండి వెడలి పైఠన్‌లో నాథసాగర్‌ను దర్శించి ఆపేగాంవ్ - వరీగోద్రీ - తీర్థపురి - పత్రి - మాంజల్‌గాంవ్ వంతెన నుంచి గోదావరిని తరించి - మాజల్‌గాంవ్ - గేవ్‌రాయ్ - నెవాసా మార్గమున కాయ్‌గాంవ్ దగ్గర గోదావరిని తరించి - బిల్‌కిన్ - థోర్‌కిన్ - మార్గమున పైఠన్‌కు మరలి వచ్చుట విశుద్ధి చక్ర కంఠస్థాన ప్రదక్షిణము.

4. బాసర నుండి బయలు దేరి నిర్మల్ - సోన్ - శ్రీరాంసాగర్ (ఎడమ వైపు చూచి) - సోన్ బ్రిడ్జి పై నుండి గోదావరిని తరించి - మరల శ్రీరాంసాగర్ (కుడివైపు చూచి) - దత్త వాత్సల్యమందిరము మరియు దత్త మందిరము దర్శించుకొని - నిజామాబాద్ - బోధన్ - బిలోలి - వార్షి - ద్వారా - నాందేడు దగ్గర గోదావరిని తరించి నాందేడ్ - గురుద్వారా దర్శించుకొని భోకర్ ముధోల్ మార్గమున బాసరకు మరలి వచ్చుట అనాహత చక్ర హృదయస్థాన ప్రదక్షిణము.

5. కాళేశ్వరము నుండి వెడలి - దామరకుంట - మంథని - గుంజపడుగు - సుందిళ్ల - కోటి లింగాల - ధర్మపురి - జగిత్యాల్ - శ్రీరాంసాగర్ దర్శనము (కుడివైపు) - శ్రీ దత్త వాత్యల్య నిలయము - శ్రీ దత్త దర్శనము - సోన్ బ్రిడ్జి దగ్గర గోదావరి తరించి శ్రీరాంసాగర్ (ఎడమ వైపు దర్శించి) - నిర్మల్ - మంచిర్యాల్ - వేలాల - పవునూరు ద్వారా చెన్నూర్ చెంత ఉత్తరవాహిని గోదావరిని దర్శించి అర్జునగుట్ట దగ్గర ప్రాణహిత దాటి - సిరివెంచ వెడలి - కాళేశ్వర సంగమస్థానము తరువాత గోదావరిని తరించి మరల కాళేశ్వరమును చేరుట మణిపూరచక్ర నాభీ ప్రదక్షిణము.

6. భద్రాచలము నుండి వెడలి చింతూర్ - మారేడ్‌మిల్లి - రాజమండ్రి - భీమేశ్వరము దర్శించి ధవళేశ్వరము ఆనకట్టను దర్శించి గోదావరిని తరించి కొవ్వూరు - పట్టిసము - బూర్గంపాడు దగ్గర గోదావరిని తరించి భద్రాచలము మరలివచ్చుట అనాహత చక్ర ప్రదక్షిణము.

7. రాజమండ్రి - ఆర్థర్ కాటన్ మ్యూజియం - ధవళేశ్వరం బ్యారేజిని దర్శించి - భీమేశ్వరము - కోటిఫలి మార్గము గుండా యేనాము చేరి యేనాము నుండి నరసాపురము వరకు లాంచిలో సముద్ర యానము చేసి అంతర్వేదిసంగమము

ద్వారా నరసాపురము చేరి నరసాపురము – గొప్పదక్షేత్రమైన కొవ్వూరు దర్శించి – గోదావరిని తరించి రాజమండ్రి మరల చేరుట మూలాధార పాదప్రదక్షిణము.

గోదావరి దాపున ఎక్కడనైనను కారులో బస్సులో రెండు మూడు రోజులలో పయనించి ఆయా క్షేత్రములలోనున్న మందిరములను, తీర్థములను దర్శించి స్థానిక కనిష్ఠ గోదావరి ప్రదక్షిణాయాత్ర సిద్ధింపజేయవచ్చును. (అదియేకాక రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు చక్రములు కలిపి వీలు ప్రకారము ప్రదక్షిణములు చేయవచ్చును).

దివ్య రమ్య స్థానములను దర్శించి గోదావరి దివ్యత్వము అనుభూతి చెంది "యత్పిండే తద్బ్రహ్మాండే" అనునట్లు ఒక చక్ర ప్రదక్షిణము చేసినను గోదావరి అందము, సౌందర్యము, పవిత్రత ఆనందము సంపూర్ణ ప్రదక్షిణము యొక్క నిదర్శనము ఆనందమగును.

– శుభము –

# 16. USEFUL ADDRESSES AND INFORMATION

The information about helpful people and places for stay are given. It is to be understood that during yatra there will be gaps, unknown areas, lack of information which has to be manged during journey itself. But there is no cause for worry or aprehension. There is a divine element be cause of which all solutions will occur. When we are with open hands, open mind and open heart all doors will open. One can make best use of the information given below and seek more and better information through efforts. "Seek and you shall find", "Search and you will get", "Ask and you will receive", "Share and you will enjoy", Now let us see the general plan and details of wonderful Godavari Pradakshina Yatra.

**I. TRIAMBAKESHWAR**

1) **Sri Ashutosh Pramod Mahajan**
225 - Mahajan Wadi
Gangadwar Road,
Post. TRIAMBAKESHWAR
Dist. Nashik - 422 212
Maharashtra
Tel: 02594 - 233321
Mobile: 09423480021

Sri Ashutosh Mahajan can make all arrangements at Triambakeshwar including staying arrangements as per budget and pooja. He will also provide information about different important places without crossing Godavari.

2) You can also contact :
**Shiv Prasad Jyotirlinga Devasthan Trust**
TRIAMBAKESHWAR - 422 212
Dist. Nashik, Maharashtra
Tel: 02594-234251

**II. PANCHAVATI**

1) **Birla Matrumandal Guest House**
Near Malegaon Stand
PANCHAVATI - 422 003
Dist. Nashik, Maharashtra
Tel: 0253-2513538

This is an economical Marwari trust Yatri nivas. There are other Dharmashalas and guest houses.

2) One can also write to :

**Ganga Godavari Pancha Koti Purohit Sangh**
PANCHAVATI - 422 003
Dist. Nashik, Maharashtra

## III. PAITHAN

1) One can contact for details of stay etc. to

**Sant Eknath Samadhi Mandir**
PAITHAN, Dist. Aurangabad,
Maharashtra

2) For guidance contact :

**Sri Prabhakar Yashwant Kulkarni (Py)**
Vinayak Apartments, Ground Floor,
Near Raja Shivaji Margadarshan Kendra
Tidke Colony, Nashik - 422 003
Maharashtra
Phone : 0253-25792942, Mobile: 09960005888

Shri Kulkarni is the regional coordinator for Akhila Bharatiya Brahman Sangh

## IV. BASAR

1) Shri Sharad Pathak
Chairman
Gnaana Saraswati Devasthanam
BASAR, Mudhol Mandal
Adilabad District. (A.P.)
Ph: 08752-243501 (R), 08752-243595 (O)

Shri Gnaana Saraswati Devasthan has all the facilities.

## V. CHENNUR

1) **Shivalaya Abhivruddhi Committee**
Shri Agasteshwara Temple
P.O. CHENNUR - 504 201
Dist: Adilabad (A.P.)

2) One can also cotact :

**Sri Vedam (Gattu) Narahari Shastri**
Near Shivalayam
CHENNUR - 504 201
Dist. Adilabad (A.P.)
Ph: 08738-241290
Mobile: 09849009309

## VI. GADCHIROLI

Gadchiroli is in Maharashtra. The information about Gadchiroli can be provided by Sri B. Suresh Chandra a senior Civil Engineer who worked there earlier. He will provide necessary guidance.

**Sri B. Suresh Chandra**
Plot No. 16
Gajanan Prasad Apartment
Renge Nagar, Talmale Estate
Trimurthi Nagar,
NAGPUR - 4400222
Mobile: 09423631309, Tel: 0712-2221011

## VII. BHADRACHALAM

Bhadrachalam is a temple town and many guest houses are available. There is a noble learned Acharya who can be contacted for information.

1) **Sri Sita Ramanujacharylu garu**
House No. 6-1-75
Raja Veedhi (Main Road)
Opp. Vani Book Stall,
BHADRACHALAM - 507 111
Dist: Khammam (A.P.)
Tel: 08743-234854, Mobile: 092901 94660

## VIII. RAJAMUNDRY

At Rajamundry there are many ashrams, satrams, vedapathshalas and guest houses for information and guidance one many contact :

1) **Sri Emani Sheshadri Sharma garu**
H.No. 6-20-4, T.Nagar,
RAJAMUNDRY - 1

East Godavari (A.P.)
Mobile: 09441281426, Tel: 0883-2422315

2) **Dr. Prabhala Subrahmanya Sharma garu**
H.No. 59-8-6, Near Indra Heights Apartments,
P & T Colony, Behind Raja Talkies,
RAJAMUNDRY - 533 105 (A.P.)
Tel: 0883-2463946, Mobile: 098484 19609

## IX. YANAM

At Yanam launch arrangement is to the made. one may contact.

**1) P. Srinivas (Sreenu)**
Boat Operator
Giriyam Peta, Yanam (Pondychery)
Near East Godavari Dist. of A.P.
Mobile: 09849710879

2) Normally the boats start from Savitrinagar (chepala revu) at about 6-00 a.m.. For the arrangements and guidance at Yanam please contact :

3) **Shri Dantuluri Ravivarma garu**
Chairman Veereshwara Swami Temple
P.O. Murumalla, Polavaram Mandal, Dist. East Godavari
Mobile: 098490 65799, Ph: 08856-278136

## X. KOVVUR

At Kovvur one may get guidance from

1) **Sri Nori Bhogishwara Sharma**
12-12-3, Gandikota Veedhi,
KOVVUR - 534 350
West Godavari Dist. (A.P.)
Tel: 0883-3232131, Mobile: 09247836834

For Devidarshanam at Timmarajapalem near Kovvur

2) **Dr. D.R. Subbaraya Sastry garu**
Chairman and Founder Trustee
Sri Kotasatheamma Devasthanam
Thimmaraja Palem - 534 301
Nidadavole Mandalam

West Godavari District. A.P.
Tel: 08813-221012, Mobile: 098484 05552

## XI. BOORGAMPAD

While at Bhadrachalam at Stage (VII) please enquire about Boorgampad. However for guidance and information please contact.

1) **Shri Indarapu Sambanna garu**
Hon. President
Dharmapuri Brahmana Sangam
Near Godavari,
DHARMAPURI, Dist. Karimnagar. (A.P.)
Mobile: 09440042883

2) **Sri Sita Ramanujacharylu garu**
House No. 6-1-75
Raja Veedhi (Main Road)
Opp. Vani Book Stall,
BHADRACHALAM - 507 111
Dist: Khammam (A.P.)
Tel: 08743-234854, Mobile: 092901 94660

## XII. KALESHWARAM

At Kaleshwaram is place of holy sangam of Godavari and Pranahita for arrangements please contact.

1) **Shri Kaleshwara Mukteshwaraswami Devasthanam**
KALESHWARAM
Mahadevapuram Mandal
Dist. Karimnagar. (A.P.)

2) **Ramagundam Laxminarayana Sharma garu**
KALESHWARAM
Mahadevapuram Mandal
Dist. Karimnagar. (A.P.)
Ph: 08720-2010104,
Mobile: 094412 11676

## XIII. MANTHANI

For any guidance and co-operation please contact.

1) **Sri S. Laxman Rao**
President

Sri Sitarama Seva Sadan
Godavari Road,
P.O. MANTHANI - 505 184
Dist. Karimnagar (A.P.)
Tel: 08729-258439,
Mobile: 094907 33069

2) **Sri Gattu Chandrashekhar**
Sri Rama Temple
Near Godavari,
Manthani - 505 184
Dist. Karimnagar (A.P.)
Tel: 08729-259322,
Mobile: 09948654630

## XIV. DHARMAPURI

At Dharmapuri Pl. contact :

1) **Sri Sanganabtla Dinesh**
Chairman
Sri Laxmi Narsimha Swami Vaari Devasthanam
DHARMAPURI - 505 425
Dist. Karimnagar (A.P.)
Tel: 09440555070 (M)

2) **Sri Indarapu Sambannagaru**
Hon. President
Dharmpuri Brahmana Sangham
P.O. Dharmapuri - 505 425
Dist. Karimnagar (A.P.)
Tel: 08724-273046,
Mobile: 09440042883

3) **Shri A. Mahadev**
Sri Gurudatta Vatsalya Nilayam
V.H.P. Girls Orphanage
Near Sridatta Temple,
Sri Ramasagar Project
Balconda Mandalam
Dist. Nizamabad (A.P.) - 503 219
Ph: 08463-246219, Cell: 098491 19227

For information, guidance and for stay at Sri Ram Sagar and to for see the wonderful children can contact Sri Avadhanula Mahadev and Smt. Avadhanula Lata Mahadev Datta Vatsalya Nilayam.

### XV. GANGAKHED

At Gangakhed there is a beautiful Balaji Temple. For arrangements pl. contact.

1) **Shri Gajanan Vijay Kumar Pathak**
Nageshwar Mandir
GANGAKHED - 431 514
Dist. Parbhani, Maharashtra
Mobile: 09422564544

2) **Yagneshwar Silukur Maharaj Vedapathashala**
Maharsi Ved Vidyalaya
GANGAKHED - 431 514
Dist. Parbhani, Maharashtra

### XVI SHIRDI

At Shirdi many arrangements pl. contact

**Subhash Palsare (Ram)**
Sainath Phool Bhandar
Shop No. 1, Phool Market Chowk,
South Gate No. 4,
SHIRDI - 423 019
Dist. Ahmednagar
Mobile: 099707 48181

### XVII. NASHIK

1) **Bai Kabibai Dharmashala**
1642, Balaji Koth, Sarat Bazar
Near Bhandri Bazar
Nashik - 422 001
Maharashtra
Ph: 0253-2509472
Manager : **Ramchandra Shah**
Cenefker : **Suman bahen**

2) For guidance at Nashik and all Maharashtra pl. contact :

**Shri Prabhakar Yashwant Kulkarni (Popular Name: PY)**
Vinayak Apartments, Ground Floor,
Near Raja Shivaji Margadarshan Kendra
Tidke Colony,
Nashik - 422 003
Maharashtra
Ph: 0253-25792942,
Mobile: 09960005888

Sri Kulkarni is the regional co-ordinator for Auchila Bharatiya Brahmana Sangh. For Information and guidance in Maharashtra pl. contact. Shri Prabhakar Kulkarni (XVII). For Information in A.P. pl., contact Sri Indarapu Sambanna (XIV) and Sri S. Laxman Rao (XIII).

# 17. గోదావరి తీర్థ సంగ్రహము

గోదావరినదీ తీరంలో వున్న స్థలములలో ఎన్నియో వింతలు, ఎందరో మహానుభావుల చరిత్రలు, ఎన్నియో అద్భుతకరమైన సంఘటనలు, ఎన్నియో నీతిభరితమైన కథలు కలవు. వానిలో కొన్ని విషయముల గూర్చి తెలుసుకుందాము రండి.

## 1. గోదావరి తీర్థములు

బ్రహ్మపురాణములో త్ర్యంబకేశ్వరుమునుండి సప్త గోదావరి వరకు గల అనేక తీర్థముల వివరణము, వాని గూర్చి ఆనందరకరమైన గాధలు బాగుగా చెప్పబడినాయి. ఆ తీర్థముల విధము ఈ విధముగా నున్నది.

బ్రహ్మగిరి, గౌతమీ గంగావతరణ స్థలము, వారాహతీర్థము, కుశావర్తము, నీలగంగ, కపోత తీర్థము, దశాశ్వమేధ తీర్థము, పైశాచతీర్థము, క్షుధాతీర్థము, అహల్యా సంగమ తీర్థము, జనస్థాన అశ్వ తీర్థములు, భానుతీర్థము, అరుణా-వరుణా సంగమ స్థానము, గారుడ తీర్థము, గోవర్ధన తీర్థము, శ్వేత శుక్ర తీర్థములు, ఇంద్రతీర్థము, పౌలస్థ, అగ్ని మరియు ఋణమోచనతీర్థములు, సుపర్ణాసంగమము, పురూరవతీర్థము, పంచతీర్థము, శమీతీర్థము, సోమతీర్థము, వృద్ధా-సంగమ తీర్థము, ఇలాతీర్థము, ఆపస్తంభతీర్థము, శుక్లతీర్థము, శ్రీవిష్ణుతీర్థము, లక్ష్మీతీర్థము, భానుతీర్థము, చక్రతీర్థము, పిప్పలతీర్థము, నాగతీర్థము, మాతృ అవిఘ్నతీర్థములు, శేషతీర్థము, అశ్వత్థ - పిప్పల తీర్థము, శనైశ్చరతీర్థము, సోమతీర్థము, ధాన్యతీర్థము, విదర్భా-సంగమతీర్థము, రేవతీ-సంగమతీర్థము, పూర్ణాతీర్థము, గోవిందతీర్థము, శ్రీరామతీర్థము, పుత్రతీర్థము, యమ, ఆగ్నేయ, కపోత, ఉలూకతీర్థములు, తపస్తీర్థములు, ఇంద్రతీర్థము, వృషాకపి మరియు అబ్జక తీర్థములు, ఖడ్గతీర్థము, ఆత్రేయతీర్థము, పారుష్ణీతీర్థము, నారసింహతీర్థము, పైశాచనాశనతీర్థము, నిమ్నభేదతీర్థము, శంఖహృదతీర్థము, కిష్కింధాతీర్థము, వ్యాసతీర్థము, కుశతర్పాణతీర్థము, ప్రణీతాసంగమతీర్థము, సారస్వతతీర్థము, చిచ్చీకతీర్థము, భాద్రతీర్థము, పాతత్రీతీర్థము, విప్రతీర్థము, సముద్రతీర్థము,

సప్తగోదావరీ తీర్థము మరియు ఋషిసత్రతీర్థము ఈ పవిత్ర తీర్థముల గూర్చి మరియు అనేక పవిత్రస్థానముల గూర్చి బ్రహ్మపురాణములో బాసగా చెప్పబడినవి.

ఈ ప్రదక్షిణా యాత్రతో వీనిలో ఎన్నియో తీర్థముల చూసి అనుభూతి చెంది ఆనందించినాము.

## 2. సమర్థరామదాసు - నాశిక - పంచవటి

సమర్థరామదాసు మహారాష్ట్రలోని జాంబ్‌లో 1608 A.D.లో సూర్యాజీపంతు మరియు రేణుకాబాయిలకు జన్మించినారు. ఆయనకు పెట్టినపేరు నారాయణ.

శ్రీరామదాసు ప్రపంచములోని మహాంతులలో పేరెన్నిక కలవారు. ఆయన శివాజీ మహారాజుకు గురువుగా, ప్రేరకులుగా పేరొందినారు. ఆయన సంతు తుకారాముకు సమకాలీనులు. రామదాసు శ్రీరాముని, హనుమంతుని పరమభక్తాగ్రేసరులు.

చిన్ననాటినుండియే ఆయన ఒక మూసిన గదిలో శ్రీరాముని గూర్చి నిరంతర ధ్యానము చేసేవారు. 12 ఎండ్ల వయస్సుకు ఆయన వివాహమునకు అంతయు సిద్ధమవతుండగా చివరి క్షణములో పెండ్లి పీటలపైనుండి లేచి పరిగెత్తి మాయమైనారు.

తరువాత 12 ఏండ్లు గోదావరీ తీరంలో పంచవటి-నాశికలో ఆయన శాస్త్రాభ్యాసము, తపస్సు, అర్చన చేసినారు. గోదావరీ తటమున ఆయన శ్రీరామనామాన్ని 13 లక్షలసార్లు జపించినారు.

ఆయన బారతీయ సంస్కృతిని, అద్వైత భావాన్ని, భక్తిమార్గాన్ని చైతన్యవంతంగా చేయటానికి పూనుకొని దేశపర్యటన, మహరాష్ట్ర పర్యటనచేసి కృతకృత్యులైనారు.

ఆయన రచించిన "మనాచేశ్లోక్" (మానస శ్లోకములు) మహారాష్ట్రులు కంఠస్థము చేసుకొంటారు. అవి అద్భుతమై, విజ్ఞాన గుళికలు, ఆనందదాయకములు. ఆయన

కృతిచేసిన "దాసబోధ"లో 7751 త్రిచరణ గీతములు (యోవీలు) వున్నాయి. అవి దివ్య జీవన మార్గ జ్యోతులు.

ఆయన ప్రేరణతో ఛత్రపతి శివాజీ భారత సంస్కృతిని కాపాడినారు. గురుశిష్యులుగా సమర్థ రామదాసు-శివాజీ ఒక చాణక్య-చంద్రగుప్తుల జంటవలె వెలిగి దేశాన్ని ధర్మాన్ని పెంపు చేసినారు.

శివాజీ పరాలీ కోటను రామదాసు ఆశ్రమంగా చేసి దానికి "సజ్జన్‌గఢ్" అని నామకరణం చేసినారు. ఈనాటి వివేకానందునివలె ఆనాడు గోదావరీ తీరతపస్వులైన సమర్థ రామదాసు భారతదేశ చైతన్యాన్ని విజ్ఞానజ్యోతిగా ప్రేరణ చేసినారు.

శ్రీరామదాసు అనేక శిష్యులను, శిష్యురాండ్రను సిద్ధముచేసి వివిధ మందిరములకు, మఠములను స్థాపించి తీర్థస్వరూపులు అయినారు. 1992లో కొంకణ్‌లోని లోటే పరుశురామ్‌లో Excel కంపెనీ ద్వారా "సమర్థ వికాస్ ట్రస్టు" అనే సేవా సంస్థను సంస్థాపన చేయటముతో మాకు చాలా ఆనందము అయినది.

## 3. ఏకనాథ్ మహారాజ్ - పైఠణ్

పైఠణ్ పూర్వకాలములో ప్రతిష్ఠానపురము. సాతవాహనులకు రాజధానియై వెలిగిన పైఠణ్ కాల ప్రవాహములో, గోదావరి ప్రవాహ తీరంలో ఒక గురుస్థానము, మహాసంతు స్థానము అయినది. సంతు జ్ఞానెశ్వర్ జన్మస్థానము పైఠణ్ నుండి 10 కి.మీ. దూరంలో గోదావరి తీరంలో వుంది. అదే ఆపేగాంవ్.

పైఠణ్ సంతుఏకనాథ మహారాజ్ సమాధిస్థానము. ఏకనాథీ భాగవతం వ్రాసిన ఏకనాథుడు మహాభక్తుడు, పరమజ్ఞాని, గొప్ప గురువు మరియు ఒక దివ్య రచయిత.

ఏకనాథ ప్రపితామహుడు అశ్వలాయన శాఖకు చెందిన ఋగ్వేది మహారాష్ట్ర దేశస్థ బ్రాహ్మణులు. పైఠన్ వారి గ్రామము, ఆయనకు చక్రపాణి అనే కుమారుడు, సూర్యనారాయణ అనే మనమడు కల్గినారు. సూర్యనారాయణ పత్ని రుక్మిణి. వారి కుమారుడు ఏకనాథ్ మహారాజ్.

ఆయన మూలా నక్షత్రములో జన్మించినాడు. చిన్ననాడే తల్లి తండ్రులిద్దరు పరమపదించినారు. తాత చక్రపాణి పెంచి పెద్ద చేసినారు. ఏకనాథ్ చిన్ననాటి నుండియే శ్రద్ధావానుడు మరియు బుద్ధిమానుడుగా వెలిగినాడు. ఏకనాథ్ గురువు దేవగిరి వాసులైన దత్తాత్రేయ అనుగ్రహము పొందిన జనార్ధనస్వామి. ఏకనాథ్ గురుభక్తి పరమశ్రేష్ఠము. ఆ గురు భక్తిలోనే ఏకనాథునికి దత్తాత్రేయ దర్శనము అయినది.

దేవగిరిలో ఒకనాడు ఏకాగ్రతతో తపస్సు చేస్తున్న ఏకనాథుని ఒక పెద్ద నల్లత్రాచు చుట్టువేసుకొన్నది. ఆయన చలించలేదు. ఆయనను స్పర్శించగానే ఆ నల్లత్రాచు చల్లబడి సాధుస్వభావాన్ని అందినది. ఎన్నో రోజులు ఆయన వెంటనే వుండినది. తనను అందరిలో అందరిని తనలో చూడమనే గీతా సందేశాన్ని ఏకనాథ్ మహారాజ్ అక్షరాల అనుభవించి సర్పముతో అత్యంతమైత్రిని చెందినాడు. ఏకనాథుడు జ్ఞానేశ్వరి అమృతాన్ని తావి శుద్ధప్రతి సిద్ధము చేసినాడు.

ఆధ్యాత్మిక జ్ఞానంలో, యోగనిష్ఠలో, శాంత స్వభావములో క్షమాభావములో ఏకనాథ్ మహారాజ్ ఒక ఆదర్శమూర్తి. ఒకనాడు ఆయన గోదావరి గంగలో స్నానం చేసి వస్తూండగా ఒక ముస్లిము వ్యక్తి ఆయనపైన ఊచినాడు. ఏమీ అనకుండా గోదావరికి తిరిగి వెళ్లి స్నానము చేసి వస్తూండగా ఆ ముస్లిము మరల ఊచివేసినాడు. ఆయన మరల గంగాస్నానము చేసినాడు.

పలుమార్లు అలా ఆయిన తరువాత ఆ ముస్లిముకు సిగ్గువేసి ఆశ్చర్యపోయి "బాబా! నేను ఎన్నిమార్లు అవమానించినా మీరు ఎందుకు కోపించలేదు?" అని అడిగితే ఏకనాథ మహారాజు "నాయనా! నీకు ధన్యవాదములు. నీవలన ఇన్నిమార్లు పవిత్ర గోదావరీ స్నానం దొరికింది కదా!" అని అనినాడు. ఆ ముస్లిము ఆయనకు వందనము చేసినాడు.

ఏకనాథమహారాజు గారు అద్భుతమైన విధంగా, అందరికీ అర్థము అయ్యే విధంగా "ఏకనాథీ భాగవతము" రచించటమే కాక జ్ఞానేశ్వరీ భగవద్గీతను పరిష్కారము చేసినారు.

ఏకనాథ్ మహారాజు పైఠణ్‌లో జలసమాధి తీసుకొనినాడు. పైఠణ్

పూర్వము శాతవాహనుల రాజధానియైన ప్రతిష్ఠానపురము. సాతవాహనులు, పశ్చిమ చాళుక్యులు, యాదవులు, కాకతీయులు, బహమనీ సుల్తానలు, శివాజీ, పేశ్వా పరిపాలకులు, నిజాము ప్రభువుల పాలన వుంటూ వచ్చిన పైఠణ్ జ్ఞానేశ్వర్, నివృత్తినాథ్, సోపాన్‌దేవ్, ముక్తాబాయి, ఏకనాథ్ మహరాజ్‌ల లాంటి జ్ఞానయోగుల వలన ఒక పరమ పవిత్ర క్షేత్రము అయినది.

## 4. సాయిబాబా - షిరిడీ మరియు పత్రి

సర్వమత సమన్వయకర్త, పరమయోగి, దత్తాత్రేయ స్వరూపుడు అయిన సాయిబాబా శిరిడీలో చాలా కాలం నివసించి అసంఖ్యాక భక్తులపై కరుణ చూపించిన విషయం అందరికీ తెలిసినదే. శిరిడీ సాయిబాబా అంటే ప్రపంచం అంతటా భక్తితో తలవంచుతారు. ముఖ్యంగా భారతదేశంలో, మహరాష్ట్రలో, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌లో సాయిభక్తులు కోకొల్లలు. ఎన్నో సాయిమందిరాలు వెలిశాయి. అయితే అన్నిటికీ చైతన్య కేంద్రము షిరిడీ.

షిరిడీ అహమ్మద్‌నగర్ జిల్లాలో గోదావరీ తీరానికి 10 కి.మీ. దూరంలో వున్నది. కోపర్‌గాంవ్ షిరిడీకి చాలా దగ్గర. అయితే సాయిబాబా జన్మస్థానము గురించి చాలా పరిశోధన జరిగింది. ఆయన హిందువా, ముస్లిముయా అన్న ప్రశ్న గురించి అనేక చర్చలు, వివరణలు జరిగినవి. V.B. Kher మరియు M.V. Kamat గారు ఆంగ్లములో శ్రీ సాయిబాబా గూర్చి ఒక అద్భుతమైన గ్రంథము రచించినారు.

వి.బి. ఖేర్ గారు శ్రీ సాయిబాబా జన్మస్థలము గూర్చి ప్రగాఢ పరిశోధన జరిపినారు. అనేక గ్రంథముల ద్వారా వివిధ భక్తుల మాటాల ద్వారా, సాయిబాబా సన్నిహితుల సాక్ష్యముల ద్వారా, స్వయము శ్రీ సాయిబాబా చేతలు, మాటల ద్వారా, అనేక నిదర్శనముల ద్వారా సాయిబాబా జన్మస్థలము గూర్చి, ఆయన జన్మించిన కుటుంబము గూర్చి వెలుగు వచ్చినది. పూర్వము హైదరాబాదు స్టేటు మరియు ఇప్పటి మహరాష్ట్రలోని పర్భనీ జిల్లాలోని పత్రి గ్రామమే శ్రీ సాయిబాబా జన్మస్థానమని సిద్ధాంతీకరించబడినది. ఇది ఇప్పుడు సర్వజన సమ్మతమైనది.

పత్రి, పర్భనీ జిల్లాలో సికింద్రాబాద్ - మన్‌మాడ్ రైల్వే లైను పైన

వున్న మాన్వత్ రేల్వే స్టేషనుకు 16 కి.మీ. దూరంలో, గోదావరీ తీరమునకు 10 కి.మీ. దూరంలో వున్నది. ఆ విధంగా శ్రీ సాయిబాబా గోదావరీ తీరంలో జన్మించి గోదావరి తీరం దగ్గర సమాధి చెందినారు. పత్రిలోని శుక్ల యజుర్వేదీ దేశస్థ మధ్యందిన శాఖలోని శ్రీ పరశురామ్ భూసారీ గారికి రఘుపతి, దాదా, హరిభావు, అంబాదాస్, బలవంత్ అనే ఐదుగురు కుమారులు కల్గినారు.

మూడవవాడైన హరిభావు చిన్న తనంలోనే ఫకీరుల వెంట వెళ్లినాడు. ఆ హరిభావు బుసారీయే మన శ్రీ సాయిబాబా అని శ్రీ వి.బి. ఖేర్ గారి "Shri Saibaba - Janma Sthaan Mandir, Pathri - Hand Book of Information" లో వివరంగా విశదీకరించబడినది.

దక్కను అనేక యోగులకు, జ్ఞానులకు, సూఫీ ఫకీరులకు ధ్యాన జ్ఞానభూమి అయినది. వైదిక సంస్కృతి మరియు సూఫీ సాంగత్యముల కలయిక వలన శ్రీ సాయిబాబా లాంటి మహ గురువు మనకు అనుగ్రహంగా వచ్చినాడు అంటే అతిశయోక్తి కాదు. పత్రిలోని బుసారి వారి పురాతన గృహము యొక్క శిథిలములు, ఇప్పుడు వెలసిన సాయిమందిరము చూస్తే తప్పక ఇదే సాయి జన్మస్థానము అన్న అనుభూతి కలుగుతుంది.

గోదావరీ ప్రదక్షిణములో కాని, శిరిడీ యాత్రా సమయములోకాని గోదావరి దాపున వున్న పత్రి దర్శనము చేసుకొంటే అనిర్వచనీయమైన ఆనందము కలుగుతుంది.

## 5. నాందేడ్ - గురు ద్వారా - గురుగోవింద్‌సింగ్

గురునానక్‌దేవ్ స్థాపించిన సిఖ్ఖు మతములో గురుస్థానము చాలా ముఖ్యము. గురువే భగవంతునికి మార్గము. ఒక్క ఓంకారమే పరమాత్మయనీ, పరమాత్మ అనంతమనీ, గురుకృప వలన అన్నీ సాధ్యమౌతాయనీ సిఖ్ఖుల విశ్వాసము. పరమాత్మ నిరాకారము. గురువాణి అమృతవాణి.

అమృత్‌సర్‌లోని శ్రీఅకాల్ తఖ్త్‌సాహిబ్, ఆనంద్‌పూర్‌లోని తఖ్త్‌శ్రీ కేశ్‌ఘర్ సాహిబ్, బీహార్‌నందలి పాట్నాలోని తఖ్త్ శ్రీ హర్‌మందిర్ సాహిబ్, భాటిండా

దగ్గరి తలవండీసాబో గ్రామములోని తఖ్త్‌శ్రీ డమ్‌డమా సాహిబ్, మహారాష్ట్రలోని నాందేడ్‌లో గోదావరీ తీరములో నున్న తఖ్త్‌శ్రీ హజూర్‌సాహిబ్ అనునవి సిఖ్ఖు వారి ఐదు ముఖ్యగురుద్వారాలు.

అమృత్‌సర్‌లో 1609లో గురు హర్‌గోవింద్‌జీ అకాల్ తఖ్త్‌ను స్థాపించినారు. ఆనంద్‌పూర్‌లో 1699లో గురుగోవింద్‌సింగ్ "ఖాల్సా" ను స్థాపించినారు. తఖ్తశ్రీ డమ్‌డమాసాహిబ్‌లో 1705లో గురుగోవింద్‌సింగ్‌జీ గురు గ్రంథము యొక్క అంతిమ రూపాన్ని నిర్ణయించినారు. 1666లో తఖ్త్‌శ్రీ హర్‌మందిర్ సాహిబ్ - పాట్నాలో శ్రీ గుర్‌గొవింద్ సింగ్ జన్మించినారు.

గురుగోవింద్‌సింగ్ సిఖ్ఖుల పదియవ గురువు. గురునానక్‌దేవ్ వారి మొదటి గురువు. గురు అర్జన్ 5వ గురువు. గురుతేగ్ బహదూర్ (9వ గురువు). ఆయన కుమారుడు గురుగోవింద్‌సింగ్ (10వ గురువు).

ఔరంగజేబ్ ఒత్తిడిలో హిందూ, సిఖ్ఖు మతములు వచ్చినపుడు దానిని ఎదుర్కొని, సిఖ్ఖు మతాన్ని స్పష్టంగా నిర్వచించి, గురుగ్రంథమును నిర్దుష్టంగా రూపొందించి, ఔరంగజేబ్ తరువాత బహదూర్‌షహాతో స్నేహం చేసి, గురుగ్రంథమే తన తరువాత సిఖ్ఖుల గురువు అని నిర్దేశించి చివరకు నాందేడ్‌లో గోదావరీ తీరంలో తన తనువును చాలించిన ఒక గొప్ప గురువు శ్రీ గురుగోవింద్‌సింగ్. ఆయన ఖాల్‌సా (సిఖ్ఖు వ్యవస్థ)ను స్థాపించి సిఖ్ఖులకు 5 "క" లు ఇచ్చినారు. కేశ్ (వెంట్రుకలు), కంగా (దువ్వెన), కచ్ఛా (లంగోటి), కరా (ఇనుప కడియము), కిర్‌పాన్ (కత్తి) సిఖ్ఖుల గుర్తులు అయినాయి.

గురుగోవింద్‌సింగ్ 1660లో పాట్నాలో జన్మించి, 1699లో ఆనంద్‌పూర్‌లో ఖాల్‌సాను స్థాపించి, 1706లో ఔరంగజేబ్ చనిపోగా 1707లో బహదూర్ షహాను కలిసి, 1708లో నాందేడ్ చేరి శత్రువుల అపఘాతము వలన అక్కడనే పరమపదించినారు. ఆ విధంగా నాందేడ్ చాలా ముఖ్యమైన గురుద్వారా. చివరి మరియు 10వ గురు సమాధి ఇక్కడనే వున్నది. ఇక్కడనే తన తరువాత గురుగ్రంథమే సిఖ్ఖుల గురువు అని గురుగోవింద్‌సింగ్ ఆదేశించినారు.

మహారాజా రంజీత్‌సింగ్ 1830లో అందమైన గురుద్వారా భవనాన్ని నాందేడ్‌లో నిర్మించినారు. దక్షిణ దేశంలో సిఖ్ఖు మతం సజీవం కావటానికి

కేంద్రము మరియు సిక్ఖులకు తుది సందేశ స్థానము అయిన నాందేడ్ గురుద్వారా గోదావరీ తీరములో వున్న పరమ పవిత్ర స్థలము. గోదావరీ ప్రదక్షిణా సమయములో కాని, నేరుగా కాని దర్శించవలసిన స్థలము.

## 6. భద్రాచలము - భక్త రామదాసు

గోదావరీ తీరములోనున్న భద్రాచలము ఒక గొప్ప దివ్యతీర్థము. శ్రీ సీతారామచంద్రస్వామి వారి అతి సుందరమైన ఆలయము ఇచ్చట కలదు. మహాసాధ్వి సీత మరియు లక్షణులతో కలసియున్న శ్రీ రామచంద్రుని దివ్య విగ్రహము భక్తుల కన్నుల పండుగగా ఇక్కడ విరాజిల్లుతుంది. బ్రహ్మ పురాణములో భద్రగిరి వృత్తాంతము ఈ విధంగా చెప్పబడింది.

పూర్వము మేరు పర్వతరాజు తన భార్య మేరుదేవితో గూడి సంతానము కొరకై బ్రహ్మదేవుని గూర్చి ఒక పెద్ద తపస్సు చేసినాడు. బ్రహ్మదేవుడు దర్శనమిచ్చి వరము కోరుకొమ్మనమనగా ఆ దంపతులు తమకు రామభక్తాగ్రేసరుడు, నిరంతరము సీతారామసేవానిరతుడైన ఒక సుపుత్రుని ప్రసాదించుమనగా ఆయన "అట్లే అగుగాక" అని పలికెను.

ఆ వరము వలన వారికి భద్రుడు అనే పర్వత కుమారుడు జన్మించెను. అతడే భద్రాద్రి, భద్రగిరి, భద్రాచలము. శ్రీరామచంద్రుడు దండకారణ్యములో సీత మరియు లక్ష్మణునితో గూడి పాదచారియై వెళుతున్న సమమములో ఒక శిలాఫలకముపై విశ్రమించి ఆనందించి ప్రేమతో నీవు నా భక్తుడవు మహాత్ముడవు కాగాలవు అని జీవించినాడు. ఆ దీవన వలన మేరు పర్వత కుమారుడైన భద్రునిగా జన్మించినాడు.

ఆ భద్రుడు శ్రీరామదర్శనము కొరకు ఘోరమైన తపస్సు చేసినాడు. ఆ తపస్సు యొక్క వేడి లోకములలో ప్రసారించగా దేవతలు శ్రీమన్నారాయణుని వెడుకొన్నారు. శ్రీమన్నారాయణమూర్తి శ్రీరాముని రూపములో భద్రునికి ప్రత్యక్షము కాగా భద్రుడు ఆయనను స్తుతించినాడు. ఆయన సంతోషించి వరమడుగమనగా "శ్రీరామభద్రా! ఇదే రూపముతో సీతతో, లక్ష్మణునితో గూడినాతల పైననివసించుము!" అని అడిగెను. భగవంతుడు కరుణించి ఆ భద్రగిరిపై లక్ష్మణ

సమేత సీతారామస్వామిగా వెలసినాడు.

17వ శతాబ్దారంభమున పోకల దమ్మక్క అను మహాభక్తురాలికి శ్రీరామచంద్రుడు స్వప్నమున కనిపించి తాను భద్రగిరిపై వున్నాననీ, వెతికితే దొరుగలననీ, తరువాత ఒక భక్తుడు నీకు సహయ్యము చేసి ఆలయము కట్టించగలడనీ సెలవిచ్చినాడు.

ఆమె భద్రగిరి అరణ్యమున వెదుకగా సీతారామలక్ష్మణ దివ్యమూర్తులు సాక్షాత్కరించినవి. ఆమె అక్కడనే పందిరివేసి నిత్యము గోదావరీ జలముతో అభిషేకము చేసి ఫలపుష్పములను సమర్పించేది.

గోల్కొండ నవాబుయైన తానీషా వద్ద మంత్రి మరియు సేనాపతిగా అక్కన్న మాదన్నలు వుండేవారు. వారి మేనల్లుడు కంచర్ల గోపన్న. అక్కన్న కుమార్తె కమలాంబను గోపన్నకిచ్చి పెండ్లి చేసినారు. అక్కన్న, మాదన్నల సిఫారసుతో కంచర్ల గోపన్న పాలవంచ తాసీల్దారుగా నియమించబడెను. భద్రాద్రి పాలవంచ తాలుకాలో వుండేది. అక్కడ రైతుల నుండి ఆరు లక్షల రూపాయలు గోపన్న రుసుముగా వసూలు చేసినారు. పోకల దమ్మక్కకు మరల కలవచ్చి గోపన్న వద్దకు వెళ్ళమని ఆదేశమైనది.

గోపన్న సీతారామలక్ష్మణుల దర్శనము చేసికొని బ్రహ్మానందభరితుడై పభుత్వము పైకము ఆరు లక్షలతో భవ్యమైన ఆలయము కట్టించెను. అపూర్వ రామభక్తి వలన గోపన్న రామదాసు ఐనాడు. సర్కారు పైకము రానందున తానీషా అక్కన్న మాదన్నలచే విచారణ జరిపించి రామదాసు చేసిన అపరాధమునకు కారాగార శిక్ష విధించెను.

కారాగార సమయములో భక్త రామదాసు రచించిన కీర్తనలు, భక్తిపూరము ఆవేదనా భరితము. రామదాసు కృతులు వినని తెలుగువారులేరు.

12 సంవత్సరముల తరువాత రాత్రి రామోజీ, లక్ష్మోజీ అను వారలు వచ్చి ఆరు లక్షల పైకము కట్టి వెళ్లిరి. రామదాసు విడుదలయై పైకము విషయము తెలిసి రామలక్ష్మణులే తన అప్పు కట్టినారని తెలిసి చాలా సంతోషించి తానీషాను కలసి తానీషా రామదర్శనము చేసిన మహాత్ముడని తెలిపినారు. అందరు అని

సంతోషించినారు. రామదాసు తానీషా అమరకీర్తినందినారు. అప్పటి నించి తానీషాప్రభుత్వము ప్రతియేడు రూ॥ 16,681/- స్వామి వారికి సేవకు నివేదించుట మొదలైనది. ఆ రివాజు నేటి వరకు ప్రస్తుత ప్రభుత్వము ద్వారా సాగుచున్నది. గోదావరీ ప్రదక్షణములో కాని నేరుగా కాని భద్రాచలములో గోదావరిని దర్శించి, భద్రగిరి పైకి వెళ్ళి, శ్రీ సీతారామలక్ష్మణులను దర్శించి, నల్లబండ రూపములోనున్న భద్రుని చూచి స్పర్శించి ఆనందించవచ్చును.

## 7. ద్రాక్షారామము - భీమేశ్వరము

త్రిలింగదేశము అనిపేరు గాంచిన ఆంధ్రదేశములోని దివ్య త్రిలింగములు శ్రీశైలమల్లికార్జునుడు, కాళేశ్వర ముక్తీశ్వరుడు, ద్రాక్షారామ భీమేశ్వరుడు. పంచారామములు అమరారామము, సోమారామము, క్షీరారామము, దక్షారామము మరియు కుమారారామము అనునవి ఐదు. కృష్ణా తీరంలో అమరేశ్వరస్వామి, గౌతమీ తీరములో గుణుపూడి గ్రామములో సోమేశ్వరస్వామి, పాలకొల్లులో రామలింగేశ్వరస్వామి, దక్షవాటికయైన దక్షారామములో భీమేశ్వరస్వామి, సామర్లకోటలో కుమార భీమలింగేశ్వరస్వామి అను పంచలింగములే ఈ ఆరామ దైవములు.

దక్షయజ్ఞ క్షేత్రమైన ఇచటనే సతీదేవి యాగాగ్నిలో ఆహుతి చేసుకొని ముక్తిపొందిన ముక్తి క్షేత్రం కలదు. ఇచటనే దేవినాభి రూపమైన మాణిక్యాంబ వెలిసింది. అష్టాదశ శక్తి పీఠములలో ఇది ముఖ్యమైన నాభి (మణిపూర) పీఠము.

త్ర్యంబకేశ్వరములో కుశావార్త తటాకము నుండి వెడలిన గౌతమీ - గంగా - గోదావరి భీమేశ్వర క్షేత్రములో సప్త గోదావరి తటాక రూపములో వెలుగుతుంది. ఆంధ్ర శాతవాహన రాజైన హాలునికీ, సింహళ రాజకుమారి లీలావతికీ ఇక్కడ వివాహం వైభవంగా జరిగింది. మొదటి చాళుక్య భీముడు దక్షారామ భీమనాథుని ప్రతిష్ఠించినాడు. రాజరాజనరేంద్రుడు భీమేశ్వరుని ప్రధాన దైవంగా పూజించినాడు. గోదావరీ తీరంలో ఆంధ్ర మహాభారతాన్ని రచించిన ఆంధ్ర భాషా వాగనుశాసనుడు నన్నయ్య భట్టారకుడు రాజరాజనరేంద్రుని "భీమేశ్వర కృతనిత్య ప్రసాద సౌజన్య గుణాభరణా", "దక్షమఖారి దయాలబ్ద సుస్థిరైశ్వర్యపదా"

వర్ణించినాడు. నన్నయ్యకు చేదోడైన నారాయణభట్టు కుమార్తె కుప్పమాంబ చేసిన దీపదానం, ద్వితీయ ప్రతాపరుద్రుని దీపదానం, విజయాదిత్యుని కుమార్తె సోమలదేవి చేసిన సువర్ణ పుష్పరాజితాఖండ జ్యోతిర్దానం గూర్చి శాసనాలు వున్నాయి. కవిసార్వభౌముడు శ్రీనాథుడు భీమఖండంలో భీమేశ్వరుని అద్భుతంగా స్తుతించినాడు. శివవరప్రసాది వేములవాడ భీమకవి "దక్షారామ భీమేశనందనుడన్" అని చాటి చెప్పుకున్నాడు.

విష్ణుకుండినులు, పల్లవులు, పూర్వ చాళుక్యులు, వెలనాటి చోళులు, కాకతీయులు, తూర్పుగాంగులు, కొండ వీడు మరియు రాజమండ్రి రెడ్డి రాజులు, చేగిరాజులు, గజపతులు, విజయనగరపు రాజులు మరియు అనేక రాజులు, ప్రముఖులు భీమేశ్వరుని కొలిచి తరించినారు. వైదిక, బౌద్ధ, శైవ మార్గములకు దక్షారామము వివిధ సమయములలో నెలవైంది.

భారత చరిత్రకు, ఆంధ్ర చరిత్రకు తెలుగు వారి ముందంజకు భీమేశ్వరస్వామి సాక్షియై నిలచినాడు. శ్రీ భీమేశ్వరస్వామి లింగము ఒక పొడువైన, ఆకాశాన్ని అంటకునేట్లు వుండే లింగము. శ్రీమాణిక్యాంబా దేవి ఒక సౌందర్యలహరీ స్వరూపము. త్ర్యంబకేశ్వరము పరమశివుని అత్యున్నత రూపమైతే భీమేశ్వరము సదాశివుని అగాధ అనంత సముద్ర స్వరూపము. ఈ రెండు ఈశ్వర రూపములను కలిపిన గోదావరి పరమ పవిత్ర ప్రవాహము.

## 8. సర్‌ఆర్థర్ కాటన్ - ఒక మహర్షి - ధవళేశ్వరము - గోదావరిపై ఆనకట్ట

గోదావరి ఒక మహ పవిత్ర అద్భుత జల ప్రవాహము. ఈ నది ఒక తీర్థ ప్రవాహమే కాక మంచినీటికి, విద్యుత్‌శక్తికి, వ్యవసాయమునకై నీటిపారుదలకు సద్వ్యుపయోగమగు దివ్యనిధి. గోదావరిపై, గోదావరి ఉపనదులపై ఎన్నియో డ్యాములు, ఆనకట్టలు, బ్యారేజీలు నిర్మించి వరదలను నియంత్రణ పెట్టుటయేకాక పైరుపంటలకు, కూరగాయలు, ఫలములు, వృక్షములు మరియు వనసంపదల వికాసము జరిగినది.

నాశిక్ జిల్లాలోని గంగాపూర్ వద్ద, ఔరంగాబాద్/అహమ్మద్‌నగర్ సేవకై

జిల్లాలలోని పైఠణ్ దగ్గర, నిజామాబాద్/ఆదిలాబాద్ జిల్లాలలోని నిర్మల దగ్గర, తూర్పు గోదావరి జిల్లాలో రాజమండ్రి దాపున ధవళేశ్వరము వద్ద నిర్మించబడిన ఆనకట్టలు, డ్యాములు మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల అభివృద్ధికి దోహదకారము అయినావి.

నాశిక్ దగ్గరి గంగాపూర్ సరోవరము వలన నాశిక్ జిల్లా కూరగాయలకు, చెరుకుకు, ద్రాక్ష మరియు బత్తాయి పండ్లకు వివిధ ధాన్యములకు ప్రపంచఖ్యాతి చెందినది. పైఠణ్ దగ్గరి నాధసాగర్ డ్యాము వలన మరత్వాడా చెరుకుకు, పండ్ల తోటలకు విఖ్యాతి చెందినది. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలోని శ్రీరాంసాగర్ వలన తెలంగాణా రూపుమారి భాగ్యవంతము అయినది. ధవళేశ్వరము ఆనకట్ట వలన గోదావరి డెల్టా కోనసీమ (త్రికోణసీమ, కోణసీమ)గా వెలిగి ఆంధ్రప్రదేశ్‌లో అతిముఖ్యమైన వ్యవసాయ కేంద్రమై పూలతోటల కేంద్రమై, కొబ్బరితోటల కేంద్రమై ఆంధ్రసంపత్తిని పెంపు చేసినది.

గంగాపూర్, నాథ్‌సాగర్, శ్రీరాంసాగర్‌లు గోదావరిపై 1948 తదుపరి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతీయ ఇంజనీర్లచే డిజైను చేయబడి నిర్మించబడినవి. గోదావరిపై మొట్ట మొదట నిర్మించబడిన బ్యారేజీ ఆనకట్ట ధవళేశ్వరము ఆనకట్ట. ఈ బృహత్తరమైన ప్రాజెక్టును, దర్శించి నిర్మించిన మహానుభావుడు జెనరల్ సర్ ఆర్థర్ కాటన్ గారు. ఆయన ఒక మహర్షి సదృశులు. 1803లో ఇంగ్లాండులో జన్మించి 1821లో భారతదేశానికి వచ్చి మద్రాసులో ఛీఫ్‌ఇంజనీర్ ఆఫీసులో చేరి, 1829లో కావేరీ నదీ ఆనకట్టల గూర్చి పరిశోధించి, 1840లో క్రిష్ణా ఆనకట్టను ప్రతిపాదించి, 1844లో విశాఖపట్నం పోర్టుగురించి గోదావరి డెల్టా గురించి ప్రతిపాదన చేసినారు. 1847లో నిర్మాణము ప్రారంభించి 1852లో పూర్తి చేసినారు.

అనేక శ్రమలకోర్చి గుఱ్ఱముపై గోదావరీ తీర పర్యవేక్షణ చేసి, క్రొత్త కొత్త నిర్మాణ విధానములను ప్రవేశింపచేసి, కావేరీపైన వేయి సంవత్సరముల క్రింద కరికాలచోదుడు కట్టిన గ్రాండ్ ఆనకట్ట విధానములను గోదావరి ఆనకట్టలో ఉపయోగించి, ఒక ఉద్యమమువలె ప్రజల బాగోగులకై లోక సంగ్రహార్థము తన జీవితాన్ని సార్థకం చేసుకొన్న లోకోపకారి సర్‌ఆర్థర్‌కాటన్. ఆయన భారతదేశ ఎన్నియో పథకములను సిద్ధము చేసినారు.

ఆయన గూర్చి ధన్యవాద పూర్వకముగా ఈ విధముగా స్మరించినారు మనవారు.

His soul, mind, heart became a single sun
Experience was a tale of blaze and fire
Strange riches sailed to him from the unknown
A victory was won for God in man
And stilled all weeping with its hand of joy
Its power was to reveal divinity.

He brought back hope to the despairing heart
He gave peace to the humble and the great
He shed his grace on the foolish and wise
He is the wisdom incarnate on a glorious Throne
He is beauty, he is the seer, his nector
Flowed in healing streams on indigent life.

## 9. సప్తగోదావరి

బ్రహ్మ పురాణములో "గౌతమీ మహాత్మ్యము"లో సప్త గోదావరీ తీర్థముల గూర్చి ఇలా వున్నది.

గౌతమ మహర్షి కోరిక ప్రకారము పాపనాశనియైన గౌతమీ గంగ మూడులోకములకుపకారము చేయుటకై బ్రహ్మగిరి నుండి తూర్పు సముద్రము వైపు వెడలి సముద్రము దరిచేరినపుడు సముద్రుడు ఆ పరమ నదీ ప్రవాహ వేగాన్ని చూచి వందనీయురాలు, సర్వేశ్వరి, శివబ్రహ్మదులకే గౌరవనీయురాలుయైన ఆ దేవిని ఉచితంగా స్వాగతం చేయాలని తలిచి ఏదురేగి ఆ పరమపవిత్ర గోదావరీ గంగతో ఇలా అన్నాడు.

"తల్లీ! మహావేగవంతము, అనంత స్వరూపముయైన నీ ప్రవాహము

నాయందు చేరనున్నది. నాయందు అనేక జీవరాశులు, రత్నరాశులు వున్నాయి. శ్రీ లక్ష్మీ సహితుడై శ్రీ మహావిష్ణువు శయనించి యున్నారు. దేవీ! నీ వేగాన్ని నేను భరించలేను. దయతలచి నీవు ఏడు పాయలుగా నా వైపు రావలసినది". ఆ ప్రార్థనను మన్నించి తల్లి గోదావరి సముద్రునితో సప్తఋషులను సతీసహితంగా అక్కడకు తీసుకోరావలిసిందిగా చెప్పింది. సముద్రుని కోరికతో వచ్చిన సప్తఋషులను తనను ఏడుపాయలుగా విభజించమని గౌతమి అనుజ్ఞ యిచ్చినది.

వారు అపుడు పరమభక్తితో ఆ మహాదివ్యనదిని వాసిష్ఠి, వైశ్వామిత్రి, వామదేవి, గౌతమి, భరద్వాజి, ఆత్రేయి, జామదగ్నిగా దక్షిణము నుండి ఉత్తరోత్తరము వరకు విభజించి ఆ దేవిని పూజించి స్తుతి చేసినారు. ఆ విధంగా సప్తగోదావరి రూపొందింది.

ఇపుడు నాలుగు పాయలు, మూడు ముఖ్యమైన పాయలు కనిపిస్తున్నాయి. వాటిని వశిష్ఠ, వైనతేయ, గౌతమి అని అంటున్నారు. కాలప్రవాహములో "వామదేవి" "వైనతేయ"గా చెప్పబడిందేమో. పద్మపురాణంలో సప్తగోదావరి గూర్చి ఇలా వున్నది.

"సప్తగోదావరీ స్నాత్వానియతో నియతాశనః
మహాపుణ్యమవాప్నోతి దేవలోకంచ గచ్ఛతి"

"సప్త గోదావరిలో స్నాతుడైన యంత
నియతుడు నియతాశనుండు యగుచు
మహాపుణ్యములు లభించుచుండి
దేవలోకమన కరుగచుందు"

"సప్తగోదావరీ నామ సర్వతీర్థేశ్వరేశ్వరమ్
తత్రశ్రాద్ధం ప్రదాతవ్యమనంత ఫలమీప్సుభిః"

"సప్తగోదావరీ నామ ప్రదేశమ్మునందు
సర్వతీర్థేశ్వరేశ్వరియైన దానియందు
సరిగ శ్రీద్ధవిధి ప్రదానము చేసినంత
అనంత ఫలములందుచుండు"

ద్రాక్షారామ భీమేశ్వరాలయము ప్రక్కన సప్తగోదావరీ తటాకము కలదు. మేము యానాము నుండి నరసాపురము వరకు సావిత్రీనగర్‌లో గౌతమీ పాయ ద్వారా ప్రవేశించి అంతర్వేది దగ్గర వశిష్ట పాయలో ప్రవేశించి నరసాపురం చేరినాము. దాదాపు వందకిలోమీటర్ల సముద్రయానంలో గోదావరి నాలుగు పాయల విస్తారము, గోదావరి సముద్రసంగమ సౌందర్యము, సప్తగోదావరీ దివ్యత్వము అనుభూతి చెందినాము. యానాము - రాజోలు - అంతర్వేది - నరసాపురము బ్రిడ్జి ద్వారా వెళ్ళువారుకూడ ఆ అనుభూతి చెందవచ్చును.

## 10. కాళేశ్వరము - ముక్తేశ్వరము

గోదావరి ధర్మపురిలో దక్షణవాహిని. ఆ విధంగా మంథెన వరకు దక్షిణ వాహినిగా మంథెనలో కోటిలింగాల వద్దమలుపు తిరిగి లక్ష్మీమడుగు మూలవద్ద తూర్పువాహినిమై కొంచెము ఉత్తరము వైపు తిరిగి దామరకుంట వద్ద మానేరు (మాండవ్య నది) కలియుగా ఉత్తరవాహినియై చెన్నూరులో పూర్ణ పవిత్ర ఉత్తరవాహినియై చెన్నూరు తరువాత భైరవగుట్ట వద్ద దక్షణమువైపు తిరిగి కాళేశ్వరములో దక్షణవాహినియైన ప్రాణహిత కలియగా పూర్వవాహినియైంది. తరువాత ఇంద్రావతి కలియగానే పూర్వ - దక్షిణవాహినియై భద్రాచలం వైపు వెళుతుంది.

ఆ విధంగా మంథెని-దామెరకుంట-చెన్నూరు-కాళేశ్వరము అక్షరాల త్రివేణీ క్షేత్రము. మానేరు-గోదావరి-ప్రాణహిత నదులు కలసి ఒక మహానది గోదావరిగా పరిణమించాయి. ఇదియే గోదావరి నాభీ క్షేత్రము-శక్తి స్థలము. కాళేశ్వరములోని గోదావరి-ప్రాణహిత సంగమము ప్రయాగలోని గంగా-జమున సంగమమువలె అద్భుతము, ఆశ్చర్యకరము.

కాళేశ్వరము మహాపుణ్యక్షేత్రము. ఇక్కడ ఒకే పానవాటముపై కాళేశ్వరుడు, ముక్తేశ్వరుడు అను రెండు శివలింగములు కలవు. కాళేశ్వరుడు మృత్యు స్వరూపము, ముక్తేశ్వరుడు ముక్తి స్వరూపము. దర్శనము చేతనే మృత్యువు నుండి ముక్తి ప్రసాదించు దైవములే కాళేశ్వర ముక్తేశ్వరలింగములు. మరణము వలన కాశీలో ముక్తి వచ్చును. దర్శనము వలననే కాళేశ్వర-ముక్తేశ్వరములో ముక్తి వచ్చును.

గోదావరీ-ప్రాణహిత సంగమము గంగా-జమునా సంగమము కంటె పవిత్రమై, భాగీరథీ గంగకే స్వయము పవిత్రమగు స్థలమైనది. గౌతమి ఆద్యము, పవిత్రము అని బ్రహ్మ పురాణములో చెప్పబడినది. కాళేశ్వరములోని ముక్తేశ్వర లింగమునకు రెండు నాశికారాంధ్రములు కలవు. ముక్తేశ్వరుని అభిషేకించిన జలము లొపలకు వెళ్లి గుప్తముగా గోదావరిలో లీనమైతాయి.

కాళేశ్వరము, భీమేశ్వరము, శ్రీశైలములు కలిసి త్రిలింగ దేశము అయినది. కాళేశ్వరములో కాశీవిశ్వనాథ మందిరములో, నేపాలులోని పశుపతి నాథ మందిరములో వలె నాలుగు ద్వారములు కలవు. కోణార్కము, అరిశెవెల్లివలె కాళేశ్వరములో సూర్యమందిరము కలదు.

బాసరలో జ్ఞాన సరస్వతి, మంత్రపురిలో విద్యా సరస్వతి, కాళేశ్వరములో ప్రౌఢ సరస్వతి కలదు. కాళేశ్వరములో ఆదిముక్తేశ్వరస్వామి, శుభానందాదేవి (పార్వతి) చంద్రశేఖర స్వామి మరియు ఇతర మందిరములు కలవు.

మంథెని నుండి సుందిళ్ల-వేలాల-పువునూరు-చెన్నూరు-సిరివెంచ-కాళేశ్వరము-దామెరకుంట-లక్ష్మీమడుగు-మంథెని మార్గ ప్రదక్షిణము గోదావరి నాభీ ప్రదక్షిణముయగును. మీరందరు తప్పక కాళేశ్వర-ముక్తేశ్వర దర్శనము చేసుకొనవలసినది.

గోదావరీ ప్రదక్షిణములోకాని, నేరుగాకాని ధవళేశ్వరము బ్యారేజీని, సర్‌ఆర్థర్ కాటన్ మ్యూజియమును, దగ్గరలోనే వున్న కడియము పూల తోటలను తప్పక దర్శించవలసినది.

## 11. ధర్మపురి - మంత్రపురి - చెన్నూరు

కరీంనగర్ జిల్లాలోని ధర్మపురి, మంత్రపురి, ఆదిలాబాద్ జిల్లాలోని చెన్నూరు వేద నిలయములు, ఆర్ష ధర్మకేంద్రములు. ధర్మపురిలో గోదావరి దక్షిణ వాహిని, మంథనిలో తూర్పు - దక్షణము నుండి ఉత్తరము వైపు మలుపు తిరిగి, చెన్నూరులో మాండవ్య నది (మానేరు) కలసిన తరువాత ఉత్తరవాహిని అవుతుంది.

ధర్మపురి, మంత్రపురి, చెన్నూరులలో పూర్వ కాలం నుండి వేదపండితులు వర్ధిల్లి ఈ కాలములో అనేక ఆధునిక సాంకేతిక నిపుణులు విరాజిల్లుతూ ఆర్ష ధర్మ, ఆధునిక విద్యా సమ్మేళనములుగా పరిణమిల్లాయి. ధర్మపురిలో లక్ష్మినరసింహస్వామి వారి ఆలయం చాలా ప్రసిద్ధము మరియు ఉగ్రనరసింహస్వామి, వెంకటేశ్వరస్వామి, రామలింగేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి మందిరములు వున్నాయి.

ధర్మపురిలోని శేషప్ప కవి అనే మహాకవి వ్రాసిన మూడు నరసింహ శతకములు చాలా దీటైనవి. అందులో

"భూషణావికాస శ్రీ ధర్మపురనివాస!
దుష్టసంహార! నరసింహ! దురితదూర"

అనే మకుటములో వున్న శతకము మొత్తము ఆంధ్రదేశములో పేరు పొందినది.

మంథెన, మంత్రపురిలో పంచలింగస్వరూపములైన భిక్షేశ్వర, గౌతమేశ్వర, ఓంకారేశ్వర, శీలేశ్వర, సిద్ధేశ్వర లింగములు చాలా ముఖ్యమైనవి. మంథెనలో గోదావరీ తీరంలోని గౌతమేశ్వర ఆలయము, విద్యా సరస్వతి ఆలయము, శ్రీరామాలయము చాలా దివ్యమైనవి. మూడు వందల సంవత్సరముల క్రితము మహకవి, సంగీత విద్యాశాస్త్ర పారంగతుడు ఐన ముద్దు బాలంభట్టు గారు "మంథెన రామాయణము" "శివపురాణము" అనే అద్భుతమైన యక్ష గానములను రచించినారు. నేటి వరకు మంథెనలో, అచ్చలాపురంలో, గుంజపడుగులో ఈ యక్షగానములను పాడి ఆనందిస్తుంటారు. మంథెనలో ఎందరో సోమయాజులు, వేదపండితులు వెలిసినారు. నా చిన్ననాటి నుండి పుల్లన్న సోమయాజులవారు తరువాత నరహరి సోమయాజుల వారు ప్రసిద్ధులైనారు. మంథెనవారు చాలా కాలం నుండి వేదశాస్త్ర ప్రవీణులే కాక పాకశాస్త్ర ప్రవీణులు కూడ.

చెన్నూరు కూడ వేదపండితులకు నిలయము. చెన్నూరులోని భవానీ అగస్త్యేశ్వరస్వామి మందిరము చాలా అందమైనది. "పోతన చరిత్ర" అనే అద్భుత కావ్యమును వ్రాసిన అభినవపోతన వానమామలై వరదాచార్యులవారు

సంబంధించినవారు.

మంథెన దగ్గర వున్న లక్ష్మీమడుగుమూల వద్ద గోదావరి అత్యంత సౌందర్యవంతమైన తటాకము వలె వుంటుంది. అక్కడనే రుద్రపాదముల వద్ద గజేంద్రమోక్షము, కాళేశ్వర ముక్తేశ్వర లింగద్వయము, ముగ్గురమ్మల విగ్రహములు చాలా అందంగా వున్నాయి. ఇది కానాపురం నుండి వెళ్లి చూడతగినది.

## 12. గంగాఖేడ్ - జనాబాయి

మరాఠీ మహిళాసంతు, చైతన్య కవయిత్రి జనాబాయి మహారాష్ట్రలోని పర్భనీ జిల్లాలోని గోదావరీ తీరములోనున్న గంగాఖేడ్ గ్రామములో 1280 (A.D.) ప్రాంతములో జన్మించి 1350లో పరమపదించింది. దామా మరియు కరుంద్ అనే పేద దంపతులకు జన్మించి పండరిపూర్‌లో దామాశేఠీ మరియు గోనాయి దంపతుల ఇంట్లో పని మనిషిగా సేవ చేసింది.

దామాశేఠీ కుమారుడు గొప్ప మహారాష్ట్ర సంతు ఐన నామ్‌దేవ్ మహరాజ్. జనాబాయి ఎన్నో సంవత్సరాలు నామ్‌దేవును సవరించే పని చేసినది. ఆమె నామదేవుకన్న వయస్సులో కొద్ది పెద్ద కావచ్చును. పండరిపూర్ పాండురంగ విఠలదేవుని క్షేత్రము. తన యజమానుల భక్తి వలన, నామదేవు సహవాసం వలన జనాబాయి ఒక గొప్ప విఠలభక్తురాలు ఐనది. ఆమెకు సహజమైన కవిత్వము అబ్బినది. ఏ పాఠశాలలోనూ చదువకపోయినా అద్భుత భక్తి పూరితమైన 340 అభంగులను (కీర్తనలు) ఆమె రచించింది.

మహరాష్ట్రసంతులైన జ్ఞానేశ్వర్, నామ్‌దేవ్, ఏక్‌నాథ్, తుకారాంలతో బాటు జనాబాయి ఒక సంతుగా ఇప్పటికీ గౌరవించబడుతున్నది. గోదావరీ ప్రదక్షిణా యాత్రలో గంగాఖేడ్‌లో గోదావరీ దర్శనము, బాలజీ దర్శనము, గంగాగోదావరీమూర్తి దర్శనములో బాటు సంతుజనాబాయి సంస్థను, పాండురంగ మందిరాన్ని, సంతుజనాబాయి స్మారకాన్ని దర్శించవచ్చును. జాతి భేదాలను మించి, స్త్రీ, పురుషులనే బేధమును మించి భారతదేశము మహాత్ములైన వారిని గౌరవించుతుందని సంతు జనాబాయి జీవితము మనకు గుర్తుచేస్తుంది.

# 13. నెవాసా-జ్ఞానేశ్వరీ రచనాస్థానము

మహారాష్ట్రలోని అహమ్మద్‌నగర్ జిల్లాలో గోదావరీ తీరంలో గోదావరీ-ప్రవరా నదీ పవిత్ర సంగమము దగ్గర నెవసా వున్నది. అక్కడ ప్రవరా నదీ తీరమున కరివీరేశ్వర మందిరము కలదు. ఆ మందిరములోనే పరమ జ్ఞానియైన జ్ఞానేశ్వర్ మహారాజ్ ఒక నల్లటి స్థంభమున కానుకొని క్రీ.శ. 1287 నుండి 1290 వరకు జ్ఞానేశ్వరీ ప్రవచనము చేసినారు.

ఆ పుణ్య సమయములో జ్ఞానేశ్వరుని గురువు శ్రీనివృత్తినాథ్, సంత్‌సోపాన్‌దేవ్, ఆదిశక్తి ముక్తాబాయి ఆసీనులై వుండగా శ్రీ జ్ఞానేశ్వరుడు భగవద్గీతను మరాఠీలో గానం చేస్తూంటే శ్రీ సచ్చిదానంద బాబా వ్రాసినారు. అపుడు ఎందరో మహసంతులు అదిచూసి విని సంతసించినారు.

ఆ నల్లటి పవిత్ర స్థంభము నేటి వరకు గోదావరికి దక్షిణ తీరం దగ్గర ప్రవరానది తటమున శ్రీ కరివీరేశ్వర మందిరములో విరాజిల్లుచున్నది. గోదావరీ తీరంలో పైఠణ్ (ప్రతిష్ఠానపురము)కు 10 కి.మీ. దూరంలో గోదావరి తీరంలో ఆపేగాంవ్ అనే గ్రామములో గోవిందసంతుకు విఠల్‌పంత్ జన్మించినాడు. వేదాభ్యాసం తరువాత విఠల్‌పంత్ పూనా దగ్గర చంద్రభాగా నదీతీరంలో వున్న అలందీ తీర్థానికి వెళ్లినాడు. అక్కడ సిద్ధోపంతు అనే పండితుడు తన కుమార్తె ఐన రుక్మిణిని విఠల్‌పంతుకు ఇచ్చి పెండ్లి చేసినాడు. తరువాత విఠల్‌పంతు తన భార్యతో సహ ఆపేగాంవ్‌లో వున్న తనతండ్రి గోవిందపంతు దగ్గరికి వెళ్ళినాడు. కొద్దికాలంలో విఠల్‌పంతు తల్లిదండ్రులు గతించినారు. వారు మరల అలందీ వెళ్లినారు.

విఠల్‌పంతు విరాగియై కాశీ వెళ్లి శ్రీరామానంద స్వామి దగ్గర సన్యాసం పుచ్చుకొన్నాడు. తరువాత స్వామి గారితో కలిసి రామేశ్వరము పోవుచూ అలందీలో ఆగినారు. అక్కడ తనకు నమస్కారం చేసిన రుక్మిణిని పుత్రవతివి కమ్మని స్వామి ఆశీర్వదించారు. అపుడు విఠల్ పంతు సంగతి తెలిసి స్వామి అతనిని గృహస్థాశ్రమము మరల స్వీకరించాలని ఆదేశించినారు. తరువాత విఠల్ పంతుకు నివృత్తి, జ్ఞాన్‌దేవ్, సోపాన్ దేవ్ మరియు ముక్తాబాయిలు కలిగినారు.

సన్యాసం నుండి తిరిగి వచ్చిన విఠలు పంతును, రుక్మిణిని, వారి పిల్లలను అప్పటి సమాజం స్వీకరించ లేదు. పిల్లలకు ఉపనయనం చేయటమే దుష్కరమైనది. ఆ పరిస్థితిలో మొత్తం కుటుంబము త్ర్యంబకేశ్వరము వెళ్లినారు.

పర్వత ప్రదక్షిణం చేస్తూంటే అరణ్యములో పులి ఎదురైంది. అందరూ అటూ ఇటూ పరిగెత్తారు. నివృత్తి పరిగెత్తి అంజనీ పర్వతములో వున్న గుహలోకి వెళ్లినాడు. అక్కడ నాథ సాంప్రదాయములోని 9వ నాథ యోగి గహినీనాథుడు వున్నారు. ఆయన నివృత్తిని చూసి బాలుడైనా అతని తేజస్సును గ్రహించి నివృత్తికి "రామకృష్ణహరి" అనే మంత్రం ఉపదేశించి నాథ సాంప్రదాయంలోకి ప్రవేశించ చేసినాడు.

నివృత్తి నివృత్తినాథుడై మహజ్ఞాని ఐనాడు. ఆ బాలయోగియే తన సోదరులకు చెల్లెలికి గురువైనాడు. జ్ఞానదేవుడు జ్ఞానేశ్వరుడైనాడు. నివృత్తి నాథుని ఆదేశం ప్రకారం జ్ఞానేశ్వరుడు తన 12వ ఏటనే గీతాజ్ఞానం అంది నెవాసాలో ప్రవరా తీరంలో మరాఠీ బాషలో జ్ఞానేశ్వరిని ప్రవచించాడు. ఆ విధంగా ఒక అద్భుతమైన గీతాభాష్యం వెలిసి మహరాష్ట్రులకు జ్ఞానజ్యోతియై వెలిగింది. ఇప్పుడు కూడా వెలుగుతుంది. జ్ఞానేశ్వరుడు అలందీలో జీవసమాధి తీసుకొని అమృత స్వరూపుడు అయినాడు.

## 14. శనిశింగణాపూర్

గోదావరి ప్రదక్షిణము చేస్తున్నపుడు గంగాఖేడ్‌నించి షిరిడీ వేళ్లే మార్గంలో నెవాసా అనే వూరు వస్తుంది. ఇది చాల పేరొందిన స్థలము. నెవాసా దగ్గరనే ప్రవరానది-గోదావరీ నది సంగమ స్థానము వుంది. ఇక్కడనే శ్రీ జ్ఞానేశ్వర మహరాజు జ్ఞానేశ్వరిని ప్రవచనం చేసినారు. ఇదే జ్ఞానేశ్వరీ రచనా స్థానం.

జ్ఞానేశ్వరీ రచనా స్థానం నుండి శిరిడీకి నేరు వెళ్లకుండా నెవాసా నుండి 25 కి.మీ. దూరంలో వున్న శనిశింగణాపూర్ వెళ్లటము మంచిది.

భారతదేశంలో శనేశ్వరునికి వున్న కొద్ది మందిరములలో ఇది చాలముఖ్యమైనది. శింగాణాపురంలో శనిదేవుడే ఏకైక ముఖ్య దేవత. శనిదేవుని

అనుగ్రహం వలన శింగణాపూర్ ఒక ధర్మస్థలముగా మారింది. ఈ వూరిలో ఇండ్లకు తలుపులు లేవు. తాళములు లేవు. దొంగతనములు జరుగవు. ఇక్కడ వున్న పోలీసు స్టేషనులో ఇంతవరకు ఏ విధమైన ఫిర్యాదులు రాలేదు. పోట్లాటలు, దురభ్యాసములు ఈ శనిదేవుని స్థానములో లేవు. భయభక్తులే కాని అధర్మము లేదు. ఇక్కడ శని మందిరములో ఒక నల్లటి శిలామూర్తిగా శనిదేవుడు వెలసినాడు.

450 సంవత్సరముల క్రింద ఈవూరు దగ్గరలో వున్న ఫనస్‌నది పొంగి ఆవరదలో $5^1/_2$ అడుగుల ఎత్తు $1^1/_2$ అడుగుల వెడల్పుగల ఇనుపరాతి మూర్తి వచ్చి ఒక రేగిచెట్టులో చిక్కిపోయింది. గ్రామవాసులు దాని దగ్గరకు వెళ్లి దానిని పొడిస్తే రక్తం కారింది. గ్రామస్థులు అక్కడనే రాత్రి గడిపినారు. ఒక భక్తునికి కలలో కనిపించి తాను శనిదేవుడిననీ తనను గ్రామంలో ప్రతిష్ఠ చేయమనీ ఆవూరులో ప్రజలందరు న్యాయమార్గంలో నడిచి సుఖంగా వుండగలరనీ ఆదేశించినారు.

ఈ విధంగా అద్భుతమైన శనిమందిరము వెలసింది. అయితే ఈ మందిరము సామాన్య మందిరము కాదు. ఒక గద్దెపైన కప్పులేని స్థలంలో (Open)గా వుంటుంది. ఈ ఊరిలో శత్రుత్వము లేదు. అధర్మము లేదు.

ఈ శని ధర్శనము మరియు నూనెతో శనిదేవుని అభిషేకము చేస్తే "సాడేసాతీ" ($7^1/_2$ సం॥ల) కష్టాలు లేకుండా పోతాయని భక్తుల విశ్వాసము.

వ్యాస మహర్షి చెప్పిన శనిమంత్రము చాలా ఉపయోగకరము.

"ఓం నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం
ఛాయా మార్తాండ సంభూతం నమామి శనైశ్చరం"

శనిదేవుడు సూర్యభగవానునికి ఛాయాదేవికి కల్గిన కుమారుడు. యమధర్మరాజుకు అన్న. ఇద్దరూ ధర్మమూర్తులే. కనుక గోదావరీ ప్రదక్షిణంలో కాని, నేరుగా కాని శనిశింగణాపురము వెళ్లితే చాల మంచిది.

# 18. ధన్యవాదములు

తల్లిదండ్రులు శ్రీమతి గట్టు సీతమ్మ, శ్రీ గట్టు రామన్న గార్లకు, శ్రీ సాంబయ్య, శ్రీ జనార్దన్ మరియు వాసాలమర్రి పరివార సభ్యులకు, గురువులు శ్రీ విద్యాప్రకాశనందగిరిస్వామి, శ్రీ అద్వయానంద భారతీ స్వామి గారలకు, శ్రీమతి ప్రీతీష్రాఫ్ మరియు శ్రీ దీపేశ్‌శ్రాఫ్ గార్లకు, శ్రీ సుశీల్ జున్‌జున్‌వాలా మరియు శ్రీ సురేశ్ జున్‌జున్‌వాలా గార్లకు, శ్రీమతి సింధు శ్రీనివార్ మరియు శ్రీ గోవింద్ శ్రీనివార్ గారలకు, శ్రీ సి.ఎమ్. దేశ్‌పాండే గారికి, శ్రీ హస్‌ముఖ్ ఉపాధ్యాయ, శ్రీ మనోహర్ సింగ్ రాథోడ్ మరియు శ్రీ లాల్‌జీయాదవ్ గార్లకు, శ్రీ సచిన్‌మాత్రే గారికి, శ్రీ దీపక్ పాటిల్, శ్రీ రామ్‌జీభోగలే, శ్రీ ముకుంద్‌రావ్ భోగలే గార్లకు మరియు శ్రీ అశుతోష్ మహాజన్, శ్రీ దయానంద్ కుల్‌కర్ణి, మహాజన్ పరివార సభ్యులకు, శ్రీ దిలీప్‌డిక్‌లే గారికి, శ్రీమతి మరియు శ్రీ పీయూష్‌భాయి దవె గార్లకు, శ్రీ ప్రవీణ్‌భాయిరాజ్ గారికి, శ్రీమతి అవధానుల లత మరియు శ్రీ అవధానుల మహాదేవ్ గార్లకు, శ్రీ కొరిడె రామారావు గారు, శ్రీ ఇందారపు సాంబయ్య, శ్రీ దినేశ్ కుమార్, శ్రీ నరహరి, శ్రీ రామన్న, శ్రీ గణేశ్ మరియు ధర్మపురి బ్రాహ్మణ సభ పరివారమునకు, శ్రీ వేదం (గట్టు) నరహరిశాస్త్రి గారికి, శ్రీ శ్రీరాంభట్ల శంకరశర్మ గారికి, శ్రీమతి బొర్ర కరుణాదేవి-శ్రీ బొర్ర సురేశ్‌చంద్ర దంపతులకు, శ్రీ మేస్రామ్ గురూజీ గారికి, శ్రీమతి శ్రీ సీతారామానుజాచార్యుల వారికి, శ్రీమతి మరియు శ్రీ ఈమని శేశాద్రిశర్మ గార్లకు, శ్రీమతి శ్రీ శలాకరఘునాథశర్మ గారికి, శ్రీమతి మరియు డా॥ ప్రభల సుబ్రహ్మణ్యశర్మ గార్లకు, శ్రీ రవిగారికి, శ్రీ శ్రీనివాస్ గారికి, శ్రీమతి శ్రీ నోరిభోగీశ్వర శర్మ గారికి, శ్రీ వెద్ కృష్ణా గారికి మరియు ఐ.టి.సి. భద్రాచలం వారికి, శ్రీ జలివెంచె సీతారాం మరియు శ్రీ రామగుండం లక్ష్మీనారాయణ గార్లకు, శ్రీ సువర్ణ లక్ష్మణరావు, శ్రీ దుద్దిళ్ల ఆనందరావు, శ్రీ అవధానులు మురళీధర్, శ్రీ సువర్ణ చంద్రశేఖర్ గారు, శ్రీ అవధానుల మురళీధర్, శ్రీ చొపకట్ల శ్రీకాంత్, శ్రీ అష్టధనపు గంగాధర్, శ్రీ మహావాది మురళీధర్, శ్రీ మారుపాక ప్రసాద్, శ్రీ దుద్దిళ్ల మారుతి శాస్త్రి, శ్రీ నల్లగొండ మదనగోపాలశాస్త్రి, శ్రీ రామడుగు శ్రీరామశర్మ, శ్రీ గట్టు మధూకర్

శర్మ గార్లకు, శ్రీ రాజన్న గౌడు గారికి, శ్రీ రమేశాచార్యులకు, కొమెరవెల్లి వనజ–ధనంజయ దంపతులకు, శ్రీ పాండుచారి గారికి, సత్యనారాయణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అధినేత శ్రీ జక్కని ప్రభాకర్, వారి సిబ్బంది శ్రీ బి. వెంకటరమణ, శ్రీ ఎ. లక్ష్మీపతి, సి. హెచ్. శివప్రసాద్ మరియు ఎందరో ఎందరో సహృదయులకు ఈ యాత్ర సంపన్నమగుటకు అమృతానందహర్షపూర్వక నమస్కృతులు, ధన్యవాదములు, శుభాభినందనలు. ఈ పవిత్ర గోదావరీ యాత్రా ఫల ఆశీస్సులు వారికందరకు అందుగాక.

**సుజన-నారాయణ**

ఇట్లు

**గౌతమీ దర్శనము - గోదావరి ప్రదక్షిణము - సంపన్నం**